ninadam.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం, ఆగష్టు 15, 2025 | సంపుటి - 21 | సంచిక 326 | పేజీలు -12 + 8 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## జగన్ ఇలాఖాలో


# టిడిపి పాగా

### పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీల్లో ఘన విజయం

### 30 ఏళ్ల తరవాత తొలిసారి పులివెందులలో గెలుపు

# 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

### కష్టపడిన నేతలు, కార్యకర్తలకు అభినందనలు - జడ్పీటిసిల విజయంపై చంద్రబాబు హర్షం



**అమరావతి (నినాదం):** రెండు చోట్లా టీడీపీ ఘన విజయంపై సీఎం చంద్రబాబు స్పందించారు. కడప జిల్లా టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశామని ఆయన ఉద్ఘాటించారు. ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగాయి కాబట్టి.. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలకు 11 మంది అభ్యర్థులు నామినేషన్లు వేశారని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాగే ఒంటిమిట్ట గెలుపుపైనా హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎన్నికల్లో కష్టపడి టీడీపీకి ఘన విజయాన్ని సాధించిన ప్రతి నాయకుడు, కార్యకర్తకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో టీడీపీ అభ్యర్థి లతారెడ్డి గెలిచారు. ఈ ఘన విజయంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలో టీడీపీ అభ్యర్థి ఘన విజయంపై మంత్రులతో మాట్లాడారు. ▸▸వివరాలు 2లో

## కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది

### 40 ఏళ్లుగా ఇక్కడ వైఎస్ కుటుంబం భయపెట్టింది

### రెండు జడ్పీటిసిలు గెల్చుకోవడంతో ప్రజల్లో చైతన్యం

### మీడియాసమావేశంలో మంత్రి సవిత



పులివెందుల, ఒంటిమిట్ట జడ్పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని, టిడిపి అభ్యర్థులు భారీ మెజార్టీ సాధించారని జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత పేర్కొన్నారు. అభ్యర్థులు గెలిచిన తరవాత ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పులివెందులలో 40 ఏళ్లుగా స్థానిక ఎన్నికల్లో వైయస్ కుటుంబం దోచుకోవడం దాచుకోవడం ద్వారా భయపెట్టి గెలిచేదని తెలిపారు. పులివెందులలో బీటెక్ రవి ధైర్యంగా తన భార్యని ఎన్నికల్లో నిలబెట్టారని చెప్పారు. అదే నమ్మకంతో కూటమి సహకారంతో ▸▸వివరాలు 2లో



దొంగ ఓట్లతో గెలవడం

## గెలుపేనా

### అసలు ఓటర్లు ఇక్కడ ఓటే వేయలేదు

### పులివెందుల ఫలితంపై అవినాశ్ రెడ్డి

పులివెందుల జడ్పీటిసి ఉప ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి లతారెడ్డి దొంగ ఓట్లు వేసుకుని గెలిస్తే అది గెలుపేనా? అని వైఎస్సార్ సిపి ఎంపి అవినాష్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈ ఎన్నికలో నిజమైన ఓటర్లు



భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు
సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్ఎఫ్ దళాలు

# జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్

### 47 మందికి పైగా మృతి!


**జమ్మూకశ్మీర్, (నినాదం):** జమ్మూకశ్మీర్‌లోని చోసిటీలో గురువారం భారీ క్లౌడ్‌బరస్ట్ చోటుచేసుకొంది. దీంతో ఒక్కసారిగా మెరుపు వరదలు సంభవించాయి. ఈ విషాద ఘటనలో ఇప్పటివరకు 47 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు వెల్లడించారు. మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని, శిథిలాల కింద మరింత మంది చిక్కుకొని ఉంటారని భావిస్తున్నట్లు తెలిపారు. ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక చర్యలు చేపట్టి 98మందిని కాపాడగా.. వీరిలో 28మంది పరిస్థితి విష మంగా ఉందన్నారు. మృతుల్లో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారని తెలిపారు. ఘటనా స్థలంలో ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, పోలీసులు, ఆర్మీ, స్థానిక వాలంటీర్లు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కిశ్త్వాడ్ జిల్లాలో ▸▸వివరాలు 2లో

## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

### వాయువ్య దిశగా పయనించే అవకాశం

### తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు

### మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని ఆదేశాలు



**విశాఖపట్నం,(నినాదం):** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారి వెల్లడిరచారు. శుక్రవారం ఇది మరింత బలపడి సుస్పష్ట అల్ప పీడనంగా మారే అవకాశం ఉందన్నారు. గురువారం విశాఖపట్నంలో విలేకర్లతో మాట్లాడుతూ.. పశ్చిమ మధ్య వాయువ్య బంగాళాఖాతంలో ఈ అల్పపీడనం కొనసాగుతోందన్నారు. ఇది పశ్చిమ వాయువ్య దిశగా ఉత్తరాంధ్ర ఒడిశా ▸▸వివరాలు 2లో







2

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసిల గెలుపు

**అమరావతి (నినాదం):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడిరది. రెండు స్థానాలను భారీ మెజార్టీతో టీడీపీ కైవసం చేసుకుంది. ఏపీ మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై 30 ఏళ్ల తర్వాత టీడీపీ తన జెండా ఎగరవేసింది. దీంతో పార్టీ అగ్రనేతలతో సహా ప్రతి ఒక్కరూ.. సంబరాలు చేసుకుంటున్నారు.

- ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్న లోకేశ్
- లతారెడ్డిని ఫోన్‌లో అభినందించిన నారా భువనేశ్వరి
- ప్రజాస్వామ్యం గురించి మీరు మాట్లాడడమా?
- జగన్ తీరుపై మండిపడ్డ స్పీకర్ అయ్యన్న పాత్రుడు

# జగన్‌ది నీతిమాలిన రాజకీయం

### తెరవెనుక పొత్తులకు ఆయనే బ్రాండ్ : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



**విజయవాడ, (నినాదం):** తెరవెనుక పొత్తులకు జగనే బ్రాండ్ అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. హాట్‌లైన్ అంటూ జగన్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఆయనలా బల ప్రదర్శన యాత్రలు చేసి... జనాలపై కార్లు ఎక్కించడం రాహుల్‌కు తెలియదని ఎద్దేవా చేశారు.''ఈ దేశ పౌరుల కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడే పోరాటం రాహుల్‌ది. మోదీ, అమిత్‌షాతో జగన్‌దే హాట్ లైన్ టచ్. చంద్రబాబుతో రాహుల్ హాట్‌లైన్ టచ్ లేదని మేం నిరూపిస్తాం. జగన్‌కి దమ్ముంటే సవాల్‌ను స్వీకరించాలి. పచ్చ కామెర్లు సోకినోడి లెక్క ఉంది జగన్ తీరు. సొంత పార్టీ నేతలు తప్పుడు పనులు చేసి అరెస్ట్ అయితే పరామర్శకు జగన్ మాదిరిగా రాహుల్ వెళ్లడం లేదు. తెరవెనుక పొత్తులకు బ్రాండ్ జగనే. అందుకే అందరూ అలా ఉంటారని అనుకుంటున్నారు. జగన్‌దీ నీతి మాలిన రాజకీయం. మోదీకి వంగి ▸▸వివరాలు 2లో

# యూపిలో మాఫియ ఆగడాలకు చెక్



### యోగి ప్రభుత్వంపై ఎస్పీ ఎమ్మెల్యే ప్రశంసలు

### ఎమ్మెల్యే పూజాపాల్ వ్యాఖ్యలపై అఖిలేశ్ ఆగ్రహం

### పార్టీ నుంచి బహిష్కరిస్తూ ఉత్తర్వులు జారీ

**లక్నో, (నినాదం):** యూపీలో మాఫియా ఆగడాలపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉక్కుపాదం మోపుతున్నారని సమాజ్‌వాదీ పార్టీ ఎమ్మెల్యే పూజా పాల్ అభినందించారు. అయితే ఆమె ప్రశంసలపై ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ..ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు. ఇక వివరాల్లోకి వెళితే...తన భర్త బీఎస్పీ మాజీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్య కేసులో నిందితుడిగా ▸▸వివరాలు 2లో



ఎప్పటికైనా అఖండ భారత్

## ఏర్పాటు తప్పదు

### అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన

### కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

**నాగపూర్,(నినాదం):** అనివార్య పరిస్థితుల్లో ఆనాడు దేశ విభజన జరిగిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. భారత్ పాకిస్థాన్‌లు విభజనను గుర్తుచేసుకుంటే.. ▸▸వివరాలు 2లో

రేణుకాస్వామి హత్య కేసులో

# దర్శన్ బెయిల్ రద్దు

### సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్

### హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం

### ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ, (నినాదం):** రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడిరచింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా ▸▸వివరాలు 2లో



పులివెందుల్లో ప్రజా తీర్పు

## వెలువడింది

### డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్



అమరావతి: పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉపఎన్నికల్లో టీడీపీ ఘన విజయంపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. జెడ్పీటీసీ ఉప ఎన్నికల విజేతలకు అభినందనలు తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యయుత పోటీ ద్వారా అసలైన ▸▸వివరాలు 2లో

రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే

# గొప్పది ఏదీ లేదు

- ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం
- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ, (నినాదం):** స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు. అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం



వర్షాలపై అప్రమత్తంగా

## ఉండండి

### తక్షణ సహాయ చర్యలకు సింద్ధం కావాలి

### సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల

### రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి



2

# కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్ధరణ

### ప్రభుత్వం స్పందన కోసం ఎదురుచూపు - సుప్రీంలో విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్

**న్యూఢిల్లీ, (నినాదం):** జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించటంపై సుప్రీం కోర్టు స్పందించింది. దేశ అత్యున్నత న్యాయ స్థానం ఏప్రిల్ నెలలో జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని ప్రస్తావించింది. ఉగ్రదాడిని, దాడి వల్ల ఏర్పడ్డ ప్రాంతీయ భద్రతా సమస్యలను విస్మరించలేమని తేల్చి చెప్పింది. గురువారం జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలన్న పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ నాయకత్వంలోని ధర్మాసనం విచారణ జరిపింది. జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై కీలక వ్యాఖ్యలు చేసింది. పహల్గామ్ ఉగ్రదాడిని, దాడి కారణంగా జమ్మూకా శ్మీర్‌లో నెల కొన్న ప్రాంతీయ భద్రతా సమస్యల్ని విస్మరించలేము' అని ధర్మా సనం పేర్కొంది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలంటూ దాఖలు అవుతున్న పిటిషన్లను కలిపి ఓ జాబితా ▸▸వివరాలు 2లో



## జమ్మూకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్...

మాచైల్ మాతా (చండీ)మందిరానికి వెళ్లే యాత్ర బేస్ పాయింట్ ఇదే. ఇక్కడే యాత్రికులు తమ వాహనాలు ఉంచి.. కాలి నడకన దర్శనానికి వెళ్తుంటారు. ''కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో మెరుపు వరదలు చోటు చేసుకొన్నాయి. ఇది మాచైల్ మాత మందిర యాత్రకు బేస్ క్యాంప్. సహాయక కార్యక్రమాలు మొదలయ్యాయి'' అని సహాయ కమిషనర్ పంకజ్ శర్మ వెల్లడించారు. మరోవైపు కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ స్పందిస్తూ ''చోసిటీలో క్లౌడ్ బరస్ట్‌లో భారీగా ప్రాణనష్టం చోటు చేసుకొనే ప్రమాదం ఉంది. అధికారులు తక్షణమే రంగంలోకి దిగారు. నష్టం అంచనా వేయడం.. వైద్య సౌకర్యాలు కూడా వేగంగా ఏర్పాటు చేస్తున్నారు. నా ఆఫీస్‌కు నిరంతరం అప్‌డేట్లు అందుతున్నాయి. అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తాం'' అని పేర్కొన్నారు.

మాచైల్ యాత్ర నిలిపివేత.... రెండు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు ఇప్పటికే చోసిటీకి తరలి వెళ్లాయి. అదనపు ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, హెలికాప్టర్లను సిద్ధం చేస్తున్నారు. మాచైల్ మాతా మందిరం సముద్ర మట్టానికి సుమారు 2,800 మీటర్ల ఎత్తులో ఉంది. జులై 25న ఈ యాత్ర మొదలైంది. జమ్మూ డివిజన్ నుంచి వేల సంఖ్యలో యాత్రికులు ఇక్కడకు వచ్చారు. సెప్టెంబర్ 5వ తేదీన ఈ యాత్ర ముగియనుంది. ఈ పెను విషాదం నేపథ్యంలో మాచైల్ యాత్రను నిలిపివేశారు.

హిమాచల్ ప్రదేశ్‌లో కూడా..హిమాచల్ ప్రదేశ్‌లో కూడా భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. అక్కడ బుధవారం క్లౌడ్‌బరస్ట్‌లు చోటు చేసుకొన్నాయి. శిమ్లా, లాహోల్-స్పితి ప్రాంతాల్లో చాలా నిర్మాణాలు కొట్టుకుపోయాయి. దాదాపు జాతీయ రహదారులతో సహా 300 మార్గాలను మూసివేశారు. శిమ్లాలోని విద్యుత్తు సరఫరా కార్యాలయం కూడా దెబ్బతింది. ఇక కుల్లు జిల్లాలో క్లౌడ్ బరస్ట్ చోటు చేసుకొందని కలెక్టర్ వెల్లడించారు.

కంట్రోల్ రూమ్ ఏర్పాటు.. హెల్ప్ లైన్ నంబర్లు ఇవే.. కిశ్త్‌వాడ్ ప్రాంతంలోని చోసిటీలో ఆకస్మిక వరదలతో జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం అప్రమత్తమైంది . ప్రజలు, యాత్రికులకు సహాయం అందించేందుకు కంట్రోల్ రూమ్, హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసింది. ఐదుగురు అధికారులను కంట్రోల్ రూమ్‌లో అందుబాటులో ఉంచింది. ఈ నంబర్‌లకు 9858223125, 6006701934, 9797504078, 8492886895, 8493801381, 7006463710 కాల్ చేయొచ్చని సూచించారు. అలాగే, కిశ్త్‌వాడ్ జిల్లా కంట్రోల్ నంబర్లు 01995-259555 and 9484217492, పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 9906154100కు కాల్ చేయొచ్చని సూచించింది.

## జగన్‌ది నీతిమాలిన రాజకీయం

వంగి దండాలు పెట్టారు. భాజపా తీసుకొచ్చిన అన్ని బిల్లులకు మద్దతిచ్చారు. మాణిక్యం ఠాగూర్ గురించి చాలా చులకనగా మాట్లాడి.. జగన్‌కు సభ్యత, సంస్కారం లేదని నిరూపించుకున్నారు. మాణిక్యం ఠాగూర్ అడిగిన సవాల్ పై మాత్రం చర్చ చేయలేదు. జగన్‌కి దమ్ములేదని అర్థమైంది. జగన్ మోదీకి హాట్‌లైన్‌లో ఉన్నాడు కాబట్టే దత్తపుత్రుడు అన్నాం. ఆయనకు దమ్ముంటే అసెంబ్లీకి వెళ్లి ప్రశ్నించాలి. ఓటు చోరీపై పార్లమెంట్‌లో వివాదం జరుగుతుంటే నోరు మెదపరు. దేశ భవిష్యత్ కోసం రాహుల్ పోరాటం చేస్తుంటే విమర్శలు చేస్తారా ? మోదీకి మద్దతు ఇస్తున్నట్లు మాట్లాడతారా ? మీదో పార్టీ...మీరొక నాయకుడు'' అని షర్మిల మండిపడ్డారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**హైదరాబాద్, (నినాదం):** వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు- తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## ఎప్పటికైనా అఖండ భారత్ ఏర్పాటు తప్పదు

అనివార్య పరిస్థితుల్లోనే నాడు దేశ విభజన జరిగిందని గుర్తించాలని అన్నారు. ఏదో ఒకరోజు మళ్లీ అఖండ దేశంగా భారత్ మారుతుందని గడ్కరీ పేర్కొన్నారు. భారత్‌ను సూపర్ పవర్, విశ్వగురువుగా మార్చాలని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో మనం బలంగా ఉంటేనే ప్రపంచం భారత్ మాట వింటుందన్నారు. నాగ్‌పూర్‌లో రాష్ట్ర నిర్మాణ్ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాట్లాడిన ఆయన.. అప్పట్లో భిన్నత్వంలో ఏకత్వం భావనతో భారత్ దూసుకెళ్తోందన్న ఆయన.. సాయుధ బలగాల పనితీరుపై ప్రశంసలు కురిపించారు. భారత్‌ను 5 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు మోదీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆత్మనిర్భరత సాధించడంతోపాటు- విశ్వగురువుగా భారత్ మార్చేందుకు కృషి చేయాలని గడ్కరీ పిలుపునిచ్చారు. ప్రతి రంగంలో భారత్ బలంగా ఉంటేనే ప్రపంచం మన మాట వింటుందన్నారు. ఆర్థికంగా, రక్షణ, సైన్స్ అండ్ -టె-క్నాలజీ, వ్యవసాయ, వాణిజ్య రంగాల్లో అగ్రగామిగా ఉండటంతోపాటు- ప్రతి పౌరుడు దేశభక్తితో ఉన్నప్పుడే 'విశ్వగురువు'గా మారుతుందన్నారు.

## పులివెందుల్లో ప్రజా తీర్పు వెలువడింది

ప్రజా తీర్పు వెలువడిందని ఆయన స్పష్టం చేశారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో కూటమి బలపరచిన తెలుగుదేశం అభ్యర్థులు సాధించిన విజయం కచ్చితంగా ఆయా మండలాల ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని పవన్ కళ్యాణ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆయా మండలాల్లో విజయం సాధించిన లతారెడ్డి, ముద్దుకృష్ణా రెడ్డిలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. గత స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో.. కనీసం నామినేషన్ కూడా వేయనీయలేదని గుర్తు చేశారు. నామినేషన్ వేద్దామనుకున్న వారిపై వైసీపీ నేతలు దాడులు చేసి బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపించారు. ఎన్నికల్లో ఏకగ్రీవాలకు వెసులుబాటు ఉంది కానీ.. ఏకపక్షంగా సాగినప్పుడు ప్రజాస్వామ్యబద్ధమైన తీర్పు రాకపోవచ్చని పవన్ కళ్యాణ్ వివరించారు. పులివెందులలో పోటీ ఉండటం వల్లే.. ఓటర్లు పోలింగ్ కేంద్రానికి వెళ్ళి తమ తీర్పు వెల్లడించారని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు ఇప్పటి వరకూ ఏకగ్రీవం పేరుతో ఎవరూ పోటీలో లేకుండా చేసుకుంటూ వచ్చారని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలలో పోటీకి ఆస్కారం కలిగిందని హర్షం వ్యక్తం చేశారు. మూడు దశాబ్దాల తరవాత స్థానిక సంస్థల ఎన్నికల్లో తమకు నచ్చినవారికి ఓటు వేసుకోగలిగామని పులివెందుల ఓటర్లు చెప్పారని తెలిపారు. ఎన్నికల నిర్వహణ మూలంగా పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజా తీర్పు స్పష్టంగా వెలువడిందని పవన్ కళ్యాణ్ అన్నారు. ఈ ప్రక్రియ ఇష్టం లేని వైసీపీ ప్రతి దశలో కవ్వింపు చర్యలకు దిగిందని మండిపడ్డారు. ఎన్నికలు జరగటం నచ్చక, అసహనంతో ప్రభుత్వంపై ఇష్టారీతిన వ్యాఖ్యలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు, పోలీసులు సంయమనంతో వ్యవహరించారని చెప్పుకొచ్చారు. పోలింగ్ సందర్భంలో హింసకు తావు లేకుండా చర్యలు చేపట్టిన పోలీసు అధికారులు, సిబ్బంది, ఎన్నికల విధుల్లో ఉన్న అధికారులకు ఆయన అభినందనలు తెలియజేశారు.

# జగన్ ఇలాఖాలో టిడిపి పాగా

కడప : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ఉత్కంఠ రేపిన పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉప ఎన్నికలకు తెరపడిరది. నువ్వా...నేనా అంటూ.. రసవత్తరంగా సాగిన ఎన్నికల సమరంలో టిడిపి పైచేయి సాధించింది. మాటల యుద్ధాలు.. సవాళ్లకు ప్రతి సవాళ్లు.. ఘర్షణల మధ్య సాగిన ఎన్నికలకు ప్రజలు తీర్పు వెలువరించారు. వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి సొంత గడ్డపై టీడీపీకి ప్రజలు నీరాజనం పట్టారు. 30 సంవత్సరాల తర్వాత పులివెందుల గడ్డపై టీడీపీ తన సత్తా చాటుతూ విజయభేరి మోగించింది. అలాగే ఒంటిమిట్టలోనూ.. టీడీపీ భారీ విజయం సొంత చేసుకుంది. అయితే ప్రస్తుతం జరిగింది జడ్పీటీసీ ఉపఎన్నిక మాత్రమే. ఏడాది మాత్రమే పదవీ కాలం ఉంటుంది. అయినా రాజకీయ పార్టీలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రచారం చేశాయి. అందుకే ఈ ఎన్నికలు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. పోటాపోటీగా సాగిన పులివెందుల ఉపఎన్నిక స్థానాన్ని టీడీపీ కైవసం చేసుకుంది. జడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి ఘన విజయం సాధించారు. 6,735 ఓట్ల మెజారిటీతో 30 ఏళ్ల తర్వాత పులివెందుల గడ్డపై ఆమె విజయభేరి మోగిం చారు. వైకాపా అభ్యర్థి హేమంత్‌రెడ్డి డిపాజిట్ కోల్పోయారు. వైకాపాకు 683 ఓట్లు లభించాయి. స్వతంత్ర అభ్యర్థులు, కాంగ్రెస్‌కు 100 లోపు ఓట్లు- లభించాయి. ఈ ఉప ఎన్నికలో 74 శాతం ఓటింగ్ నమోదైందని అధికారులు తెలిపారు. ఈ స్థానానికి తెదేపా, వైకాపా, కాంగ్రెస్ పార్టీలతో పాటు స్వతంత్ర అభ్యర్థులతో కలిపి 11 మంది బరిలోకి దిగారు. ఈ ఎన్నికలో లతారెడ్డి గెలుపొందినందుకు రాష్ట్ర బిసి సంక్షేమశాఖా మంత్రి సవిత అభినందించారు. ఈ విజయం కోసం కష్టపడ్డ కార్యకర్తలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికలోనూ తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. రెండు రౌండ్లలో కలిపి వైసీపీ అభ్యర్థి సుబ్బారెడ్డికి 6,351 ఓట్లు- రాగా.. టీడీపీ అభ్యర్థి ముద్దుకృష్ణారెడ్డికి 12,505 ఓట్లు- వచ్చాయి. టీడీపీ మెజారిటీ 6,154కు చేరింది. ఒంటిమిట్టలో టీడీపీ గెలవడంతో ఆ పార్టీ నేతలు టపాసులు కాల్చి సంబురాలు చేసుకున్నారు.

### కడపలో ప్రజాస్వామ్యం గెలిచింది

ఆమె భారీ మెజార్టీతో గెలిచిందని పేర్కొన్నారు. ఇంటింటికి వెళ్లి ధైర్యంగా ఓట్లు- వేయమని ప్రజలకు చెప్పడంతో వారు ధైర్యంగా వచ్చి ప్రజాస్వామ్యబద్ధంగా ఓటును మొదటిసారి వేశారని తెలిపారు. అవినాష్ రెడ్డి ఇంటింటికి వచ్చి ఓటు వేయమని సేవ్ డెమోక్రసీ అడుగుతుంటే ప్రజలు నవ్వుకున్నారని గుర్తు చేశారు. జగన్మోహన్ రెడ్డి, అవినాష్ రెడ్డి గెలవమని తెలుసుకుని 4 రోజులు నుంచి డ్రామాలాడుతూ ఎన్నికలు రద్దు చేయాలంటున్నారని విమర్శించారు. రెండు స్థానాలు రీపోలింగ్ అన్నారు, మళ్లీ రీపోలింగ్ జరిపారని పేర్కొన్నారు. ఇప్పుడు ఎన్నికలను రద్దు చేయాలని అంటున్నారని తెలిపారు. ప్రజలే వైసిపి ప్రభుత్వాన్ని బైకాట్ చేస్తున్నారనే విషయం జగన్ మోహన్ రెడ్డి తెలుసుకోవాలని చెప్పారు. పులివెందులలో గెలిచిన జగన్మోహన్ రెడ్డి ఏ రోజు కూడా పులివెందులను పట్టించుకున్న పాపానపోలేదని పేర్కొన్నారు. గతంలో బీటెక్ రవి గెలిచారని, ఇప్పుడు తన భార్యను గెలిపించుకున్నారని తెలిపారు. రోడ్డు రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జడ్పిటిసి ఎన్నికల విజయం మా యువ నాయకుడు లోకేష్ కు బహుమతిగా ఇస్తున్నామని చెప్పారు. భయపెట్టి గెలిచిన ఎన్నికల స్థాయి నుంచి ప్రజాస్వామ్య పద్ధతిలో గెలిచి చూపించామని పేర్కొన్నారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పులివెందులలో క్రూయల్ డెమోక్రసీ నుంచి రియల్ డెమోక్రసీ వచ్చిందని తెలిపారు. వైసిపి అరాచక పాలన, నిధుల దోపిడీతో మా కూటమి పోరాట ఫలితం చంద్రబాబు, మోదీ అభివృద్ధి వల్లే పులివెందుల విజయం అన్నారు. అవినాష్ రెడ్డి, భారతి దగ్గరుండే వివేకానంద రెడ్డిని హత్య చేయించి, పోలీసులను నోరు మూయించిన విషయం బయటకు వచ్చాయని చెప్పారు. స్థానిక ఎన్నికల్లో ఓడిపోయిన వైయస్ కుటుంబానికి సిగ్గుండాలని పేర్కొన్నారు. మళ్లీ మా ప్రభుత్వం వస్తుంది ఏదో పొడుస్తానని విర్రవీగుతు న్నారని, కలలో కూడా జరగదని హితవు పలికారు. మాజీ ఎమ్మెల్సీ బీ-టె-క్ రవి మాట్లాడుతూ ఇది ప్రజా విజయం, జిల్లాలో అందరూ సహకరించారని తెలిపారు. విజయానికి ప్రధానంగా నాలుగు కారణాలు ఉన్నాయని చెప్పారు. చంద్రబాబు సుపరిపాలన, పులివెందులలో ఈరోజు కూడా ప్రజలు స్వేచ్ఛగా ఓటు- వేసిన పరిస్థితి లేదని పేర్కొన్నారు. ప్రజలు స్వేచ్ఛగా వచ్చి ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించు కున్నారని తెలిపారు. వారికి డిపాజిట్ కూడా రాలేదని చెప్పారు. వైయస్ కుటుంబం దారుణంగా పులివెందులను పట్టిపీడిస్తోందని, వచ్చే ఎన్నికల్లో కూడా స్వేచ్ఛగా వచ్చి ఓట్లు- వేసి వైసిపిని తీవ్రమైన పదజాలంతో దూషించి ఓడిస్తామని పేర్కొన్నారు. అది వింటే జగన్ మోహన్ రెడ్డి ఆత్మహత్య చేసుకుంటా రని తెలిపారు. టిడిపి పోలీసు బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వైసిపి రాష్ట్రంలో కనుమరుగడం ఖాయమని చెప్పారు. పులివెందుల జడ్పిటిసి గా ఎన్నికైన లతా రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో విజయం సాధించాలని పేర్కొన్నారు. అనంతరం లతారెడ్డిని అభినందించారు. సమావేశంలో ఎమ్మెల్యే పుత్త చైతన్య రెడ్డి,పుత్తా నరసింహారెడ్డి, హరిప్రసాద్, రిత్విక్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

### 30 ఏళ్ల తర్వాత చరిత్ర తిరగరాశాం

కడప జిల్లాలోని టీడీపీ నేతలంతా పులివెందుల విజయం పట్ల స్పందించాలని చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. పులివెందుల కౌంటింగ్‌లో 30 ఏళ్ల తర్వాత ఓటు- వేశామని ఓటర్లు స్లిప్ పెట్టారని .. అంటే అక్కడ పరిస్థితులు ఎలా ఉన్నాయనేది ప్రజలు గమనించాలని సూచించారు. టీడీపీ నేతలు పులివెందుల విజయంపై ప్రజలను చైతన్యం చేసే విధంగా మాట్లాడాలని మార్గ నిర్దేశం చేశారు. పులివెందులలో జగన్ రెడ్డి అరాచకాల నుంచి ప్రజలు ఇప్పుడిప్పుడే బయట పడుతున్నారని నొక్కిచెప్పారు. 30 ఏళ్ల తర్వాత పులివెందుల ప్రజలు ఓటు వేశారనేది ఏపీలో ప్రజలకు తెలియచేయాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎన్నికలు ప్రజాస్వామ్యయుతంగా జరిగాయని కూడా చెప్పాలని మంత్రులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశంచేశారు.

### దొంగ ఓట్లతో గెలవడం గెలుపేనా

పోలింగ్ బూత్ లకే రాలేదని, టిడిపి నేతలు, కార్యకర్తలు దొంగ ఓట్లు- వేసుకున్నారని ఆయన తీవ్రంగా ఆరోపించారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ..'అసలు దీన్ని ఎలక్షన్ అంటారా?.. ఇంకేమైనా అంటారా?. మీరు గెలిచామని మీరు (టిడిపినేతలు) అనుకోవాల్సిందే తప్ప ప్రజలు అనుకునే అవకాశమే లేదు. ఎందుకంటే అసలు ప్రజలు ఓట్లు వేస్తే కదా.. మీరు గెలిచాం అని చెప్పుకోడానికి?.

మీ దొంగ ఓటర్లు కూడా మీరు గెలిచారు అని అనుకోరు. ఎందుకంటే జరిగిందతా వారికి తెలుసు కాబట్టి. వారితో ఓట్లు- వేయించలేదు కాబట్టి పులివెందుల మండల ఓటర్లు మీరు గెలిచారని అసలే అనుకోరు' అని అన్నారు. ప్రతిపక్ష పార్టీ ఏజెంట్లను, ఓటర్లను బూత్‌లోకి రానివ్వకుండా చేసుకున్న పోలింగ్‌ను ఎలక్షన్ అంటారా? అని ఆయన ప్రశ్నించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు ఎవ్వరూ నిరుత్సాహపడాల్సిన అవసరం లేదు. వీరికి గుణపాఠం చెప్పే రోజు వస్తుంది.. అప్పుడు నిజమైన ఓటింగ్‌తోనే వీళ్లకు గుణపాఠం చెబుదాం అని వ్యాఖ్యలు చేశారు.

# రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

విజయం సాధించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండిరచింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు- హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్య్ర తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్ర తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం..

ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు-ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం- 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం□`ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

### సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిలిపివేత

### సిఎం ఓమర్ అబ్దుల్లా ప్రకటన

శ్రీనగర్,:కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు-చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ- పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్య దినో త్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు- తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు- సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు. ఈ ఘటనకు సంబంధించిన కచ్చితమైన సమాచారం ఇప్పుడిప్పుడే అందుతోందన్నారు. తాజా పరిస్థితులు, సహాయక చర్యలపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని ప్రజలతో షేర్ చేసుకుంటామన్నారు. కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ కారణంగా చోటుచేసుకున్న మెరుపు వరదలు పెను విషాదం రేపాయి. ఈ ఘటనలో 46 మృతదేహాలను వెలికి తీసినట్లు- అధికారులు వెల్లడిరచారు. శిథిలాల కింద ఇంకా అనేకమంది చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్నట్లు- తెలిపారు.



## కాశ్మీర్‌కు ప్రత్యేకహోదా పునరుద్ధరణ

చేయాలని విచారణ సందర్భంగా సీనియర్ న్యాయవాది గోపాల్ శంకరనారాయణ్ కోర్టును కోరారు. ఓ బెంచ్ ఏర్పాటు చేసి, ఓ కచ్చితమైన సమయాన్ని నిర్ణయిస్తే బాగుంటుందని అన్నారు. దీనికి చీఫ్ జస్టిస్ సమాధానం ఇస్తూ 'ప్రభుత్వం నుంచి ముందు స్పందన రానివ్వండి' అని అన్నారు. కాగా, 2023 డిసెంబర్ నెలలో సుప్రీంకోర్టు జమ్మూకాశ్మీర్‌కు రాష్ట్ర హోదాపై విచారణ జరిపింది. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన తర్వాత రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. 2024 సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో జమ్మూకాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. కూటమి ప్రభుత్వం విజయం సాధించింది. 42 సీట్లకు గానూ కూటమి ప్రభుత్వం 27 సీట్లు గెలిచింది. ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, కొత్త ప్రభుత్వం ఏర్పాటై సంవత్సరం అవుతున్నా రాష్ట్ర హోదా పునరుద్ధరించకపోవటంపై సుప్రీం కోర్టులో వరుసగా పిటిషన్‌లు దాఖలు అవుతున్నాయి.

## నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

### మైనర్ బాలికపై అత్యాచారం..హత్య కేసులో ఉరిశిక్ష

నల్గొండ:నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2013లో మొహమీ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది.

## బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం

వైపు కదిలే అవకాశం ఉందని తెలిపారు. రాగల వారం రోజుల పాటు- రాష్ట్రంలో చెదురుమదురు వర్షాలు పడే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు ఒకటి రెండు చోట్ల పడవచ్చని చెప్పారు. ఈ నేపథ్యంలో సముద్ర తీరం వెంబడి 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉందన్నారు. దీంతో సముద్రంలో వేటకు వెళ్లవద్దని మత్స్యకారులకు ఆయన సూచించారు. కళింగపట్నం, భీమునిపట్నం, విశాఖపట్నం, మచిలీపట్నం, గంగవరం, కాకినాడ ఓడరేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశామని వివరించారు. అయితే కృష్ణానదికి వరద పోటు- ఎత్తడంతో.. ఆ నది పరీవాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం సూచించింది. ఏ సమయంలోనైనా.. అత్యవసర సహాయం కోసం 112, 1070 నెంబర్లను సంప్రదించాలని కోరింది. ఇక కృష్ణానదిలో ప్రయాణించడం కానీ.. ఈతకు వెళ్ళడం.. చేపలు పట్టడం వంటి పనులు చేయవద్దని ప్రజలకు వివరించింది.

## పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటిసిల గెలుపు

ప్రజలు ప్రజాస్వామ్యానికి మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ ఘన విజయంపై ఏపీ ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రజలు వెనుకబడిన తనాన్ని వదిలి అభివృద్ధిని కోరుకున్నారని తెలిపారు. గడచిన 30 ఏళ్లలో తొలిసారి పులివెందులలో నిజమైన ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు జరిగాయని పేర్కొన్నారు. అక్కడి ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం లభించిందని చెప్పారు. ఎన్నికల్లో గెలుపొందిన లతా రెడ్డి, కృష్ణారెడ్డికి అభినందనలు తెలిపారు. టీడీపీ అభ్యర్థులను గెలిపించిన స్థానిక ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలను మంత్రి లోకేశ్ తెలియజేశారు. పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో గెలిచిన లతా రెడ్డికి సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఫోన్ చేశారు. ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచినందుకు లతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎన్నికల నిర్వాహణ, ఫలితాలపై ఆరా తీశారు. ఈ విజయం ప్రజాస్వామ్యానికి లభించిన గెలుపని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కూటమి పట్ల ఉంచిన నమ్మకానికి ఇది నిదర్శనమని హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ కోసం కష్టపడిన ప్రతి నాయకుడికి, కార్యకర్తలకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. మహిళలు రాజకీయాల్లో రాణించాలని పేర్కొన్నారు. ప్రజలతో కలిసి పనిచేస్తూ.. ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని భువనేశ్వరి దిశానిర్దేశర చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు అసెంబ్లీకి వస్తారా..? రారా అన్నది స్పష్టత ఇవ్వాలని ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు అన్నారు. ప్రజాస్వామ్యం గురించి ఇప్పుడు మాట్లాడుతున్న మాజీ ముఖ్యమంత్రి.. ముందు ఆ పార్టీ సభ్యులు అసెంబ్లీకి ఎందుకు రావడం లేదో చెప్పాలని ఆయన నిలదీశారు. ప్రజాస్వామ్య దేవాలయంకు ఆయన ఇచ్చే గౌరవం ఇదేనా? ఆ సభ్యులు ఇచ్చే గౌరవం ఇంతేనా? అని అయ్యన్న ఫైర్ అయ్యారు. వచ్చేనెల 17, 18 నుండి అసెంబ్లీ సమావేశాల జరగవచ్చు అని స్పీకర్ అన్నారు. భారత దేశంలో ఏ పౌరుడు అయినా ప్రజాస్వామ్యం గురించి మాట్లాడితే బావుంటుంది.. కానీ, మాజీ ముఖ్యమంత్రి జగన్ మాట్లాడితే చాలా అసహ్యంగా ఉంటుందని ఎద్దేవా చేశారు.

## యూపిలో మాఫియ ఆగడాలకు చెక్

ఉన్న అతీక్ అహ్మద్‌ను సమాధి చేసిన యోగి ప్రభుత్వం, తనతోపాటు- అనేక మంది మహిళా బాధితులకు న్యాయం చేసిందని పూజాపాల్ అన్నారు. అసెంబ్లీలో విజన్ డాక్యుమెంట్ 2047పై 24 గంటల పాటు సాగిన సుదీర్ఘ చర్చలో పాల్గొన్న ఆమె.. నేరాల అదుపు కోసం తీసుకుంటున్న చర్యలపై రాష్ట్రం మొత్తం ముఖ్యమంత్రివైపే చూస్తోందన్నారు. నా భర్తను చంపింది ఎవరో అందరికీ తెలుసు. అతీక్ అహ్మద్ వంటి నేరగాళ్లపై అందరూ మౌనంగా ఉన్నప్పుడు అతడికి వ్యతిరేకంగా నా గళాన్ని వినిపించా. ఆ పోరాటంలో అలసిపోతున్న సమయంలో సీఎం యోగి నాకు న్యాయం చేశారు. నా వేదన విని న్యాయం చేసిన సీఎంకు కృతజ్ఞతలు. అతీక్ వంటి నేరగాళ్లపై తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయం. రాష్ట్రం మొత్తం నేడు ముఖ్యమంత్రిపై పూర్తి విశ్వాసంతో ఉందని పూజా పాల్ పేర్కొన్నారు. యూపీలో 2005లో బహుజన్ సమాజ్ పార్టీ ఎమ్మెల్యే రాజు పాల్ హత్యకు గురికావడం అప్పట్లో సంచలనం రేపింది. పూజా పాల్‌ను వివాహం చేసుకున్న 10 రోజులకే ఆయన హత్యకు గురయ్యారు. నాటి ఉప ఎన్నికల్లో రాజుపాల్ చేతిలో ఓటమి పాలైన అష్రాఫ్ అహ్మద్ సోదరుడు అతీక్ సాయంతో ఈ దారుణానికి పాల్పడినట్లు- ఆరోపణలు వచ్చాయి. గ్యాంగ్‌స్టర్ నుంచి రాజకీయ నేతగా ఎదిగిన అతీక్ అహ్మద్ గతంలో ఎమ్మెల్యేగా, ఎంపీగానూ పనిచేశాడు. అతీక్‌పై దాదాపు 100 క్రిమినల్ కేసులున్నాయి. ఆ తర్వాత వేర్వేరు కేసుల్లో అతీక్, అష్రాఫ్‌లు దోషులుగా తేలారు. 2023 ఏప్రిల్‌లో ఓ కేసు విచారణ సందర్భంగా వైద్య పరీక్షల కోసం తరలిస్తున్న సమయంలో జర్నలిస్టుల్లా వచ్చిన ముగ్గురు వ్యక్తులు అతీక్, అష్రాఫ్‌లను తుపాకులతో కాల్చి చంపారు. అంతకు కొన్ని గంటల ముందే అతీక్ కుమారుడు అసద్ కూడా పోలీసు ఎన్‌కౌంటర్‌లో మరణించాడు. అయితే మాఫియా ఆగడాలపై ఉక్కుపాదం మోపుతున్నారంటూ సీఎం యోగి ఆదిత్యనాథ్‌పై ఎస్పీ ఎమ్మెల్యే పూజా పాల్ ప్రశంసలు కురిపించిన వ్యవహారం కాస్త స్థానిక రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఈ క్రమంలోనే గంటల వ్యవధిలోనే ఎస్పీ అధినేత అఖిలేశ్ యాదవ్ ఆమెపై చర్యలకు ఉపక్రమించారు. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారంటూ పూజా పాల్‌ను పార్టీ నుంచి బహిష్కరించారు. తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని ఓ ప్రకటనలో తెలిపారు.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు. దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్రగౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు- విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకాస్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబి పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది□ ఇది యాంత్రిక ప్రక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడిరచింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిరదని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడిరది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.

ninadam.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
శుక్రవారం, ఆగస్టు 15, 2025 | సంపుటి - 21 | సంచిక 331 | వెల - 7 | పేజీలు - 12 - 8
Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## 6న శ్రీకృష్ణాష్టమి పర్వదినం

### పండితుల నిర్ణయం

శ్రీ కృష్ణజన్మాష్టమి ఎప్పుడు జరుపుకోవాలి.. ఆగష్టు 15 శుక్రవారమా - లేక ఆగష్టు 16 శనివారమా అన్నచర్చ ఇప్పుడు మళ్లీ మొదలయ్యింది. అష్టమి తిథి ఎప్పటి నుంచి ఎప్పటి వరకూ ఉంది శ్రీ కృష్ణ జన్మాష్టమి..ఎప్పుడు జరుపుకోవాలి!.. పండితులు ఏమంటున్నారనే విషయంలో కూడా సందిగ్ధం ఉంది. అయితే పండుగలన్నీ తిథులను పరిగణలోకి తీసుకునే నిర్ణయిస్తారు. ఏ రోజు సూర్యోదయానికి తిథి ఉంటే ఆ రోజునే పరిగణలోకి తీసుకుంటారు...అయితే కొన్ని పండుగల విషయంలో రోజంతా తిథి ఉండడం ప్రధానంగా భావిస్తారు. ఈ సారి కృష్ణాష్టమి విషయంలో ఆగష్టు 16 శనివారమే పండుగ అని పండితులు నిర్ణయించారు. అయితే ఆరోజు సూర్యోదయం తర్వాత అష్టమి తిథి వచ్చింది. హిందూ క్యాలెండర్ ప్రకారం కృష్ణాష్టమి తిథి ఆగస్టు 15 రాత్రి 11:49 గంటలకు ప్రారంభమై, ఆగస్టు 16 రాత్రి 09:34 గంటలకు ముగుస్తుంది. దీంతో ఈ ఏడాది ఆగస్టు 16వ తేదీన కృష్ణ జన్మాష్టమిని జరుపు కోనున్నారు. సాధారణంగా జన్మతిథి జరుపుకున్నప్పుడు సూర్యోదయానికి తిథి ఉండేలా చూసుకుంటారు. నక్షత్రం ఓ రోజు అటు ఇటుగా ఉన్నప్పటికీ తిథిని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు. అందుకే ఆగష్టు 16 శుక్రవారం సూర్యోదయం సమయంలో అష్టమి తిథి ఉండడంతో ఆ రోజే కృష్ణాష్టమి అని పండితులు నిర్ణయించారు. శ్రావణమాసంలో అమావాస్య ముందువచ్చే అష్టమి రోజు అర్ధరాత్రి జన్మించిన చిన్ని కృష్ణుడు..మర్నాడు సూర్యోదయానికి గోకులంలో నందుడి ఇంట్లో యశోధ దగ్గరకు చేరుకున్నాడు. ఈ తిథి ఆధారంగానే కృష్ణాష్టమిని జరుపుకుంటారు.



# వేగంగా ఖమ్మం నగర అభివృద్ధి: మంత్రి తుమ్మల

**ప్రజల అంగీకారంతోనే రోడ్ల వెడెల్పు : మేయర్ నీరజ**



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 14 (నినాదం):** ప్రశాంతమైన నగరంగా ఖమ్మంను అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. ఖమ్మం 36వ డివిజన్ గాంధీ చౌక్ లో గురువారం 2 కోట్ల 25 లక్షలతో చేపట్టిన స్టార్మ్ వాటర్ డ్రైన్, సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నగరంలో ప్రజలందరూ కలిసికట్టుగా ప్రశాంతంగా బ్రతకాలని గాంధీ చౌక్ వ్యాపారస్తులు ఎన్నికల సమయంలో కోరుకున్నారని, ప్రస్తుతం ప్రశాంతమైన ఖమ్మం నగరం అభివృద్ధి దిశగా పయనిస్తుందని అన్నారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కారణమైన సోనియాగాంధీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను, సంక్షేమ పథకాలను రాష్ట్ర ముఖ్యమంత్రి ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ అమలు చేస్తున్నారని అన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని రైతుల శ్రేయస్సుకు, రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. రోడ్లు వెడల్పు చేసుకుంటే అభివృద్ధి సాధ్యం అవుతుందని, మన పరిసరాలను మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని,మొక్కలను పెంచి గ్రీనరీ పెంపుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం ఖమ్మం నగరంలో అవసరమైన రోడ్లు, డ్రైన్ల అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. మంత్రి ప్రత్యేక చొరవ వల్ల ఖమ్మం ఖిల్లాకు రోప్ వే మంజూరు అయ్యిందని, ఖానాపురం ఊర చెరువు నుంచి అల్లిపురం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఖమ్మం నగర ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు వీలుగా వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. 155 కోట్లతో మోడల్ మార్కెట్ అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. ప్రజల అంగీకారంతో రోడ్ల విస్తరణ పనులు చేపట్టామని అన్నారు. రైతాంగం బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయనిఅన్నారు.నగర అభివృద్ధి ఆకాంక్షించే మంత్రి తుమ్మలకు ప్రజలు సంపూర్ణంగా సహకరించాలని మేయర్ తెలిపారు. అనంతరం మర్చెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంత్రిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రంజిత్, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, మర్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు, పాల్గొన్నారు.

KERNEX Delivering Railway Safety
**కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్**
కార్పొరేట్ ఐడెంటిఫికేషన్ నెం. (CIN) - L30007TG1991PLC013211
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నం. 38 (భాగం) - 41, సర్వే నం. 1/1, కంచ ఇమారత్, రావిర్యాల గ్రామం, మహేశ్వరం మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 501510
ఫోన్: 08414667600
ఇ-మెయిల్: acs@kernex.in, వెబ్‌సైట్: www.kernex.in.
ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్ 201ను అనుసరించి, కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 196, 197 మరియు 203 క్రింద చట్టంలోని షెడ్యూల్ Vలోని పార్ట్ 1తో చదవబడు మరియు దాని కింద రూపొందించబడిన నియమాలు మరియు చట్టంలోని ఏవైనా ఇతర వర్తించే నిబంధనల ప్రకారం కంపెనీ డైరెక్టర్ల బోర్డు 23 మే 2025న మరియు కంపెనీ వాటాదారులు 9 ఆగస్టు 2025న పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఆమోదించిన వేతనం, భత్యాలు మరియు నిబంధనలు మరియు షరతులతో మే 23, 2025 నుండి 22 మే 2028 వరకు వర్తింపుతో 3 సంవత్సరాల కాలానికి కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్‌గా DIN: 07996443 కలిగిన శ్రీమతి శ్రీలక్ష్మి మంతెన నియామకానికి ఆమోదం కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ వారు భావిస్తున్నారు.
కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్ తరపున
సం/-
తేదీ: 14.08.2025 ప్రసాద రావు కె
ప్రదేశం: హైదరాబాద్ కంపెనీ సెక్రటరీ

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలపై తెలంగాణ చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ రావుతో కలసి గురువారం సచివాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని వీడియో కాన్ఫరెన్సు హాల్ నుండి అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం, సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులతో మాట్లాడుతూ... రానున్న 3రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అధికారులకు ప్రజలు సహకరించాలని సూచించారు. రానున్న మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో జిల్లాలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం సంభవించకుండా జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో వినియోగించుకునేలా గజ ఈతగాళ్లు,ఎన్‌టిఆర్ఎఫ్ బృందాలను ఏర్పాటు చేసుకునేలా అధికారులు సంసిద్ధంగా ఉండాలన్నారు. అధికారులందరూ 24 గంటలు అందుబాటులో ఉండాలని గ్రామ స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు పోలీస్, రెవెన్యూ,వైద్య, ఇరిగేషన్, విద్యుత్, గ్రామపంచాయతీ మున్సిపల్‌శాఖల అధికారులు అత్యంత అప్రమత్తంగా సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. . జిల్లాలో ఇక్కడ కూడా మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా హెచ్చరికలు జారీ చేయాలని కలెక్టర్ మత్స్యశాఖ అధికారులను ఆదేశించారు.

## ఎమ్మెల్యే జారె ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రక్తదాన కార్యక్రమాల్లో ప్రజలు ముందుండాలి: ఎమ్మెల్యే**





**దమ్మపేట ఆగస్టు 14(నినాదం):** అశ్వారావుపేట ఏరియా ఆసుపత్రిలో స్థానిక శాసనసభ్యులు ఆదినారాయణ ఆధ్వర్యంలో రక్తదాన కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మనిషి ప్రాణాలను కాపాడే గొప్ప సేవా రక్తదానం అనే భావంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. ఈ యొక్క శిబిరంలో యువకులు, మహిళలు, ప్రజా ప్రతినిధులు ముందుకొచ్చి రక్తం దానం చేసి రక్తదానం మహాదానం అని నిరూపించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా సేకరించిన రక్తాన్ని ఆసుపత్రి రక్తనిధిలో భద్రపరిచి అత్యవసర సమయాల్లో పేదలకు ప్రమాదంలో గాయపడిన వారికి, గర్భిణీలకు ప్రసవ సమయంలో అవసరం ఉన్నప్పుడు ఉచితంగా అందించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు. రక్తదానం ప్రాణదానమని ఒక్క బాటిల్ రక్తం ముగ్గురికి ప్రాణం పోస్తుందన్నారు. ప్రతి ఆరోగ్యవంతుడు సంవత్సరానికి కనీసం ఒకసారి రక్తదానం చేస్తే ఎవరు రక్తం కోసం ఇబ్బందులు పడాల్సి ఉండదని ఆయన అన్నారు. అలాగే ఇలాంటి సేవా కార్యక్రమాలకు ప్రజలు ముందుకు రావాలని, ముఖ్యంగా యువత ఇటువంటి కార్యక్రమాలో ముందుండాలని పిలుపునిచ్చారు. క్రమంలోనే ఆసుపత్రిలో నూతన డిజిటల్ ఎక్స్ రే యూనిట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వైద్య సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

KERNEX Delivering Railway Safety
**కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్**
నమోదిత కార్యాలయం : ప్లాట్ నెం.38-41, హార్డ్‌వేర్ పార్క్, టిఎస్ఐఐసి లేఅవుట్, సర్వే నెం.1/1, కంచ ఇమరత్ రావిర్యాల (గ్రామం), మహేశ్వరం మండలం, రంగారెడ్డి (జిల్లా), హైదరాబాద్-501510.
**30 జూన్, 2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలు (స్వతంత్ర & ఏకీకృత) నమూనా**
(రూ.లక్షలలో)

| వివరములు | స్వతంత్ర | | | | ఏకీకృత | | | |
|---|---|---|---|---|---|---|---|---|
| | త్రైమాసికపు ముగింపు | | | సం॥ ముగింపు | త్రైమాసికపు ముగింపు | | | సం॥ ముగింపు |
| | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 | 30.06.2025 | 31.03.2025 | 30.06.2024 | 31.03.2025 |
| | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 5,339.77 | 8,301.68 | 2,867.69 | 18,965.11 | 5,592.99 | 8,306.96 | 2,867.69 | 18,977.39 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్‌లకు ముందు) | 950.50 | 1,518.01 | 388.40 | 3,337.43 | 955.18 | 1,520.12 | 343.37 | 3,250.61 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/ (నష్టం) పన్నుకు పూర్వము (మినహాయింపు మరియు / లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 950.50 | 1,518.01 | 388.40 | 3,337.43 | 955.18 | 1,520.12 | 343.37 | 3,250.61 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభం/ (నష్టం) పన్నుల తరువాత (మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్ తరువాత) | 736.53 | 3,250.93 | 401.89 | 5,091.71 | 741.21 | 3,253.04 | 356.86 | 5,004.88 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (లాభం/ (నష్టం) కలిగి యున్నది) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం పన్ను తరువాత). | 736.53 | 3,230.78 | 401.89 | 5,071.56 | 741.21 | 3,232.94 | 356.79 | 4,987.13 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ప్రతిదానికి రూ.10/-ల చొప్పున) | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 | 1,675.94 |
| రిజర్వులు (రిజర్వు రీవాల్యుయేషన్ మినహాయించి) క్రితం సంవత్సరం ఆడిటైన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపిన విధంగా. | | | | 15,700.90 | | | | 14,115.11 |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (ఒక్కోటి రూ.10/-ల చొప్పున) | | | | | | | | |
| ఎ) బేసిక్ | 4.39 | 19.40 | 2.40 | 30.38 | 4.45 | 19.44 | 2.16 | 29.98 |
| బి) 0డైల్యూటెడ్ | 4.38 | 19.35 | 2.40 | 30.35 | 4.44 | 19.40 | 2.16 | 29.95 |

**గమనికలు:**
1) పైన తెలిపిన ఫలితములు ఆడిట్ కమిటీచే సమీక్షించబడి మరియు **ఆగస్టు 14, 2025**న జరిగిన వారి సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.
2) పైన తెలిపిన వివరమైన ఆర్థిక ఫలితాల నమూనా SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజ్ వద్ద దాఖలు చేయబడినవి. త్రైమాసికపు/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ www.bseindia.com మరియు NSE లిమిటెడ్ www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.kernex.in లో లభించును.

బోర్డు ఉత్తర్వు ద్వారా
కెర్నెక్స్ మైక్రోసిస్టమ్స్ (ఇండియా) లిమిటెడ్
సం/-
ప్రదేశం: హైదరాబాద్ ఎం.బి. నారాయణ రాజు
తేది: 14.08.2025 పూర్తికాల డైరెక్టర్

## సిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** నిజామాబాద్ నగరంలోని బోధన్ రోడ్డులో సిటీ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిపై చర్యలు తీసుకోవాలని బాధితులు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం బాధితుడు మహ్మద్ సోహెల్ మాబూద్ మాట్లాడుతూ సిటీ ఆసుపత్రిలో నిపుణులు అయిన వైద్యం లేకుండానే వైద్యం అందించి మోసం చేస్తున్నారని ఆరోపించారు. తమ తమ్ముడి భార్య ఫిట్స్ రాగా పరిస్థితి విషమించడంతో బోధన్ రోడ్డులోని సిటీ ఆసుపత్రికి గురువారం ఉదయం తీసుకురావడం జరిగిందన్నారు. నిపుణులైన న్యూరో స్పెషల్ లేకుండానే సిబ్బంది వైద్యం అందించడంతో పరిస్థితి విషమించిందని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆమె పరిస్థితి మరింత విషమించడంతో యజమాన్యానికి ఫిర్యాదు చేయగా వారు తమపైనే దుర్భషలాడుతూ బెదిరించారని బాధితుడు వాపోయారు. దీంతో తాము దిక్కుతోచని పరిస్థితిలో రోగికి మరో ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. ఆసుపత్రి వ్యవహరిస్తున్న మోసంపై డీఎంహెచ్ వోకు ఫిర్యాదు చేయడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. తమ బృందాన్ని పరిశీలించి ఆసుపత్రి పరిశీలిస్తామని , నిర్లక్ష్యం చేసినట్లు తేలితే తగు చర్యలు తీసుకుంటామని డీఎంహెచ్ వో మీడియాతో వెల్లడించారు.


## మద్యం మత్తులో పరస్పర దాడులు

**ఏడుగురు అరెస్టు : టౌన్ ఏసీపీ**



**ఖమ్మం ప్రతినిధి ఆగస్టు 14(నినాదం):** మద్యం మత్తులో ఇరువర్గాలు రెచ్చిపోయి పరస్పర దాడులకు తెగబడిన ఘటనలో 11 మందిపై కేసులు నమోదు చేసి ఏడుగురిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించినట్లు టౌన్ ఏసీపీ రమణమూర్తి తెలిపారు.బుధవారం రాత్రి ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గోపాలపురంలోమద్యం తాగిన మత్తులో రాకేష్ అనే వ్యక్తి రోడ్డుపై అడ్డంగా పడుకోవడంతో రాకేష్ భార్య దుర్గ భవానితో సమీపంలో దుకాణం నడుపుతున్న కవిత, వేణుగోపాల్ వరించడంతో మొదలైన గొడవ, పాత కక్షలు కూడా తోడు కావడం,కొంతమంది ఆకతాయిలు జత కావడంతో పరస్పరం దాడులు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో ఆకతాయిల బ్యాచ్ పెట్రోల్ తెచ్చి షాపు ఎదుట వున్న వస్తువులపై పెట్రోల్ పోసి నిప్పు అంటించిగా పక్కన పార్క్ చేసిన స్కూటీ పాక్షికంగా తగలబడిందని తెలిపారు. దాడుల పాల్పడిన నేపథ్యంలో పరస్పరం ఖమ్మం అర్బన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసుకోవడంతో ఇరువురిపై కేసులు నమోదు చేసి విచారణ అనంతరం ఏడుగురిని అరెస్టు చేసి రిమాండ్ తరలించామని అన్నారు. మరో ఇద్దరు హాస్పటల్ లో చికిత్స పొందుతూన్నారని, ఇద్దరు పరారీ లో వున్నారని పేర్కొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన మానుకొండ



**ఖమ్మం, ఆగస్టు 14(నినాదం):** నూతన వధూవరులను మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ శుభాకాంక్షలు తెలిపారు. గురువారం పండితాపురంస్థానిక ఫంక్షన్ హాలులో, ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం వేపకుంట్ల గ్రామానికి చెందిన పోట్లపల్లి నాగేశ్వర రావు, నాగమణి చిన్న కుమార్తె దుర్గ వివాహనికి హాజరై నూతన వదు వరు లను ఆశీర్వదించారు. వారి వెంట ,భూక్య భాష , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అరివికట్ల ప్రేమ్ కుమార్, వేపకుంట్ల గ్రామ నాయకులు, తదితరులు పాల్గొన్నారు

**OXYGENTA PHARMACEUTICAL LIMITED**
**(Subsidiary of Virupaksha Organics Limited)**
Regd. Office: Survey No.252/1, Aroor village, Sadasivapet Mandal, Medak District, Medak, Telangana, 502291, India.
Phone No. 040-23355938. CIN: L24110TG1990PLC012038
Email IDs: md@oxygentapharma.com, cs@oxygentapharma.com, website: www.oxygentapharma.com

**STATEMENT OF UN AUDITED STANDALONE FINANCIAL RESULTS FOR THE QUARTER ENDED 30TH JUNE 2025**
(Rs. in Lakhs)

| Particulars | For the Quarter Ended | | | For the Year Ended |
|---|---|---|---|---|
| | June 30, 2025 | March 31, 2025 | June 30, 2024 | March 31, 2025 |
| | Un Audited | Audited | Un Audited | Audited |
| Total Income | 1,530.37 | 4946.66 | 1,264.33 | 11,060.77 |
| Net Profit / (Loss)(before Tax, Exceptional and / or Extraordinary items) | (813.62) | (352.92) | (281.70) | (1,408.14) |
| Net Profit / (Loss) before tax (after Exceptional and / or Extraordinary items) | (813.62) | (352.92) | (281.70) | (1,435.14) |
| Net Profit / (Loss)after tax (after Exceptional and/or Extraordinary items) | (610.61) | (215.29) | (136.33) | (1,029.83) |
| Total Comprehensive Income [Comprising Profit after tax and Other Comprehensive Income (after tax)] | (610.61) | (215.29) | (136.33) | (1,040.56) |
| Paid up Equity Share Capital (Rs.10/- Per Equity Share) | 3,698.35 | 3,698.35 | 3,548.35 | 3,698.35 |
| Reserves (excluding Revaluation Reserve as shown in the Balance Sheet of previous year ended) | | | | |
| Earnings Per Share (of Rs.10/- each) (Not Annualised): | | | | |
| a) Basic | (1.65) | (1.07) | 0.39) | (2.86) |
| b) Diluted | (1.65) | (1.12) | (0.37) | (2.86) |

1. The above statement of Un Audited Financial Results of the company for the Quarter Ended June 30,2025 has been Reviewed by the Audit Committee, and, thereafter approved by Board of directors at its meeting held on 14th Aug, 2025.
2. The above statement of financial Results are prepared in accordance with the Indian Accounting Standards (Ind- AS) as prescribed under Section 133 of the Companies Act, 2013 read with Rule 3 of the Companies (Indian Accounting Standards) Rules, 2015 and Companies (Indian Accounting Standards) Amendment Rules, 2016.
3. The Company operates in the Single Segment and the Results Pertaining to the Single Segment.
4. The Ind- AS financial results are Audited by the statutory auditors of the company as per Regulation 33 SEBI (Listing obligations and disclosure) Regulations, 2015.
5. The Figures of the previous years/periods have been re-grouped whenever necessary, for the purpose of Comparison

By and on behalf of the Board of Directors of
Oxygenta Pharmaceutical Limited
Sd/-
BALASUBBA REDDY MAMILLA
*Executive Director*
DIN:01998852
Place : Hyderabad
Date : 14.08.2025

## విద్యార్థుల్లో సృజనాత్మకతను కనుగొనాలి



**వైరా, ఆగస్టు 14 (నినాదం):** ప్రతి ఒక్క విద్యార్థుల్లో సృజనాత్మకత ఉంటుందని వైరా మున్సిపాలిటీ పరిధి లోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎల్. నవీన జ్యోతి.గురు వారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థుల్లో వివిధ రకాల సృజనాత్మకత దాగి ఉంటుందని, ఉపాధ్యాయులు వాటిని గమనించి ప్రోత్సహిస్తే వారు ఆ రంగంలో ఉన్నతులుగా ఎదుగుతారని, ఉపాధ్యాయులుకు మాత్రమే ఎక్కువగా ఈ విషయాన్ని గమనించే అవకాశం ఉంటుందని తెలిపారు.వైరా ప్రభుత్వజూనియర్ కళాశాల తరఫున వైరా, కొణిజర్ల ,తల్లాడ మండలంలోని 16 ప్రభుత్వ మరియు జిల్లా పరిషత్ హై స్కూల్ లో, తమ కళాశాల తరఫునుంచి స్వతంత్ర దినోత్సవ సందర్భంగా "స్వాతంత్ర ఉద్యమ ఘట్టాలు" ప్రాముఖ్యత "అంశంపై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగిందని తెలిపారు,ఈ వ్యాసరచన పోటీల్లో హైస్కూల్ విద్యార్థులు చాలా చక్కగా రాయడం జరిగింది అని తెలుపుతూ, ప్రతి హై స్కూల్లో బహుమతులు పొందిన వారికి మెమొంటో మరియు ప్రశంస పత్రాలను మరియు ఈ వ్యాసరచన పోటీలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల తరఫున ప్రశంసా పత్రాలు అందచేస్తున్న మని తెలియజేశారు. ఈ బహుమతులను ఆయా హైస్కూల్లో ప్రధానోపాధ్యాయులు ఆగస్టు 15న తమ హైస్కూల్లో జరిగే స్వతంత్ర దినోత్సవ వేడుకలలో తమ కళాశాల తరఫున అందజేస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులకు,వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.


## దంపతులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు



**ఖమ్మం, ఆగస్టు 14(నినాదం ):** ఖమ్మం నియోజవర్గ పరిధిలోని రఘునాథపాలెం మండలం చింతగుర్తి బిఆర్ఎస్ నాయకులు మాలోతు వీరునాయక్‌కుమారుని నిశ్చయతాంబూల కార్యక్రమానికి హాజరై వదువరులను ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారి వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,మండల అధ్యక్షులు వీరు నాయక్,మాజీ సర్పంచ్ రామారావు, చెరుకూరి ప్రదీప్, మాజీ ఎంపిటిసి రాంబాబు, నాయకులు పెంట్యా,శ్రీను, రాంకోటి,ప్రశాంత్,కళ్యాణ్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్ళరాదు..

**వరదల్లో చిక్కుకున్న వారిని మత్స్యకారులు రక్షించాలి**
**రెస్క్యూటీవ్‌లో మత్స్యకారులు భాగం కావాలి: నాగర్ కర్నూల్ జిల్లా మత్స్యశాఖ ఏడి డాక్టర్ రజిని**



**నాగర్ కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 14 (నినాదం):** నాగర్ కర్నూల్ జిల్లాలో మత్స్యకారులు ఎవరు చెరువులు రిజర్వాయర్లు వాగులుకుంటలలో చేపల వేటకు వెళ్లరాదని గురువారం నాగర్ కర్నూల్ జిల్లా మత్స్య శాఖ ఏడి డాక్టర్ రజిని హెచ్చరించారు. రానున్న 72 గంటలలో అల్పపీడనం కారణంగా భాయ్ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున. మత్స్యకారులు చేపలు పట్టుటకు గాని వలలు ఇతరత్రా వస్తువులు తీయడానికి రిజర్వాయర్లు కుంటలు చెరువులు వాగులు, కెనాల్లు వంటి వాటిలోకి వెళ్ళరాదన్నారు. ఇతరులు ఎవరైనా సరదా కోసం చేపల వేటకు చెరువులు కుంటలు వాగులు రిజర్వాయర్ల వద్దకు వెళితే వారిని నివారించాలని తెలిపారు. వాగులు వంకలు పొంగిపొర్లుతుండడంతో ఆ ప్రమాదంలో ప్రజలు చిక్కుకున్నట్టయితే మత్స్యకారులు వారిని కాపాడాలని పిలుపునిచ్చారు.నాగర్ కర్నూల్ జిల్లాలో వరదలు సంభవించినప్పుడు మత్స్యకారులు తమ బాధ్యతగా రెస్క్యూటీవ్లో భాగం కావాలని కోరారు.

## జిల్లా కాంగ్రెస్ భవన్‌కు చేరుకున్న రాజీవ్ జ్యోతి



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** స్వర్గీయ రాజీవ్ గాంధీ పేరున రాజీవ్ సద్భావ్ యాత్ర నిరంతరం ప్రతి సంవత్సరం జరిగే కార్య క్రమం గురువారం నిజామాబాద్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా రాజీవ్ జ్యోతిని స్వీకరించి రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రాజీవ్ సద్భావన్ యాత్ర అన్ని జిల్లాలో విజయవంతం కావాలని ఆకాంక్షించారు.నిజామాబాద్ జిల్లా నుంచి జ్యోతి నిర్మల్‌జిల్లాకు వెళ్తుందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్య దర్శి . సిహెచ్ రాంభూపాల్, జీవీ.రామకృష్ణ , డిసిప్లినరీ యాక్షన్‌కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్,మొహమ్మద్ అసద్,ఉల్లెంగా నాగరాజు,మహమ్మద్ అజహర్, నాయకులు నగరఅధ్యక్షురాలు రేవతి, అపర్ణ, ఉష, మలైకలు యాత్రలో పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తి భావితరాలకు ఎంతో అవసరం

**చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి**
**అర్గుల్‌లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన**



**నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం లోని జక్రాన్ పల్లి మండలం అర్గుల్ గ్రామంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి ఆవిష్కరించారు. అలాగే గ్రామంలోని పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన లు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహం ఆవిష్కరణ అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ విగ్రహం పెట్టడం ఎంతో సంతోషం ఉందని, తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ కృషిని కొనియాడారు. మహనీయుల విగ్రహాలు ఏర్పాటు చేయడం వల్ల భావితరాలకు స్ఫూర్తినిస్తాయని అన్నారు. అర్గుల్ గ్రామంలో ఎంతోమంది మేధావులు ఉన్నారని, ఈ ప్రాంతం రాజకీయంగా ఎంతో ముందుందని అన్నారు. రజక సంఘ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయడం ఎంతో ఆనందంగా ఉందని, విగ్రహం ఏర్పాటుకు కృషిచేసిన రజక సంఘం వారికి అభినందనలు తెలిపారు. బీసీ రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం 42 శాతం ఇస్తుందని, కేంద్రం మాత్రం బీసీల పట్ల వ్యతిరేకంగా ఉందని అన్నారు. బీసీల కోసం సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ధర్నా చేయడం జరిగిందని గుర్తు చేశారు, అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కొరకు బిల్లు ఆమోదించామని, గవర్నర్ ఆమోదించిన తర్వాత కేంద్రానికి పంపితే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో బిల్లును ప్రవేశపెట్టి, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని కాంగ్రెస్ ప్రభుత్వం చెప్తే, కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. బిజెపి పార్టీ వారిని ప్రజలు నమ్మకూడదని, బిజెపి వాళ్లు ఎలక్షన్ల ముందు రాముడు పేరు చెప్పి ప్రచారం చేస్తూ ఓట్లు అడుగుతున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 18 నెలల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత కరెంట్ , సన్న బియ్యం, వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ప్రతి ఒక్క మహిళ కాంగ్రెస్ పార్టీ ఇటువంటి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందో తెలుసుకోవాలని అన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు ప్రాధాన్యత ఇస్తున్నామని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి అన్నారు. ప్రజా పాలనలో సీఎం రేవంత్ రెడ్డి రైతులను రాజు చేశారని, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో మేలు చేస్తుందని అన్నారు. రైతుల కోసం రైతు భరోసా, బోనస్, పంట రుణమాఫీ వంటి, సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు బోనస్ వేయడం జరిగిందని, నిరుపేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. అలాగే అర్గుల్ గ్రామంలో ఎస్సీ వాడకు 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు కోసం శంకుస్థాపన చేశారు. ప్రాథమిక సహకార సంఘం గోదాం నిర్మాణం కోసం 20 లక్షల నిధులు తో శంకుస్థాపన చేశామని రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి అన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య సెంటర్ భవనం నిర్మాణం కొరకు 20 లక్షల నిధులు మంజూరు చేసి శంకుస్థాపన చేయడం జరిగిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుండి ఇప్పటివరకు అర్గుల్ గ్రామానికి 1,06,75,000 నిధులను కేటాయించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో చాకలి ఐలమ్మ ముని మనుమరాలు శ్వేత ఐలమ్మ, సభ అధ్యక్షులు నిమ్మ గిరి విద్యా సాగర్, ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ గంగారెడ్డి, మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఐ సి బి ఎం ఎస్ చైర్మన్ సాయ రెడ్డి, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు గుపన్ పల్లి శంకర్, గ్రామ కమిటీ సభ్యుడు రజక సుదర్శన్, రజక సంఘ సభ్యులు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఆగస్టు 15, 2025 | సంపుటి - 21 | సంచిక 331 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## మైనర్ బాలికపై అత్యాచారం..

# హత్య కేసులో ఉరిశిక్ష

### నల్లగొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు

**నల్గొండ, నినాదం:**

6



నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసి, ఆపై హత్య చేసిన నిందుతుడికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు ఇచ్చింది. పోక్సో, హత్య కేసులో నిందుతుడికి ఉరిశిక్ష విధించింది. అంతేకాదు జరిమానాగా లక్షా పది వేల రూపాయలు కట్టాలని ఆదేశించింది. నిందుతుడికి ఉరిశిక్ష విధించిన నల్గొండ కోర్టుపై బాధిత కుటుంబసభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



## ఎన్నికల సంఘానికి

# గట్టి దెబ్బ

## తొలంగించిన 65లక్షల పేర్లను ప్రచురించండి

### ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

- ఆధారాలు ఉంటే అఫిడవిట్ ద్వారా తెలియజేయాలి
- రాహుల్ విమర్శలకు ఇసి మరోమారు ఘాటు జవాబు



*దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు-చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది.*

6

### మరణించిన 22లక్షల మంది వివరాలు వెల్లడించండి

- 19వ తేదీలోపు వివరాలివ్వాలి 22 నాటికి మాకు ఇవ్వండి
- బీహార్‌లో ఓట్ల తొలగింపు వ్యవహారంపై విచారణ
- ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశం

ఒక వ్యక్తి-ఒకే ఓటుకు సంబంధించిన నిబంధన తొలి ఎన్నికలు జరిగిన 1951-52 నాటి నుంచి అమల్లో ఉంది. ఏ ఎన్నికల్లోనైనా ఎవరైనా రెండుసార్లు ఓటు వేసినట్లు ఆధారాలు ఉంటే లిఖితపూర్వక అఫిడవిట్ ఎన్నికల సంఘానికి ఇవ్వండి. ఎటువంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లందర్నీ 'చోర్'గా పిలవడం సరికాదని ఎన్నికల సంఘం పేర్కొంది. ఇటువంటి చెడు పదబంధాలు ప్రచారం చేయడం కోట్లాది మంది ఓటర్లు, లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిపై దాడిగా ఇసి అభివర్ణించింది.




***ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ తగిలింది. బీహార్ ఓటర్ జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది పేర్లను ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాలని, వారి పేర్లను తొలగించడానికి గల కారణాలను కూడా అప్‌లోడ్ చేయాలని సూచించింది.***

**న్యూఢిల్లీ,ఆగస్ట్14(నినాదం):**

ప్రతి ఓటరు దానిని యాక్సెస్ చేయగలిగేలా ఈ జాబితాను ప్రచారం చేయాలని సుప్రీం సూచించింది. అయితే.. ఆ 65 లక్షల మంది వివరాలను ఈ నెల 19లోపు బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. ఈ నెల 22 నాటికి సంబంధిత నివేదికను తమముందు ఉంచాలని సూచించింది. మరో రెండు నెలల్లో ఎన్నికలు జరగనున్న బీహార్‌లో ఓటర్ జాబితాల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లను జస్టిస్ సూర్యకాంత్ విచారించారు. జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మందిలో 22 లక్షల మంది మరణించారని ఎన్నికల సంఘం కోర్టుకు తెలిపింది. 22 లక్షల మంది మరణించినట్లయితే, దానిని బూత్ స్థాయిలో ఎందుకు వెల్లడించలేదని, పౌరుల హక్కులు రాజకీయ పార్టీలపై ఆధారపడి ఉండాలని తాము కోరుకోవడం లేదని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు.

▸▸తరువాయి 6లో..





# వర్షాలపై

## అప్రమత్తంగా ఉండండి

- వచ్చే 24 గంటలు మరింత ముఖ్యం
- తక్షణ సహాయ చర్యలకు సిద్ధం కావాలి
- సహాయక చర్యలకు జిల్లాకు కోటి విడుదల
- ఉమ్మడి పది జిల్లాలకు ప్రత్యేక సీనియర్ అధికారులు
- సెలవుల్లో ఉన్న అధికారులు, సిబ్బంది వెంటనే విధుల్లో చేరాలి
- రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్,ఆగస్ట్14(నినాదం):**

వర్షాల వల్ల ఎలాంటి ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. తెలంగాణలో భారీ వర్షాలు, సహాయక చర్యలపై ఆయన కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమీక్షలో సీఎస్ రామకృష్ణారావు పాల్గొన్నారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సహాయక చర్యల కోసం ప్రతి జిల్లాకు రూ.కోటి విడుదల చేస్తున్నట్లు– తెలిపారు. సెలవులో ఉన్న అధికారులు, సిబ్బందిని వెనక్కి పిలిపించాలని కోరారు. వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్లకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. వచ్చే 3 రోజుల్లో భారీ వర్షాల దృష్ట్యా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితి గురించి కలెక్టర్లను మంత్రి పొంగులేటి అడిగి తెలుసుకున్నారు. లోతట్టు ప్రాంతాల్లో చేపట్టాల్సిన రక్షణ చర్యలపై ఆదేశాలు జారీ చేశారు. జీహెచ్‌ఎంసీలో మున్సిపల్, ట్రాఫిక్ విభాగాలు, మెట్రో వాటర్ బోర్డు సమన్వయంతో పని చేయాలన్నారు.

▸6లో..

# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

### రాయబరేలిలో రాజీనామాచేసి పోటీ చేసే దమ్ముందా

- అక్కడ దొంగ ఓట్లతోనే రాహుల్ గెలవగలిగాడు
- అఖిలేశ్, డిరపుల్, డైమండ్ హార్బర్, వయనాడ్‌లపై అనుమానాలు
- మీడియా సమావేశంలో రాహుల్ పై మండిపడ్డ ఎంపి రఘునందన్

6

**హైదరాబాద్, నినాదం:**

దేశానికి ప్రతిపక్ష నేతగా ఉన్న వ్యక్తికి వ్యవస్థల మీద నమ్మకం లేకపోవడం దురదృష్టకరమని మెదక్ బిజెపి ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. హైదరాబాద్‌లోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. బ్యాలెట్ పేపర్ కాదని ఆ నాటి రాజీవ్‌గాంధీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహించింది. రాయ్‌బరేలిలో రాహుల్ రాజీనామా చేయాలి. రాహుల్ రాజీనామా చేస్తే బ్యాలెట్ ద్వారా ఎన్నిక నిర్వహిస్తామని అన్నారు.



# పోలీసులకు డిగ్రీ కనీస విద్యార్హత

### డిగ్రీ పూర్తిచేయలేని వారికోసం అవకాశం

### ఓపెన్ వర్సిటీతో తెలంగాణ పోలీస్ శాఖ ఒప్పందం

**హైదరాబాద్,ఆగస్ట్14(నినాదం):**

డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ–, తెలంగాణ పోలీసుశాఖ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. దూరవిద్య విధానంలో కానిస్టేబుళ్లు డిగ్రీ చదివేందుకు వీలుగా యూనివర్సిటీ–, పోలీసు అధికారులు ఎంఓయూ చేసుకున్నారు. ఈ మేరకు ఒప్పంద పత్రాలను డీజీపీ జితేందర్, వర్సిటీ– ఉన్నతాధికారులు మార్చుకున్నారు. డిగ్రీ పూర్తికాని కానిస్టేబుళ్లు, ఏఎస్సైలకు దూరవిద్య విధానం అమలు చేయనున్నారు. కానిస్టేబుళ్లకు కోర్సు మెటీ–రియల్, స్టడీ సెంటర్ యాక్సెస్ ఇస్తామని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధికారులు తెలిపారు. దేశంలోనే తొలిసారిగా తెలంగాణా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో విధులు నిర్వహిస్తున్న వారందరికీ గ్రాడ్యుయేషన్ ఉండాలని నిర్ణయించామని డీజీపీ జితేందర్ తెలిపారు.

▸▸తరువాయి 6లో..

### రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే

# గొప్పది ఏదీ లేదు

### ఆగస్టు 15 ప్రతి భారతీయుడికి గర్వకారణం

- ఉగ్రవాదంపై పోరాటానికి ఆపరేషన్ సిందూర్ నిదర్శనం
- ఎలాంటి దాడినైనా ఎదుర్కొనేలా సాయుధదళాలు సిద్ధం
- స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్
- ద్రవ్యోల్బణం తగ్గుముఖం ..బలంగా ఆర్థిక వ్యవస్థ
- స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి ముర్ము



**న్యూఢిల్లీ,ఆగస్ట్14(నినాదం):**

స్వావలంబన దేశంగా అవతరించే దిశగా భారత్ దృఢమైన విశ్వాసంతో ముందుకు సాగుతోందని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టిందని, ఎగుమతులు పెరిగాయని, అన్ని కీలక సూచీలు దేశ ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చూపిస్తున్నాయని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకుని రాష్ట్రపతి ముర్ము జాతినుద్దేశించి ప్రసంగించారు.

▸▸తరువాయి 6లో..

# కాశ్మీర్‌లో క్లౌడ్ బస్ట్

## 46మంది మృత్యువాత..!

### భారీ వర్షంతో పలువురికి తీవ్ర గాయాలు

### సహాయక చర్యలకు దిగిన ఎన్‌డిఆర్‌ఎఫ్ దళాలు

### మాచైల్ మాతా యాత్ర మార్గంలో విషాదం

**శ్రీనగర్, నినాదం:**

జమ్మూకాశ్మీర్ కిష్టావర్ జిల్లా పద్దార్ సబ్ డివిజన్ పరిధిలోని చిషోటీ– గ్రామ పరిసర ప్రాంతంలో గురువారం జరిగిన క్లౌడ బస్ట్‌లో 46 మంది మృత్యువాత పడ్డారని సమాచారం. ఈ సంఖ్య మరింత పెరగవచ్చని అంటున్నారు. మేఘ విస్ఫోటనం కారణంగా సంభవించిన మెరుపు వరదలతో 46 మంది మరణించారు. 75 మంది తీవ్రంగా గాయపడ్డారు. మాచైల్ మాతా యాత్ర మార్గంలో ఈ గ్రామం ఉండడంతో మృతుల సంఖ్య మరింతగా పెరగవచ్చని

▸▸తరువాయి 6లో..





# పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

### దీంతో వ్యాపారం చేయాలని పాక్ తహతహ

### విదేశీ పెట్టుబడుల ఆకర్షణకుప్రత్యేక కార్యాచరణ

**ఇస్లామాబాద్, నినాదం:**

ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థికంగా దివాలా తీసింది. ఇటీవలి ఆపరేషన్ సిందూర్‌తో మరింతగా పతనం అయ్యింది. సింధూజలాల నిలిపివేతతో దిక్కుతోచకుండా ఉంది. కానీ రానున్న రోజుల్లో మాత్రం ఈ దేశం సూపర్ రిచ్ కానుందని పలు నివేదికలు చెబుతున్నాయి. ఎలాగంటే దాదాపు 3 ట్రిలియన్ నుంచి 5 ట్రిలియన్ విలువైన అరుదైన ఖనిజాలు ఈ దేశంలో దాగి ఉన్నాయని భావిస్తున్నారు. ఇప్పుడు ఈ ఖనిజ సంపదను తవ్వి ప్రపంచ దేశాలతో వ్యాపారం చేయడానికి పాకిస్తాన్ సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. అమెరికా, చైనా, సౌదీ అరేబియా, యూకే, టర్కీ, యూఏఈ

▸▸తరువాయి 6లో..



# ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్ గాంధీ

**మొదటిపేజీ తరువాయి**

సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ, కర్ణాటకలో కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు పనిచేసినట్టు–. బిహార్‌లో ఓడిపోతారు కాబట్టి ఈవీఎంలు పనిచేయడం లేదంటున్నారు. ఈవీఎంలను తెచ్చిందే రాజీవ్‌గాంధీ. రాహుల్‌గాంధీ గెలిచిన రాయ్‌బరేలిలో 2లక్షల ఓట్లు అనుమానంగా కనిపిస్తున్నాయి. అక్కడ దొంగ ఓట్లతో గెలిచారు..రాహుల్ ఎన్నికను రద్దు చేయాలని కోరబోతున్నామని అన్నారు. రాయబరేలి రాజీనామా చేసి బ్యాలెట్ పేపర్‌తో ఎన్నికకు సిద్ధమా? అని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. మొదట్లో బీజేపీ ఈవీఎంలను వ్యతిరేకించింది.. కానీ శాస్త్రీయ అధ్యయనం చేసిన తర్వాత ఈవీఎంలకి మద్దతు ఇచ్చామన్నారు. కాంగ్రెస్ గెలిస్తే ఈవీఎంలు కరెక్ట్.. ఓడితే రాంగ్ అంటున్నారు.. రాజీవ్ గాంధీ ఆలోచన ప్రోగ్రెస్, రాహుల్ గాంధీ ఆలోచన డిస్ట్రక్టివ్ అని విమర్శించారు. స్పెషల్ ఇంటె–న్సివ్ రివిజన్‌ను కాంగ్రెస్ వ్యతిరేకిస్తుందని.. బంగ్లాదేశ్ అక్రమ వలస దారులను గుర్తించి ఓటు తీసేస్తారనే భయపట్టుకుందన్నారు. రాహుల్ గాంధీ గెలిచిన రాయబరెలిలో 2 లక్షల ఓట్లపై అనుమానం ఉందని.. 71 వేల 977 ఫేక్ ఓటర్స్ ఉన్నారనన్నారు ఎంపీ రఘునందన్‌రావు. 92 వేల 447 మాస్ ఓటర్ నమోదు చేశారని... 54 వేల ఫేక్ బర్త్ డే సర్టిఫికేట్‌లు పెట్టారని ఆరోపించారు. బెంగాల్‌లో డైమండ్ హార్బర్ నియోజకవర్గంపై, యూపీలో అఖిలేష్ యాదవ్ సతీమణి డిరపుల్ యాదవ్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంపై మాకు అనుమానాలున్నాయని రఘునందన్ అన్నారు. ఓడిపోతే ఈవీఎంల మీద బురదజల్లి ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. రాజ్యాంగాన్ని, న్యాయవ్యవస్థలను కాంగ్రెస్ గౌరవించడం లేదు. ఆరోపణలు చేసే ముందు శాస్త్రీయంగా వ్యవస్థల మీద అధ్యయనం చేయాలని సూచించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బ్యాలెట్ పేపర్ ద్వారానే ఎన్నికలు నిర్వహించాలి. ఈవీఎంలను ట్యాంపరింగ్ చేస్తే కేసీఆర్ ఎట్లా ఓడిపోతారు. బంగ్లాదేశ్, భారత్ సరిహద్దు ప్రాంతాల్లో గోడ కట్టాలన్న ప్రతిపాదనను మమత బెనర్జీ తిరస్కరించారు. సరిహద్దు గోడ లేకపోవడం వల్లే బెంగాల్ ద్వారా చొరబాటు దారులు దేశంలోకి ప్రవేశిస్తున్నారు. కేటీఆర్‌కు ఎండదెబ్బ కొట్టి తిక్కతిక్కగా మాట్లాడుతున్నారు. కోర్టు తీర్పులు భాజపాకి ఎందుకు చెంప పెట్టు అవుతాయి. ఎమ్మెల్సీల రద్దుపై తుది తీర్పు ఉంది. తుది తీర్పు వచ్చాక చెంప దెబ్బ ఎవరికి తగులుతుందో చూద్దాం అని రఘునందన్‌రావు అన్నారు. తన నియోజకవర్గంలో కూడా రోహింగ్యలకి ఓటు ఇచ్చారన్నారు. ఫారిన్ ఆర్గనైజేషన్ లు ఏజెన్సీలు దేశ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నాయని.. ఫండిరగ్ చేస్తున్నాయన్నారు. దొంగ ఓట్లతో గెలిచారని కోర్టు చెబితే ఇందిరా గాంధీ ముఖం చూపించలేక కొంగు కప్పుకొని పోయిందని విమర్శించారు. తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు బ్యాలెట్ పేపర్‌తో నిర్వహించాలని సూచించారు.

## వర్షాలపై అప్రమత్తంగా ఉండండి

**మొదటిపేజీ తరువాయి**

మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ అధికారులు రెడ్ జోన్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపారు. నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, సూర్యాపేట, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేశారు. ఈ జిల్లాల్లో అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. మిగతా అన్ని జిల్లాల్లో భారీ వర్షం కురిసే అవకాశం ఉంది.. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారం.. హత్య కేసులో ఉరిశిక్ష

**మొదటిపేజీ తరువాయి**



తమ కూతురికి ఇన్నాళ్లకు న్యాయం జరిగిందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.2013లో మొహమిమ ముక్రమ్ అనే వ్యక్తి 12 ఏళ్ల మైనర్ బాలికపై అత్యాచారం చేశాడు. బాలిక ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారం చేశాడు. అనంతరం మైనర్ బాలికను హత్య చేశాడు. హత్య అనంతరం మృతదేహాన్ని నాలాలో పడేశాడు. మూడు రోజుల తర్వాత పోలీసులు బాలిక మృతదేహాన్ని గుర్తించారు. నిందితుడిపై నల్లగొండ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. 2015లో ఛార్జ్ షీట్ దాఖలు అయింది. గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరిగాయి. పోక్సో, హత్య నేరం కేసులో తాజాగా నల్గొండ పోక్సో కోర్టు సంచలన తీర్పు వెల్లడిరచింది. పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తీర్పు వెలువరించారు. మైనర్ బాలికపై అత్యాచారం చేయడంతో పాటు– హత్యకు పాల్పడిన కేసులో నిందితుడికి పోక్సో చట్టం కింద కోర్టు ఉరిశిక్ష విధించింది. 2013లో నిందితుడు మోహమ్మా ముకట్టము, 12 ఏళ్ల బాలిక నల్గొండలోని ఇంట్లో ఒంటరిగా ఉండటం చూసి అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం ఆమెను హత్య చేసి మృతదేహాన్ని కాలువలో పడేశాడు. దీనిపై వన్‌టౌన్ పోలీసులు నిందితుడిపై పోక్సో చట్టం, హత్యా నేరం కింద కేసు నమోదు చేశారు. ఈ ఘటనపై గత 10 ఏళ్లుగా జిల్లా కోర్టులో వాదనలు జరగగా, నేడు పోక్సో కోర్టు ఇన్‌ఛార్జి న్యాయమూర్తి రోజా రమణి తుదితీర్పు వెలువరించారు.

## పోలీస్‌లకు డిగ్రీ కనీస విద్యార్హత

అందులోభాగంగా గురువారం హైదరాబాద్‌లో తెలంగాణా పోలీస్, బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీల మధ్య ఒప్పందం జరిగింది. ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ మాట్లాడుతూ.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో 10వ తరగతి, ఇంటర్ చదివి గతంలో ఈ పోలీస్ శాఖలో చేరారని గుర్తు చేశారు. అయితే వారికి గ్రాడ్యుయేషన్ కల్పించాలని పోలీస్ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు. వాని గ్రాడ్యుయేషన్ చేయించాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చు కున్నామని వివరించారు. డిపార్ట్‌మెంట్‌లో దాదాపు కానిస్టేబుల్, హెడ్ కానిస్టేబుల్స్.. 30 వేల మంది గ్రాడ్యుయేషన్ పూర్తి చేయని వారు ఉన్నట్లు తాము గుర్తించామని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లలో పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో అందరూ గ్రాడ్యుయేషన్ చేసిన వారిగా ఉండాలని తమ సంకల్పమని ఈ సందర్భంగా డీజీపీ జితేందర్ స్పష్టం చేశారు. ఇక అంబేద్కర్ యూనివర్సిటీ– వీసీ గంటా చక్రపాణి మాట్లాడుతూ.. దేశంలోని అన్ని రాష్ట్రాల పోలీస్ శాఖలకంటే.. మనం అన్ని రకాలుగా ఉత్తమ స్థానంలో ఉన్నామన్నారు. డీజీపీ జితేంద్రకి వచ్చిన అలోచనే ఇప్పుడు కార్యరూపం దాల్చిందని పేర్కొన్నారు. పోలీస్ శాఖలో ప్రస్తుతం వివిధ విభాగాల్లో, పలు పోస్టుల్లో పని చేస్తున్న వారిలో కొందరికి డిగ్రీ అర్హత లేదని తెలిపారు. పలు కారణాలతో డిగ్రీ చేయకపోవడం లేదా డిగ్రీ మధ్యలోనే ఆపేసిన వాళ్లు సైతం ఉన్నారని వివరించారు. అలాంటి వారికి మా యూనివర్సిటీ– ద్వారా ఓపెన్ డిగ్రీ చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. అంతే కాకుండా.. వీళ్లకు అదనంగా పోలీసింగ్‌కి కావాల్సిన శిక్షణ సైతం అందిస్తామని తెలిపారు. ఒక వైపు విధులు నిర్వహిస్తూనే.. మరోవైపు చదువుకునే వెసులుబాటు– కల్పించనున్నామని తెలిపారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలోని ట్రైనింగ్ సెంటర్లను తాము ఈ అభ్యర్థుల కోసం వినియోగించుకోనున్నామని వీసీ ఘంటా చక్రపాణి చెప్పారు.

# ఎన్నికల సంఘానికి గట్టి దెబ్బ



**మొదటిపేజీ తరువాయి**

65 లక్షల మంది పేర్లను, వారిని తొలగించడానికి గల కారణాన్ని ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపరచాల ని సూచించారు. ఆ విషయాన్ని గరిష్ట సర్క్యులేషన్ ఉన్న స్థానిక భాషా వార్తాపత్రికల ద్వారా, దూరదర్శన్, ఇతర ఛానెళ్ల ద్వారా ప్రచారం కల్పించాలని సూచించింది. జిల్లా ఎన్నికల అధికారికి సోషల్ మీడియా హ్యాండిల్ ఉంటే, అక్కడ కూడా నోటీసును ప్రదర్శించాలని సుప్రీంకోర్టు పేర్కొంది. ఆ జాబితాలో పేరు ఉన్న వ్యక్తులు తమ పేరును ఎందుకు తొలగించకూడదో పేర్కొంటూ తమ ఆధారాలను జిరాక్స్ కాపీలతో సహా సమర్పించుకోవడానికి అవకాశాలు కల్పించాలని పేర్కొంది. ఓటర్ జాబితా నుంచి తొలగించిన పేర్లను అన్ని పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్, పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డుపై కూడా ప్రదర్శించాలని, తద్వారా ప్రజలు జాబితాను మాన్యువల్‌గా యాక్సెస్ చేసుకునే వీలుంటుందని తెలిపింది. బిహార్‌లో ఇటీవల నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో 65 లక్షల మంది పేర్లను తొలగించిన విషయం తెలిసిందే. అదే విధంగా.. ఓటర్ల జాబితాలో పేర్లు గల్లంతైనవారు ఆధార్ కార్డు సమర్పించవచ్చని తెలిపింది. బిహార్‌లో ఎస్ఐఆర్ పక్రియను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టులో గురువారం విచారణ కొనసాగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వాదనలు వినిపిస్తూ.. ఓటర్ల జాబితా సవరణ వంటి నిర్ణయాలు తీసుకునేందుకు ఈసీకి అధికారాలు ఉన్నాయి. రాజకీయ వాతావరణంలో పనిచేస్తున్న నేపథ్యంలో.. వివాదాస్పదం కాని నిర్ణయమంటూ ఏదీ లేదు. పార్టీల పోరు మధ్యలో చిక్కుకున్నాం. గెలిస్తే ఈవీఎంలు మంచివని, ఓడిపోతే చెడ్డవని ప్రచారం చేస్తున్నారని పేర్కొంది. ఓటర్ల జాబితాలో మరణించిన, వలసవెళ్లిన, ఇతర నియోజకవర్గాలకు తరలిన ఓటర్ల పేర్లను ఎందుకు వెల్లడిరచలేరని ఈసీని సర్వోన్నత న్యాయస్థానం ప్రశ్నించింది. ఆ పేర్లను ఎందుకు బహిర్గతం చేయకూడదని.. తద్వారా బాధితులు 30 రోజుల్లోపు పరిష్కార చర్యలు తీసుకోవచ్చు కదా అని తెలిపింది. పౌరుల హక్కులు రాజకీయ నేతలపై ఆధారపడి ఉండకూడదని భావిస్తున్నట్లు చెప్పింది. అయితే.. తొలగించిన వ్యక్తుల జాబితాను పార్టీలకు ఇచ్చినట్లు– ఈసీ వెల్లడిరచింది. జిల్లా స్థాయిలో ఈ వివరాలను పంచుకునేందుకు సిద్ధమని తెలిపింది. ఈ క్రమంలోనే ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించిన 65 లక్షల మంది ఓటర్ల వివరాలను ఆగస్టు 19 నాటికి బహిర్గతం చేయాలని ఎన్నికల సంఘానికి సుప్రీం కోర్టు ఆదేశించింది. తొలగింపునకు కారణాలు సహా ప్రచురించి.. జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని తెలిపింది.

## ఓట్ చోరీ పదంతో ప్రజలను అవమానించొద్దు

దేశంలో అనేక చోట్ల ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సహా విపక్ష పార్టీలు చేస్తున్న ప్రచారంపై కేంద్ర ఎన్నికల సంఘం మరోసారి తీవ్రంగా స్పందించింది. ఈ క్రమంలో 'ఓటు– చోరీ' అనే పదాన్ని పదే పదే వినియోగించడాన్ని తప్పుపట్టిన ఈసీ.. తప్పుడు కథనాలకు కారణమయ్యే 'అసభ్యకర పదాలు' ప్రచారం చేసే బదులు ఆధారాలు చూపించాలని పేర్కొంది. ఓటర్ల జాబితాలో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ.. కర్ణాటకలోని ఒక్క మహాదేవపుర నియోజకవర్గంలోనే లక్ష ఓట్లు– చోరీకి గురయ్యాయని ఇటీవల ఆరోపించారు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ పరిధిలో ఉన్న ఈ అసెంబ్లీ స్థానంలో ఓడిపోవడం వల్లే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి అక్కడ ఓటమి పాలయ్యారని అన్నారు. వీటిపై స్పందించిన ఎన్నికల సంఘం.. ఆరోపణలకు లిఖిత పూర్వంగా డిక్లరేషన్ ఇవ్వాలని కోరిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఓటరు జాబితాల్లో తప్పిదాలకు సంబంధించి వివిధ అంశాలను లేవనెత్తుతూ ఎన్నికల సంఘం పనితీరుపై కాంగ్రెస్ నేత విమర్శలు గుప్పిస్తూనే ఉన్నారు. రాహుల్ ఆరోపణలను బిజెపి కూడా ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. తాజాగా సోనియా పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో పేరు చోటు చేసుకోవడాన్ని బిజెపి బయటపెట్టింది. ఓటమి పాలైన ప్రతిపక్షం నిరాశ నిస్పృహలతో చేసే విమర్శలుగా బిజెపి ఈ ఆరోపణలను కొట్టిపారేసింది.




ప్రజల తీర్పును కాంగ్రెస్ అవమానిస్తోందని రవిశంకర్ ప్రసాద్, దేవేంద్ర ఫడ్నవీస్ వంటి వారు ఆరోపించారు. అయినా బహుళ ప్రతిపక్ష పార్టీలు, పౌరసమాజం, స్వతంత్ర దర్యాప్తు సంస్థలనుంచి ఆందోళనలు పెరుగుతూనే ఉన్నాయి. మొదట ఇసిఐ యంత్రాలతో చదువగలిగే ఓటర్ల జాబితాలను విడుదల చేయాలి. స్వతంత్ర పరిశీలనకు సిసిటివి ఫుజీలను భద్రపరచడం, పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఓటర్ల నమ్మకాన్ని పెంచేందుకు ట్యాంపర్ ప్రూఫ్ రికార్డులను అందించడం వంటి డిమాండ్లను ప్రతిపక్షాలు చేస్తున్నాయి. తటస్థ ఏజెన్సీల ద్వారా ఓటర్ల జాబితా థర్డ్ పార్టీ ఆడిట్‌లో లోపాలు గుర్తించి సరిదిద్దాలని కూడా అంటోంది. 1951 నాటి ప్రజా ప్రాతినిధ్యం చట్టానికి చట్టపరమైన సంస్కరణలు కావాలని కోరుతోంది. ఎన్నికల మోసానికి కఠిన శిక్షలు విధించాలి.

## రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదు

**మొదటిపేజీ తరువాయి**



అలాగే దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దేశ ప్రజలను ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ.. ఆగస్టు 15 కేవలం స్వేచ్ఛా పండుగ మాత్రమే కాదని, ప్రతి భారతీయుడికి గర్వకారణమని అన్నారు. మన రాజ్యాంగం, ప్రజాస్వామ్యం కంటే గొప్పది ఏదీ లేదని అన్నారు. ప్రజాస్వామ్య మార్గంలో సవాళ్లు ఎదురైనప్పటికీ భారతదేశం విజయం సాధించిందన్నారు. స్వాతంత్య సమరయోధుల త్యాగాల వల్లే 78 సంవత్సరాల క్రితం దేశానికి స్వేచ్ఛ వచ్చిందని అన్నారు. రాష్ట్రపతి ముర్ము ఇటీవల జరిగిన ఆపరేషన్ సింధూర్ గురించి తన ప్రసంగంలో ప్రస్తావించారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటానికి ఉదాహరణగా ఆపరేషన్ సింధూర్ చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. పహల్గాం దాడికి భారతదేశం తీసుకున్న నిర్ణయాత్మక, దృఢమైన ప్రతిస్పందన ఇదని, దీనితో మన సాయుధ దళాలు దేశాన్ని రక్షించడానికి ఏ పరిస్థితిని అయినా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని నిరూపించిందన్నారు. పహల్గాంలో అమాయక పౌరులపై జరిగిన ఉగ్రదాడిని అమానుషమైన, పిరికిపంద చర్యగా పేర్కొన్నారు. ఉగ్రవాదంపై మానవాళి పోరాటంలో 'ఆపరేషన్ సిందూర్ ఒక ఉదాహరణగా చరిత్రలో నిలిచిపోతుందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడిని దేశమంతా ముక్తకంఠంతో ఖండిరచింది. మనల్ని విభజించాలనుకునే వారికి దీటైన జవాబు ఇచ్చింది. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా ఉగ్రమూకలకు గుణపాఠం నేర్పింది. దేశాన్ని కాపాడే విషయంలో మన సాయుధ బలగాలు ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉన్నాయని ఈ ఆపరేషన్ చాటి చెప్పింది. రక్షణ రంగంలో 'ఆత్మనిర్భర్ భారత్' కార్యక్రమం విజయానికి నిదర్శనంగా నిలిచింది. సుపరిపాలన, అవినీతిని సహించని విధానాలతో భవిష్యత్తు వైపు దేశం పయనిస్తోంది. గత ఆర్థిక సంవత్సరంలో 6.5 శాతం జీడీపీ వృద్ధి రేటుతో.. ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థల్లో భారత్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది. కశ్మీర్ లోయలో రైలు మార్గంతో స్థానికంగా వాణిజ్యం, పర్యాటకం మరింత మెరుగుపడతాయని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత, ప్రతి వయోజన పౌరుడికి ఓటు– హక్కు ప్రసాదించిన ప్రజాస్వామ్య మార్గాన్ని మనం స్వీకరించా మని గుర్తు చేశారు. దీని ద్వారా మన విధిని నిర్ణయించుకునే హక్కును మనమే ఇచ్చుకున్నామని అన్నారు. సవాళ్లు ఉన్నప్పటికీ, భారత ప్రజలు ప్రజాస్వామ్యాన్ని విజయవంతంగా స్వీకరించారని, మనకు రాజ్యాంగం, ప్రజాస్వామ్యం అన్నింటికంటే ముఖ్యమైనవి అన్నారు.ఆగస్టు 15 దేశ ప్రజల సమిష్టి జ్ఞాపకాలలో నిలిచిపోయే చారిత్రాత్మక తేదీ అని ఆమె పేర్కొన్నారు. సుదీర్ఘ వలస పాలనలో భారతీయులు తరతరాలుగా స్వేచ్ఛ గురించి కలలు కన్నారని అన్నారు. దేశంలోని ప్రతి మూల నుంచి ప్రజలందరూ విదేశీ పాలన సంకెళ్లను తెంచుకోవాలని శాంతియుత మార్గంలో పోరాడారని తెలిపారు. వారి పోరాటం అచంచల మైన ఆశావాదంతో నిండి ఉంది. ఇది స్వాతంత్ర్య తర్వాత కూడా మన అభివృద్ధిని నడిపించిందని అన్నారు. రేపు మనం త్రివర్ణ పతాకానికి వందనం చేస్తున్నప్పుడు 78 సంవత్సరాల క్రితం ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్య్ర తెచ్చిన త్యాగధనులందరికీ కూడా నివాళులు అర్పిస్తామని అన్నారు. శుభాంశు శుక్లా అంతరిక్ష ప్రయాణం.. ఒక తరాన్ని గొప్ప కలలు కనేలా ప్రేరేపించింది. అదేవిధంగా దేశ మానవసహిత అంతరిక్ష కార్యక్రమం 'గగన్‌యాన్'కు ఇది చాలా ఉపయోగకరంగా ఉంటు–ంది. మరోవైపు.. నూతన ఆత్మవిశ్వాసంతో మన యువత క్రీడల్లో తమదైన ముద్ర వేస్తున్నారు. ముఖ్యంగా చదరంగంలో మునుపెన్నడూ లేని విధంగా భారత్ ఆధిపత్యం చెలాయిస్తోంది. 'జాతీయ విద్యా విధానం– 2020' విస్తృత మార్పులు తీసుకొచ్చింది. దేశంలో ఆదాయ అసమానతలు తగ్గుతున్నాయి. ప్రాంతీయ అసమానతలు కూడా కనుమరుగవుతున్నాయి. సామాజిక సంక్షేమంతో కూడిన సమగ్ర ఆర్థిక వృద్ధి.. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే దిశగా భారత్‌ను ముందుకు నడుపుతోందని తెలిపారు. స్వాతంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని.. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేసిన ప్రసంగం ఆలోచనాత్మకంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. దేశ సమష్టి పురోగతిని, రాబోయే అవకాశాలను ప్రధానంగా ప్రస్తావించారని తెలిపారు. దేశ స్వాతంత్యం`ర కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేశారన్నారు. అదేవిధంగా.. దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు భాగస్వామికావాలని రాష్ట్రపతి పిలుపునిచ్చారని ప్రధాని 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## పాకిస్తాన్‌లో అపారమైన ఖనిజ సంపద

**మొదటిపేజీ తరువాయి**

లాంటి దేశాలు ఈ అవకాశం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. పాకిస్తాన్‌లో బొగ్గు, రాగి, బంగారం, ఇనుము, క్రోమైట్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇంకా చెప్పాలంటే, ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఉప్పు గనులు, ఐదో అతిపెద్ద రాగి, బంగారం గనులు ఇక్కడే ఉన్నాయంటా. ఈ ఖనిజాలు బలూచిస్తాన్ భూభాగం నుంచి ఉత్తరాన ఉన్న పర్వత ప్రాంతాలు, పంజాబ్ సారవంతమైన భూములు, సింధ్ భూముల వరకు అన్ని ప్రాంతాల్లో దొరుకుతాయని చెబుతున్నారు. ఇంత సంపద ఉన్నా కూడా ఇప్పటివరకు ఈ గనులను సరిగ్గా వినియోగించలేదు. కానీ, ఇప్పుడు ఈ విషయంలో పెద్ద మార్పు రాబోతోంది. అంతర్జాతీయ పెట్టుబడులను సులభతరం చేయడానికి, ఈ గనుల నిర్వహణను ప్రాంతీయ అధికారం నుంచి కేంద్ర అధికారానికి మార్చాలని పాకిస్తాన్ ప్రభుత్వం భావిస్తోంది. దీనికోసం రాజ్యాంగ సవరణ అవసరం. దానికి సంబంధించిన చట్టం ఇప్పుడు సమీక్షలో ఉంది. ఈ మార్పు వస్తే, విదేశీ కంపెనీలకు బిడ్డింగ్, రెగ్యులేటరీ అనుమతులు, సెక్యూరిటీ క్లియరెన్స్‌లు సులభంగా జరుగుతాయి. అంటే పెట్టుబడులు వేగంగా రానున్నాయని అంచనా వేస్తున్నారు. నివేదికల ప్రకారం రాబోయే ఆరు నుంచి ఎనిమిది నెలల్లో విదేశీ కంపెనీలతో ఒప్పందాలు ఖరారు కానున్నాయి. గిల్గిట్–బల్టిస్తాన్ ప్రాంతంలో ఖనిజాల తవ్వకం హక్కులు పొందే అవకాశం కోసం చైనా ఎదురు చూస్తోంది. చైనా ఇప్పటికే పాకిస్తాన్‌లో అనేక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. ఉత్తర బెలూచిస్తాన్, దక్షిణ ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో మైనింగ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసే హక్కులు పొందవచ్చని అమెరికా భావిస్తోంది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కూడా పాకిస్తాన్ ఖనిజ, ఇంధన రంగాలపై ఆసక్తి చూపారని తెలుస్తోంది. రేకో డిక్ రాగి–బంగారం గనులపై సౌదీ అరేబియా దృష్టి సారించింది. ఈ గనులు ప్రపంచంలోనే అత్యుత్తమ రాగి, బంగారం నిక్షేపాలలో ఒకటిగా పరిగణించ బడతాయి. సౌదీతో చర్చలు దాదాపు చివరి దశలో ఉన్నాయని అంటున్నారు. పాకిస్తాన్ ఇప్పుడు అమెరికా, యూకే, చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ లాంటి దేశాల నుంచి వచ్చే పెట్టుబడిదారులతో డీల్స్ కుదుర్చుకుంటోంది. వీటి కోసం ప్రభుత్వం ఒక సులభమైన వన్–స్టాప్ సొల్యూషన్ సిస్టమ్‌ను తీసుకొస్తోంది. తద్వారా పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు, సౌకర్యాలు ఒకే చోట దొరుకుతాయి. ఈ ఖనిజ సంపద పాకిస్థాన్ దేశ ఆర్థిక వ్యవస్థను మార్చగల సామర్థం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ గనులు సరిగ్గా వినియోగించబడితే ఉద్యోగాలు, ఆదాయం, ఆర్థిక అభివృద్ధి వంటి అనేక ప్రయోజనాలు లభిస్తాయి. అప్పుడు ఏకంగా పాక్ గతి మారుతుందని, ఆర్థికంగా బలపడుతుందని అంచనా వేస్తున్నారు.

## కాశ్మీర్‌లో క్లౌడ్ బస్ట్

**మొదటిపేజీ తరువాయి**

ప్రభుత్వ అధికారులు భావిస్తున్నారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న జిల్లా యంత్రాంగం ఆ ప్రాంతానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టింది. ఇక క్షతగాత్రులను మెరుగైన వైద్య చికిత్స కోసం జిల్లా ప్రభుత్వాసుపత్రికి జిల్లా యంత్రాంగం తరలించింది. మరో 167 మందిని సహాయక బృందాలు రక్షించాయి. మేఘ విస్ఫోటనం అనంతరం చోటు– చేసుకున్న పరిణామాలపై గవర్నర్, సీఎంలతో కేంద్ర మంత్రి అమిత్ షా ఫోన్ చేసి మాట్లాడారు. అలాగే ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, భద్రతా దళాలు, పోలీసులు సంయుక్తంగా ఈ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ వెల్లడిరచారు. అయితే ఈ వర్షాల కారణంగా మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కిష్టావర్ డిప్యూటీ– కమిషనర్ పంకజ్ కుమార్ శర్మ సహాయక చర్యలను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. ఈ ఘటనపై జమ్మూకాశ్మీర్ గవర్నర్ మనోజ్ సిన్హా స్పందించారు. భారీ వరద కారణంగా ప్రజలు మరణించడంపై ఆయన దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటు–ంబాలకు సానుభూతి తెలిపారు. అలాగే సహాయక చర్యలు తీసుకోవాలంటూ పౌర, పోలీస్, ఆర్మీ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ అధికారులకు గవర్నర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇంకోవైపు దేశ రాజధాని ఢల్లీ, హిమాచల్‌ప్రదేశ్‌లో ఎడతెరపి లేని భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ రోజు అంటే గురువారం ఢల్లీ, పరిసర ప్రాంతాల్లో మరింతగా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడిరచింది. ఇక హిమాచల్ ప్రదేశ్ అంతటా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రాష్ట్రంలో మౌలిక సదుపాయాలు తీవ్రంగా దెబ్బ తిన్నాయి. రాష్ట్రంలో రుతుపవనాలు ప్రవేశించిన నాటి నుంచి ఇప్పటివరకూ 241మంది మరణించారని ఆ రాష్ట్ర ప్రభుత్వం వెల్లడిరచింది. వారంతా.. వర్షాధార విపత్తులతోనే మరణించారని వివరించింది.

## రేణుకాస్వామి హత్య కేసులో దర్శన్ బెయిల్ రద్దు

**సుప్రీం తీర్పుతో దర్శన్, పవిత్ర గౌడ్‌ల అరెస్ట్**

**హైకోర్టు బెయిల్ తీర్పును కొట్టేసిన సుప్రీం**

**ఇలాంటి కేసుల్లో బెయిల్ సరికాదన్న ధర్మాసనం**

**న్యూఢిల్లీ, నినాదం:**

రేణుకాస్వామి (33) హత్య కేసులో నిందితులైన నటుడు దర్శన్ నటి పవిత్రా గౌడ్‌కు సుప్రీంకోర్టులో గట్టి షాక్ తగిలింది. ఈ కేసులో నిందితుల బెయిల్ రద్దు చేస్తూ తీర్పు వెల్లడిరచింది. దీంతో అప్రమత్తమైన బెంగళూరు పోలీసులు తీర్పు వెలువడిన గంటల వ్యవధిలోనే వీరిద్దరినీ అరెస్టు చేశారు. తొలుత పవిత్రా గౌడను ఆమె ఇంట్లోనే కస్టడీలోకి తీసుకోగా.. ఆ తర్వాత దర్శన్‌ను అరెస్టు చేశారు. దర్శన్ బెంగళూరులోని సకెరెహళ్లిలోని తన భార్య ఇంటికి వెళ్లి మీడియా నుంచి తప్పించుకొనేందుకు ఎగ్జిట్ గేట్ ద్వారా లోపలికి ప్రవేశించాడని, తన భార్య, కొడుకును కలిసిన అనంతరం పోలీసులు అరెస్టు చేసినట్టు సమాచారం. చిత్రదుర్గ నివాసి రేణుకాస్వామి హత్య కేసులో నటి పవిత్ర గౌడ, ప్రముఖ నటుడు దర్శన్ ప్రధాన నిందితులుగా ఉన్న విషయం తెలిసిందే. ఈ కేసులో గతేడాది డిసెంబర్‌లో కర్ణాటక హైకోర్టు వీరికి బెయిల్ మంజూరు చేయగా.. దీన్ని రద్దుచేయాలని కోరుతూ కర్ణాటక పోలీసులు గతంలో దాఖలు చేసిన పిటిషన్‌పై విచారించిన సర్వోన్నత న్యాయస్థానం తాజాగా ఉత్తర్వులు ఇచ్చింది. నిందితులను కస్టడీలోకి తీసుకొని త్వరగా విచారణ చేపట్టాలని సర్వోన్నత న్యాయస్థానం అధికారులను ఆదేశించింది. కర్ణాటకలో దర్శన్ అభిమాని రేణుకాస్వామి హత్య కేసు సంచలనంగా మారిన విషయం తెలిసిందే. పవిత్రకు అసభ్య సందేశం పంపాడన్న కారణంతో అతడిని చిత్రహింసలకు గురిచేసి హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో దర్శన్, ఆయన స్నేహితురాలు పవిత్ర గౌడ సహా 15 మందిని అరెస్టు చేశారు. రేణుకాస్వామిపై అత్యంత పాశవికంగా దాడి చేసినట్టు– విచారణలో తేలింది. అతడికి కరెంట్ షాక్ కూడా పెట్టినట్లు పోస్టుమార్టం నివేదికలో వెల్లడైంది. దర్శన్ తన అభిమాని రేణుకా స్వామి హత్య కేసులో జైలు పాలైన విషయం తెలిసిందే. కర్ణాటక హైకోర్టు ఉత్తర్వులో చాలా లోపాలు ఉన్నాయని పేర్కొంటూ జస్టిస్ జెబీ పార్దివాలా, ఆర్ మహదేవన్‌లతో కూడిన ధర్మాసనం దానిని రద్దు చేసింది. 2024లో బెంగళూరులో అరెస్టు చేసినప్పుడు ఈ హత్య కేసులో నటుడు నిందితుడిగా ఉన్నాడు. పవిత్ర గౌడతో సహా చాలా మంది ఈ కేసులో నిందితులుగా ఉన్నారు. బెయిల్ మంజూరు, బెయిల్ రద్దుతో సహా ప్రతి అంశాన్ని మేము పరిగణనలోకి తీసుకున్నాము. హైకోర్టు ఉత్తర్వులో తీవ్రమైన లోపభూయిష్టత ఉందని స్పష్టంగా తెలుస్తుంది ఇది యాంత్రిక పక్రియను ప్రతిబింబిస్తుంది. అంతేకాకుండా, హైకోర్టు విచారణకు ముందు దశలో మాత్రమే విచారణ నిర్వహించిందని బెంచ్ పేర్కొంది. దర్శన్‌ను నిర్దోషిగా విడుదల చేయడానికి సరైన కారణం లేదు. హైకోర్టు ఉత్తర్వు ఏకపక్షంగా కనిపిస్తోంది. సాక్షుల వాంగ్మూలాలను హైకోర్టు పరిశీలించింది, ఇది ట్రయల్ కోర్టు పని. ఇంత తీవ్రమైన కేసులో, సమస్యలపై పూర్తి దర్యాప్తు లేకుండా బెయిల్ మంజూరు చేయడం తప్పు, అన్యాయమని వెల్లడిరచింది. బలమైన ఆరోపణలు, ఫోరెన్సిక్ ఆధారాలు బెయిల్ రద్దుకు మద్దతు ఇస్తున్నాయి. పిటిషనర్ బెయిల్ రద్దు చేయబడిరదని ధర్మాసనం పేర్కొంది. దర్శన్, సహ నిందితులకు బెయిల్ మంజూరు చేస్తూ రాష్ట్ర హైకోర్టు డిసెంబర్ 13, 2024న ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ కర్ణాటక ప్రభుత్వం దాఖలు చేసిన అప్పీలుపై ఈ తీర్పు వెలువడిరది. రేణుకా స్వామి హత్య కేసులో జూన్ 11, 2024న అరెస్టు అయ్యారు. ఆయన దాదాపు 7 నెలలు జైలులో ఉన్నారు. తరువాత, డిసెంబర్ 13, 2024న, కర్ణాటక హైకోర్టు ఆయనకు వైద్య కారణాలతో బెయిల్ మంజూరు చేసింది.



## క్లౌడ్ బరస్ట్ ప్రమాదంతో ఎట్‌హోమ్ రద్దు

**సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిలిపివేత**

**సిఎం ఓమర్ అబ్దుల్లా ప్రకటన**

**శ్రీనగర్, నినాదం:**

కిశ్త్‌వాడ్‌లో క్లౌడ్ బరస్ట్ వల్ల చోటు–చేసుకున్న విషాదంతో జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక నిర్ణయం తీసుకున్నారు. శుక్రవారం సాయంత్రం జరగాల్సిన 'ఎట్ హోం' టీ– పార్టీని రద్దు చేసుకున్నట్లు తెలిపారు. స్వాతంత్య దినోత్సవం సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిలిపివేయాలని నిర్ణయించినట్లు– తెలిపారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. ప్రసంగం, మార్చ్ ఫాస్ట్ వంటి అధికారిక కార్యక్రమాలు మాత్రమే జరుగుతాయని తెలిపారు. శ్రీనగర్‌లోని బక్షి స్టేడియంలో జరిగే మార్చ్‌ఫాస్ట్‌లో ఒమర్ అబ్దుల్లా గౌరవ వందనం స్వీకరించనున్నారు. ఈ ఘటనపై కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడినట్లు– సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న తాజా పరిస్థితులను ఆయనకు వివరించానన్నారు.

# భూ సేకరణ వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) : కరీంనగర్ జిల్లా మీదుగా వెళుతున్న జాతీయ రహదారి 563 నిర్మాణం కోసం భూ సేకరణ వేగవంతం చేయా లని, సేకరించడంలో ఎదురవుతున్న సమస్యలను త్వరితగతిన పరిష్కరం చాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భారత జాతీయ రహదారి సంస్థ ప్రాజెక్ట్ సంచాలకులు దుర్గాప్రసాద్, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, రెవెన్యూ డివిజనల్ అధికారులు మహేశ్వర్, రమేష్ బాబులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి భూసేకరణ సమస్యలపై సమావేశం నిర్వహించారు. భూసే కరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న అంశాలను గురించి చర్చించారు. ఇదివరకే పరిహారం చెల్లింపు పూర్తయిన భూమిని త్వరగా స్వాధీనం చేసుకోవాలని ఆదేశించారు. సేకరణ విషయంలో అభ్యంతరాలు ఉన్న వారితో మాట్లాడి సేకరణకు సహకరించేలా చూడాలని అన్నారు. భూసేక రణలో ఉన్న సమస్యలన్నింటిని త్వరితగతిన పరిష్కరించి జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూమిని భారత జాతీయ రహదారి సంస్థకు స్వాధీనం చేయాలని సూచించారు. ఇందుకు అధికారులకు పలు సూచనలు చేశారు.





## అంజనీ ఫుడ్స్ లిమిటెడ్

anjani foods

CIN: L65910AP1983PLC004005

రిజిస్టర్డ్ ఆఫీస్: డా॥ బి.వి. రాజు మార్గ్, విష్ణుపూర్, దుర్గాపూర్, గరగపర్రు రోడ్, భీమవరం-534202, ప.గో. జిల్లా, ఆంధ్రప్రదేశ్.
వెబ్‌సైట్: www.anjanifoods.in, ఫోన్ నెం. 040-40334848, ఇ-మెయిల్ ఐడి: cs@freshchoice.in

**సవరణ**

"జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్‌కాని స్వతంత్ర మరియు ఏకీకృత ఆర్థిక ఫలితాల సారాంశము" గురించి ఈ వార్తాపత్రికలలో 13 ఆగస్టు, 2025న ప్రచురించబడిన మా ప్రకటనను రెఫర్ చేస్తూ, ఏకీకృ ఫలితాలలో క్ర.సం. 6లో చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంకు సంబంధించి 30-06-25తో ముగిసిన త్రైమాసికములోని సంఖ్యను 58.98కి బదులుగా 558.98 గా చదువుకొనవలెను.

సం/-
కలిదిండి ఆదిత్య విస్సం
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 06791393

తేది: 14.08.2025
ప్రదేశం: హైదరాబాద్

## ఇన్ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్

INFRONICS SYSTEMS — Delivering Excellence

CIN: L72200TG2000PLC033629
రిజిస్టర్డ్ ఆఫీస్: ప్లాట్ నెం. 30, 31, గ్రీన్ టవర్స్, వెస్ట్ వింగ్, మొదటి అంతస్తు, నానక్‌రామ్‌గూడ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి, హైదరాబాద్-500032, ఫోన్: +91-7207919111.
ఇ-మెయిల్: info@infronics.com, Web: www.infronics.com

**30 జూన్, 2025తో ముగిసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల సారాంశము** (రూ. లక్షలలో)

| క్ర. సం. | వివరములు | స్వతంత్ర: త్రైమాసికపు ముగింపు 30-06-2025 ఆడిట్‌కాని | త్రైమాసికపు ముగింపు 31-03-2025 ఆడిట్అయినవి | త్రైమాసికపు ముగింపు 30-06-2024 ఆడిట్‌కాని | సంవత్సరపు ముగింపు 31-03-2025 ఆడిట్అయినవి |
|---|---|---|---|---|---|
| 1. | ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 00.00 | 64.65 | 79.06 | 228.58 |
| 2. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) (పన్ను పూర్వము, మినహాయించిన మరియు/ లేదా అసాధారణ ఐటమ్స్) | (17.07) | 58.03 | 60.88 | 156.76 |
| 3. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్నుకు పూర్వము (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (17.07) | 58.03 | 60.88 | 156.76 |
| 4. | ప్రస్తుత కాలానికి నికర లాభం/(నష్టం) పన్ను తర్వాత (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటమ్స్ తర్వాత) | (17.03) | 41.06 | 43.93 | 112.38 |
| 5. | ప్రస్తుత కాలానికి మొత్తం సమగ్ర ఆదాయం (ప్రస్తుత కాలానికి లాభం/(నష్టం) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత) కలిగిఉంటాయి) | (17.03) | 41.06 | 43.93 | 112.38 |
| 6. | ఈక్విటీ వాటా మూలధనం | 792.65 | 792.65 | 792.65 | 792.65 |
| 7. | రిజర్వులు (రీవ్యాల్యేషన్ రిజర్వు మినహా) గత సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్లో చూపిన విధంగా | | | | (457.95) |
| 8. | ఒక షేర్‌కు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) (ఆపరేషన్లు కొనసాగుతున్నవి మరియు నిలిపివేయబడినవాటికొరకు) | | | | |
| | 1. బేసిక్ | (0.21) | 0.52 | 0.55 | 1.42 |
| | 2. డైల్యూటెడ్ | (0.21) | 0.52 | 0.55 | 1.42 |

**గమనికలు:**

1. SEBI (LODR) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 మరియు కంపెనీల చట్టం, 2013లోని షెడ్యూల్ III ప్రకారం, పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలను కంపెనీ తయారు చేసి, ఆడిట్ కమిటీ సమీక్షించి, ఆ తర్వాత 14 ఆగస్టు, 2025న జరిగిన వారి సమావేశంలో కంపెనీ డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించడమైనది. జూన్ 2025 తో ముగిసిన త్రైమాసికానికి చట్టబద్ధమైన ఆడిటర్లు పరిమిత సమీక్షను నిర్వహించారు.
2. వీటిని కంపెనీల (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) నియమాలు, 2015 (సవరించబడిన) తో చదవబడు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 క్రింద సూచించబడిన Ind AS లో ఉన్న గుర్తింపు మరియు సూత్రాలకు అనుగుణంగా ఆర్థిక ఫలితాలు తయారు చేయబడ్డాయి.
3. కంపెనీ ప్రథమికంగా "IT సాఫ్ట్వేర్ ఉత్పత్తుల" వ్యాపారం నిర్వహించుచున్నది మరియు ఇతర కార్యకలాపాలన్నియు దీనికి అనుబంధగా ఉన్నవి అందువలన Ind AS 108 – "ఆపరేటింగ్ సెగ్మెంట్స్" ప్రకారం నివేదించదగిన ఇతర విభాగాలు లేవు.
4. మార్చి 31, 2025తో ముగిసిన త్రైమాసికపు సంబంధించిన గణాంకాలు అనేవి గత ఆర్థిక సంవత్సరం ఆడిట్ చేయబడిన గణాంకాలు మరియు సంబంధిత గత ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికపు చివరి వరకు ప్రచురించబడిన సంత్సరం నుండి నేటి వరకు ఉన్న గణాంకాల మధ్య బ్యాలెన్సింగ్ గణాంకాలు. అంతేకాకుండా, సంబంధిత మునుపటి ఆర్థిక సంవత్సరం మూడవ త్రైమాసికం చివరి వరకు ఉన్న గణాంకాలను సమీక్షించడమే కాకుండా ఆడిట్‌కు లోబడి లేవు.
5. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వివిధ బ్యాంకులకు SMS సేవలను అందించడం కోసం BSNLతో కస్టమర్ ఒప్పందాలు పూర్తిగా ముగిశాయి. ఈ ఒప్పందాలను తరువాత పునరుద్ధరించలేదు మరియు దీని కారణంగా, కంపెనీ ప్రస్తుతం ఎటువంటి క్రియాశీల వ్యాపారాన్ని చేపట్టడం లేదు. అయితే, కంపెనీ వద్ద 30 జూన్, 2025 నాటికి అన్ని అప్పులను మరియు రాబోయే పన్నెండు నెలల్లో తలెత్తే అప్పులను పరిష్కరించడానికి తగినంత కంపెనీ వద్ద నగదు నిల్వలు ఉన్నాయి. మేనేజ్‌మెంట్ సాంకేతిక ఉత్పత్తిని అభివృద్ధి చేయడంపై అన్వేషించడం మరియు పరిశోధన చేయడం కూడా చేస్తోంది.
6. ప్రస్తుత త్రైమాసికంలో కంపెనీకి 11 జూలై, 2025 తేదీన మెస్సర్స్ ముదునూరు లిమిటెడ్ నుండి రూ. 12,05,23,699/- మొత్తాన్ని బకాయి ఉందని క్లెయిమ్ చేస్తూ డిమాండ్ నోటీసు అందింది (ప్రధాన భాగం రూ. 8,60,30,257 మరియు వడ్డీ భాగం రూ. 3,44,93,442/-తో సహా మార్చి 2023 మరియు ఏప్రిల్ 2025 మధ్య నాటి ప్రొఫార్మా ఇన్‌వాయిస్‌ల ద్వారా మద్దతు ఇవ్వబడింది). కంపెనీ 21 జూలై, 2025న అధికారికంగా స్పందించి, ముదునూరు క్లెయిమ్ తప్పుడుది మరియు కల్పితమైనది అని పేర్కొంటూ వివాద నోటీసును జారీ చేసింది. అక్టోబర్ 2022లో ముగిసిన ముదునూరుతో గత వ్యాపార ఒప్పందం క్రింద ఉన్న అన్ని బాధ్యతలు పూర్తిగా పరిష్కరించబడ్డాయని, ఆ తర్వాత కొత్త ఒప్పందం ఏదీ లేదని, డిమాండ్‌కు జోడించిన ప్రొఫార్మా ఇన్‌వాయిస్‌లు కల్పితమని కూడా ఇందులో ఉంది. ఈ డిమాండ్ నోటీసు యొక్క స్థిరత్వంపై యాజమాన్యం 13 ఆగస్టు, 2025 తేదీన చట్టపరమైన అభిప్రాయాన్ని పొందింది, ఇది కంపెనీ యొక్క రక్షణ మన్నికైనదని మరియు ముదునూరు లిమిటెడ్ IBC సెక్షన్ 9 క్రింద ఏదైనా పిటిషన్‌ను ఓడించడంలో విజయం సాధించే అవకాశం ఉందని పేర్కొంది. ప్రస్తుతానికి ఎటువంటి కార్యాచరణ రుణం చెల్లించాల్సిన అవసరం లేదని మరియు గత ఒప్పంద ఒప్పందం కింద అన్ని బాధ్యతలు నెరవేర్చబడ్డాయని మరియు తదుపరి ప్రొఫార్మా ఇన్‌వాయిస్‌లు అంగీకరించబడిన ఒప్పందాలు మరియు నిబంధనల ద్వారా మద్దతు ఇవ్వబడలేదని నిరూపించడానికి కంపెనీకి సహేతుకమైన కారణాలు ఉన్నాయి.
   పైన పేర్కొన్న వాస్తవాలు మరియు పొందిన చట్టపరమైన సలహా ఆధారంగా, Ind AS 37 క్రింద నిర్వచించిన విధంగా ప్రస్తుత బాధ్యత లేదని యాజమాన్యం విశ్వసిస్తుంది మరియు తదనుగుణంగా, ఈ ఆర్థిక నివేదికలలో ఎటువంటి నిబంధన గుర్తించబడలేదు. అయితే, కొనసాగుతున్న వివాదం దృష్ట్యా, ఈ విషయాన్ని ఆగంతుక బాధ్యతగా బహిర్గతం చేశారు.
7. జూన్ 30, 2025తో ముగిసిన త్రైమాసిక ఆర్థిక ఫలితాలు BSE లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ (www.infronics.com) వద్ద అందుబాటులో కలవు.

బోర్డు డైరెక్టర్ల ఉత్తర్వు ద్వారా
ఇన్ఫ్రానిక్స్ సిస్టమ్స్ లిమిటెడ్
సం/-
నీరద్ కుమార్ గాజుల
పూర్తి-సమయకాలపు డైరెక్టర్
DIN: 06810058

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 ఆగస్టు, 2025

## VEDAVAAG SYSTEMS LIMITED

CIN: L72200TG1998PLC029240

1-89/జి/113, ఎన్అర్, 3వ అంతస్తు, పార్క్ వ్యూ, గఫూర్ నగర్, మాదాపూర్, హైదరాబాద్-500081 ఫోన్: 70324 95959, ఇ-మెయిల్: info@vedavaag.com

**30.06.2025 నాటి త్రైమాసిక ముగింపు కొరకు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాల నమూనా** రూ. లక్షలలో

| వివరములు | స్టాండ్‌ఎలోన్: త్రైమాసికపు ముగింపు 30.06.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2025 (ఆడిట్అయినవి) | 30.06.2024 (ఆడిట్‌కానివి) | సంవత్సర ముగింపు 31.03.2025 (ఆడిట్అయినవి) | కన్సాలిడేటెడ్: త్రైమాసికపు ముగింపు 30.06.2025 (ఆడిట్‌కానివి) | 31.03.2025 (ఆడిట్అయినవి) | 30.06.2024 (ఆడిట్‌కానివి) | సంవత్సర ముగింపు 31.03.2025 (ఆడిట్అయినవి) |
|---|---|---|---|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం | 2,563.75 | 1,766.23 | 1,702.00 | 7,264.38 | 3,110.91 | 2,911.41 | 2,229.36 | 10,593.04 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం (పన్ను, మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు ముందు) | 230.15 | 138.85 | 238.90 | 906.22 | 303.93 | 71.93 | 269.61 | 1,134.45 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్నుకు పూర్వము, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 230.15 | 138.85 | 238.90 | 906.22 | 303.93 | 71.93 | 269.61 | 1,134.45 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/నష్టం పన్ను తరువాత, (మినహాయించిన మరియు/లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 161.21 | 104.24 | 178.01 | 674.77 | 215.49 | 49.22 | 203.16 | 841.31 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ. 10/-) | 2,346.42 | 2,321.87 | 2,292.50 | 2,321.87 | 2,346.42 | 2,321.87 | 2,292.50 | 2,321.87 |
| ఇతర ఈక్విటీ | | | | 11,238.05 | | | | 12,509.75 |
| ఒక వాటాకు ఆదాయములు (ఒక్కొక్కటి రూ. 10/-) | | | | | | | | |
| 1. బేసిక్ రూ. | 0.69 | 0.45 | 0.78 | 2.91 | 0.92 | 0.21 | 0.89 | 3.62 |
| 2. డైల్యూటెడ్ రూ. | 0.69 | 0.45 | 0.78 | 2.91 | 0.92 | 0.21 | 0.89 | 3.62 |

**గమనికలు:**

ఎ) సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద పైన తెలిపిన ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల వివరణాత్మక నమూనా సారాంశం స్టాక్ ఎక్స్ఛేంజ్‌ల వద్ద దాఖలు చేయడమైనది. ఆడిట్ కానీ ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజ్‌లు మరియు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా **www.bseindia.com, www.vedavaag.com**లో లభించును.

బి) కంపెనీ యొక్క పైన తెలిపిన ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.08.2025న జరిగిన వారి సమావేశములో డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడినవి.

డైరెక్టర్ల బోర్డు ద్వారా మరియు తరపున
సం/- జె. మురలి కృష్ణ,
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 00016054

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14.08.2025

## సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్

CIN : L18100TG2007PLC053831

నమోదిత కార్యాలయం : 1వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్ పి రోడ్, సికింద్రాబాద్, టి.జి.-500 003.
కార్పొరేట్ కార్యాలయం : ఎ-101, కన్నమ్వార్‌నగర్, 128, చావోని, కటోల్ రోడ్, నాగ్‌పూర్ - 440 013 ఎం.హెచ్.
టెలి.నెం.040 27813360, 0712-2591072, ఇ-మెయిల్ : samba.ngp@gmail.com, వెబ్‌సైట్ : www.suryaamba.com

**30.06.2025 నాటి ముగింపు కొరకు ఆడిట్‌కాని స్వతంత్ర ఆర్థిక ఫలితాల నమూనా** సంఖ్యలు (రూ.లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు 30-06-2025 (ఆడిట్ కానిది) | 31-03-2025 (ఆడిట్ అయినది) | 30-06-2024 (ఆడిట్ కానిది) | సంవత్సర ముగింపు 31-03-2025 (ఆడిట్ అయినది) |
|---|---|---|---|---|
| ఆపరేషన్స్ నుండి ఆదాయం (నికరము) | 5,260.44 | 5,537.80 | 5,033.57 | 21,539.65 |
| ప్రస్తుత కాలమునకు లాభము (పన్ను, అసాధారణ మరియు/ లేదా మినహాయించిన ఐటమ్స్కు పూర్వము) | 81.22 | 107.21 | 24.94 | 284.97 |
| పన్ను తరువాత ప్రస్తుత కాలమునకు లాభము | 61.04 | 83.72 | 19.09 | 117.29 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయం పన్ను తరువాత (ప్రస్తుత కాలమునకు లాభము/(నష్టము) (పన్ను తర్వాత) మరియు ఇతర సమగ్ర ఆదాయము (పన్ను తర్వాత)) పెయిడ్ -అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్ (ముఖ విలువ ఒక్కొక్కటి రూ.10) | 62.31 | 104.08 | 14.04 | 122.38 |
| రిజర్వులు (రివాల్యుయేషన్ రిజర్వు మినహాయించి) & క్రితం సంవత్సరపు ఆడిట్ అయిన బ్యాలెన్స్ షీట్లో చూపినట్లు | 293.19 | 293.19 | 293.19 | 293.19 |
| ఒక్కొక్క షేరుకు ఆదాయములు (వార్షికం కానిది) (రూపాయలలో) | - | - | - | 5,888.60 |
| (ఎ) బేసిక్ | 2.08 | 2.86 | 0.65 | 4.00 |
| (బి) డైల్యూటెడ్ | 2.08 | 2.86 | 0.65 | 4.00 |

* పోల్చింగ్ సమయం కొరకు ఎటువంటి మినహాయించిన మరియు అసాధారణ ఐటమ్స్ ఏమి లేవు.

**గమనికలు:**

1) కంపెనీ యొక్క 30 జూన్, 2025 నాటి త్రైమాసిక ముగింపు ఆర్థిక ఫలితాలను ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడి మరియు సిఫార్స్ చేసి మరియు 14 ఆగస్టు, 2025న జరిగిన కంపెనీ యొక్క బోర్డు సమావేశంలో ఆమోదించబడినవి. కంపెనీ యొక్క 30 జూన్, 2025 నాటి త్రైమాసికపు ముగింపు కొరకు స్వతంత్ర ఆర్థిక ఫలితాలపై సవరించబడని పరిమిత సమీక్ష రిపోర్టును కంపెనీ చట్టబద్ధ ఆడిటర్లు జారీ చేసినట్లుగా కంపెనీ ధృవీకరించినది.
2) ప్రస్తుత కాల దాఖలకు అనుగుణంగా అవసరమైనా భావించిన చోట గత కాలపు సంఖ్యలు రీగ్రూప్ చేయబడినవి.
3) పైన తెలిపిన వివరములు త్రైమాసికపు ఆర్థిక ఫలితాల నమూనా SEBI (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్ 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలకు దాఖలు చేయబడినది. వివరణాత్మక త్రైమాసిక ఫలితాల పూర్తి నమూనా కంపెనీ వెబ్‌సైట్ అనగా స్టాక్ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ అనగా BSE లిమిటెడ్ (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్ : www.suryaamba.com లో లభించును.

సూర్యాంబ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్ తరఫున
సం/-
వీరేందర్ కుమార్ అగర్వాల్
(మేనేజింగ్ డైరెక్టర్)
DIN : 00013314

తేది: 14.08.2025
ప్రదేశం: సికింద్రాబాద్

## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

నమోదిత కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015,
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధము-IV-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలను చూడుము) ఇ-వేలం కమ్ అమ్మకం కోసం బహిరంగ ప్రకటన (అనుబంధము-IV-ఎ ) (రూల్ 8(6)**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట "చట్టం") క్రింద హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (హెచ్‌హెచ్ఎఫ్) దాని కార్పొరేట్ ఆఫీస్ 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై-600015 మరియు ప్రాంతీయ కార్యాలయము: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్-500003 వారికి తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే హెచ్‌హెచ్ఎఫ్ యొక్క అధీకృత అధికారి ("ఏఓ") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ ప్రాస్పెక్ట్ సంఖ్యలలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి మొత్తాన్ని రాబట్టుకోవడానికి క్రింద తెలిపిన ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే & అక్కడ ఏముందో అది" ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్ www.bankeauctions.com లో ఇచ్చిన ఇ-వేలం ప్లాట్‌ఫారం ద్వారా దిగువ సంతకముదారుచే అమ్మకం నిర్వహించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీసు తేది మరియు మొత్తం: | స్వాధీనతా తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. భాస్కర్ రెడ్డి చెరుకూటి, 2. వెంకటేశ్వరమ్మ చెరుకూటి, ఇరువురి నివాసం: ఇం.నెం. 4-99 వేపూర్ గ్రామం, హన్వాడ మండలం, మహబూబ్‌నగర్, తెలంగాణ - 509334. రుణ ఖాతా నెం. AP/HDB/ MBNR/A000000695. | 26/11/2024 & రూ. 17,94,669/- (రూపాయలు పదిహేడు లక్షల తొంభై నాలుగు వేల ఆరు వందల అరవై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 08/03/2025; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 19,52,723/- | రూ. 37,27,200/-; బయానా (ఇఎండి) రూ. 3,72,720/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా మహబూబ్‌నగర్ మరియు రిజిస్ట్రేషన్ జడ్చర్ల ఉప-జిల్లా అధికార పరిధిలో, తెలంగాణ రాష్ట్రం, మహబూబ్‌నగర్ జిల్లా, క్రిస్టియన్‌పల్లి వద్ద ఉన్న సర్వే నెం. 122లోని బ్లాక్ నెం. 10, వార్డు నెం. 14లో 200.00 చ॥గ॥ల విస్తీర్ణంలో ఉన్న ప్లాట్ నెం. 103 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 104, దక్షిణం: ప్లాట్ నెం. 102, తూర్పు: ప్లాట్ నెం. 112, పడమర: 20' రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBMBNRA695, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 2 | 1. భీమిశెట్టి అనూష, 2. భీమిశెట్టి అంజనేయులు, ఇరువురి నివాసం: ఇం.నెం. 1-78, రామాలయం వీధి, సోమారం గ్రామం, నేరేడుచర్ల మండలం, సూర్యాపేట, తెలంగాణ-508218. రుణ ఖాతా నెం. AP/HDB/ NLGD/A000000134. | 31/07/2024 & రూ. 9,31,845/- (రూపాయలు తొమ్మిది లక్షల ముప్పై ఒక్క వేల ఎనిమిది వందల నలభై ఐదు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21/10/2024; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,97,874/- | రూ. 15,29,600/-; బయానా (ఇఎండి) రూ. 1,52,960/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సూర్యాపేట రెవెన్యూ జిల్లా, సబ్ రిజిస్ట్రార్ హుజూర్‌నగర్, మండల పరిషత్-నేరేడుచర్ల, సోమారం గ్రామం పరిమితిలోని 129 చ॥గ॥ల ఆస్తి విస్తీర్ణములోని సిసి రూఫ్ ఇం.నెం. 1-62 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: భీమిశెట్టి జయమ్మ ఇల్లు, దక్షిణం: భీమిశెట్టి యేసు ఖాళీ భూమి, తూర్పు: సిసి రోడ్డు, పడమర: కలాం వెంకటేశ్వర్లు ఇల్లు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBNLGDA134, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 3 | 1. ఎంజమూరి పెద నాగేష్, 2. ఎంజమూరి పద్మ, ఇరువురి నివాసం: ఇం.నెం. 7-40, నేరేడుచర్ల టౌన్ & మండలం, సూర్యాపేట, తెలంగాణ-508218. రుణ ఖాతా నెం. AP/HDB/ NLGD/A000000121. | 31/07/2024 & రూ. 8,21,318/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై ఒక్క వేల మూడు వందల పద్దెనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 21/10/2024; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,61,743/- | రూ. 17,63,200/-; బయానా (ఇఎండి) రూ. 1,76,320/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** జిల్లా రిజిస్ట్రార్ నల్గొండ, సూర్యాపేట రెవెన్యూ జిల్లా, సబ్ రిజిస్ట్రార్-హుజూర్‌నగర్, మండల పరిషత్-నేరేడుచర్ల, నేరేడుచర్ల మండలం & మున్సిపల్ పరిధిలో, బ్లాక్ నెం. 7, 50 చ॥గ॥ల ఆస్తి విస్తీర్ణములోని సిసి రూఫ్ ఇం.నెం. 7-40 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఎంజమూరి లక్ష్మి ఇల్లు, దక్షిణం: మున్సిపాలిటీ రోడ్డు, తూర్పు: నాగులపాటి రాఘవయ్య మార్గం మరియు ఇల్లు, పడమర: షేక్ ఖాజా మొయినుద్దీన్ ఖాళీ భూమి. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBNLGDA121, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 4 | 1. మేరెడ్డి నవీన్ రెడ్డి, 2. మేరెడ్డి మోహన్ రెడ్డి, 3. మేరెడ్డి సుజాత, అందరి నివాసం: ఇం.నెం. 1-115/1, మొల్కపట్నం గ్రామం, వేములపల్లి మండలం, నల్గొండ, తెలంగాణ-508217. రుణ ఖాతా నెం. AP/HDB/ NLGD/A000000188. | 29/10/2024 & రూ. 8,23,309/- (రూపాయలు ఎనిమిది లక్షల ఇరవై మూడు వేల మూడు వందల తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 04/03/2025; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,74,410/- | రూ. 13,28,800/-; బయానా (ఇఎండి) రూ. 1,32,880/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** నల్గొండ జిల్లా, వేములపల్లి మం॥, మొల్కపట్నం గ్రా॥ వద్ద 200 చ॥గ॥ల విస్తీర్ణములోని 364 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్ ఇం.నెం. 2-36 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఓ. రాజు ఇల్లు, దక్షిణం: ఎన్. నారాయణరెడ్డి ఇల్లు, తూర్పు: యజమానుల ప్రదేశం, పడమర: జిపి రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBNLGDA188, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 5 | 1. షేక్ లతీఫ్, 2. షేక్ సోనా, అందరి నివాసం: ఇం.నెం. 1-10, జనగాం క్రాస్ రోడ్ దగ్గర, సూర్యాపేట టౌన్, తెలంగాణ-508213. రుణ ఖాతా నెం. AP/HDB/ SRPT/A000000070. | 21/12/2024 & రూ. 16,55,669/- (రూపాయలు పదహారు లక్షల యాభై ఐదు వేల ఆరు వందల అరవై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 23/05/2025; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 17,05,158/- | రూ. 20,68,000/-; బయానా (ఇఎండి) రూ. 2,06,800/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ, సూర్యాపేట జిల్లా & మం॥, బి.మాధవరం రెవెన్యూ గ్రా॥ వద్ద ఉన్న 83.3 చ॥గ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 71లోని ఇంటి నెం. 1-10-128/1/1/ఎ/4 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 71 ఉత్తరం వైపు, దక్షిణం: ప్లాట్ నెం. 72, తూర్పు: ప్లాట్ నెం. 68, పడమర: 30 అడుగుల రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBSRPTA070, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 6 | 1. కొన్ని లింగయ్య, 2. కొన్ని వెంకటమ్మ, అందరి నివాసం: ఇం.నెం. 1-70, సింగరెడ్డి పాలెం, సూర్యాపేట, తెలంగాణ-508213. రుణ ఖాతా నెం. AP/HDB/ SRPT/A000000161. | 16/11/2024 & రూ. 8,17,329/- (రూపాయలు ఎనిమిది లక్షల పదిహేడు వేల మూడు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 04/03/2025; 05/07/2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 9,43,288/- | రూ. 14,55,200/-; బయానా (ఇఎండి) రూ. 1,45,520/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** తెలంగాణ, సూర్యాపేట జిల్లా, సింగరెడ్డి పాలెం రెవెన్యూ గ్రా॥ వద్ద 210 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇం.నెం. 1-40 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: కొన్ని లింగయ్య ఖాళీ ప్రదేశం & షేక్ బుందెల్లి ఇల్లు, దక్షిణం: కొన్ని చిన్న రామయ్య ఖాళీ ప్రదేశం, తూర్పు: కొన్ని లింగయ్య & వెంకన్న ల భూమి, పడమర: 10 అడుగుల పాత్‌వే మరియు కొన్ని వెంకన్న ఇల్లు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBSRPTA161, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 7 | 1. శ్రీమతి లక్ష్మీబాయి గౌటి, 2. శ్రీ బాబు గౌటి, ఇరువురి నివాసం: ఇం.నెం. 2-104, గోకారం, మెయిన్ రోడ్ వలిగొండ మండలం, తెలంగాణ, ఇండియా - 508252 రుణ ఖాతా నెం. AP/HDB/LBNG/A000000462. | 18/09/2024 & రూ. 5,16,864/- (రూపాయలు ఐదు లక్షల పదహారు వేల ఎనిమిది వందల అరవై నాలుగు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 16/12/2024; 10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 5,57,158/- | రూ. 6,08,000/-; బయానా (ఇఎండి) రూ. 60,800/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా రామన్నపేట, తెలంగాణ, యాదాద్రి భువనగిరి జిల్లా, వలిగొండ మం॥, గోకారం గ్రామ పంచాయతీ మరియు గ్రా॥ వద్ద ఉన్న నివాస జోన్‌లోని సర్వే నెం. 586లో మొత్తం 41.00 చ॥గ॥లు దానికి సమానమైన 34.276 చ॥మీ॥ల విస్తీర్ణములోని 369.00 చ॥అ॥ల ఆర్ సి సిరూఫ్ బిల్టప్ ఏరియా గల ఇంటి గ్రామ పంచాయతీ నెం. 2-68 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: పబ్బు రమేష్ ఇల్లు, దక్షిణం: సి.సి రోడ్డు, తూర్పు: పబ్బు రమేష్ ఇల్లు, పడమర: సి.సి. రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBHYDBA462, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 8 | 1. శ్రీ వెంకటేశం అలేశేరి, 2. శ్రీమతి రేణుక అలేశేరి, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-52/11/ఎఫ్10, విద్యా నగర్, గాంధీ పార్క్ దగ్గర, చౌటుప్పల్ నల్గొండ, తెలంగాణ-508252, రుణ ఖాతా నెం. AP/HDB/HYDB/A000000420 & AP/HDB/ECIL/A000000118. | 16/11/2024 & రూ. 11,98,708/- (రూపాయలు పదకొండు లక్షల తొంభై ఎనిమిది వేల ఏడు వందల ఎనిమిది మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 17/02/2025; 10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 12,26,446/- | రూ. 15,31,200/-; బయానా (ఇఎండి) రూ. 1,53,200/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా చౌటుప్పల్, నల్గొండ జిల్లా, చౌటుప్పల్ గ్రామ పంచాయతీ క్రింద, చౌటుప్పల్ రెవెన్యూ మం॥, చౌటుప్పల్ గ్రా॥ వద్ద జెడ్.పి.హెచ్ నుండి శ్రీ రామ దేవాలయం నివాస జోన్‌లోని బ్లాక్ నెం. 1(బి), సర్వే నెం. 207 & 210లలోని 60 చ॥గ॥లు లేదా 50.16 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 51 పడమటి భాగము ఏరియా యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 48, దక్షిణం: 24' వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 51 తూర్పు భాగము, పడమర: ప్లాట్ నెం. 52. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBHYDBA420, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 9 | 1. శ్రీ అశోక్ బోసి, 2. శ్రీమతి సుగుణమ్మ బోసి, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-10, నైరుతి భాగం, లింగోజిగూడెం, చౌటుప్పల్, యాదాద్రిభువనగిరి, తెలంగాణ - 508252, రుణ ఖాతా నెం. AP/HDB/LBNG/A000000509. | 21/12/2024 & రూ. 9,46,550/- (రూపాయలు తొమ్మిది లక్షల నలభై ఆరు వేల ఐదు వందల యాభై మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 24/04/2025; 10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 10,35,063/- | రూ. 21,13,600/-; బయానా (ఇఎండి) రూ. 2,11,360/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, జిల్లా పరిషత్ యాదాద్రి భువనగిరి, మండల పరిషత్ చౌటుప్పల్, చౌటుప్పల్ మున్సిపాలిటీ క్రింద, యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మం॥, లింగోజిగూడెం గ్రా॥ వద్ద 542.41 చ॥గ॥లలో మొత్తం ఏరియా విస్తీర్ణము (బిల్టప్ ఏరియా మరియు ఖాళీ ప్రదేశం కలుపుకొని) 217 చ॥గ॥లు, 1100 చ॥అ॥లలో ఆర్.సి.సి రూఫ్ గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా: 600 చ॥అ॥లు గల ఇం.నెం. 3-10 నైరుతి భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 6' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి భూమి, తూర్పు: 12' వెడల్పు రోడ్డు, పడమర: 12' వెడల్పు రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBLBNGA509, డి) IFSC Code: HDFC0004989. | | | | |
| 10 | 1. శ్రీ నాగరాజు బొల్లెపల్లి, 2. శ్రీమతి సునీత బలుగుల, ఇరువురి నివాసం: ఇం.నెం. 3-85, అనాజీపురం, భువనగిరి, తెలంగాణ, ఇండియా - 508285 రుణ ఖాతా నెం. AP/HDB/DMGD/A000000060 | 16/11/2024 & రూ. 12,28,612/- (రూపాయలు పన్నెండు లక్షల ఇరవై ఎనిమిది వేల ఆరు వందల పన్నెండు మాత్రమే) బిడ్డు పెంపుదల మొత్తం: రూ. 10,000/- | 18/02/2025; 10-07-2025 తేదీ నాటికి మొత్తం బకాయిలు రూ. 14,05,456/- | రూ. 15,07,200/-; బయానా (ఇఎండి) రూ. 1,50,720/- | 17-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1400 గం॥లు బయానా చివరి తేది 18-సెప్టెంబర్-2025న మ. 3 గం॥ల వరకు ఇ-వేలం తేది/సమయం: 19-సెప్టెంబర్-2025న 1100 గం॥లు-1300 గం॥లు |
| | **స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ:** యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి మండలం, అనాజీపురం గ్రామం వద్ద ఉన్న సర్వే నెం. 15లోని 151 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 126.236 చ॥మీ॥ల విస్తీర్ణము గల హాలు, 338 చ॥అ॥ల ఆర్‌సిసి రూఫ్‌తో ఉన్న 2 బెడ్ రూములు & 100 చ॥అ॥ల విస్తీర్ణములో ఎసిసి రూఫ్‌తో ఒక గది నిర్మాణము కలిగిన ఇం.నెం. 3-85 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 18' వెడల్పు రోడ్డు, దక్షిణం: పొరుగువారి ప్లాట్, తూర్పు: నోముల యాదయ్య ఇల్లు, పడమర: 20' వెడల్పు రోడ్డు. **చెల్లింపు పద్ధతి:** అన్ని చెల్లింపులు "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరున హైదరాబాద్ వద్ద చెల్లుబాటగునట్లు తీసిన డిమాండ్ డ్రాఫ్ట్ రూపములో లేదా RTGS/NEFT ద్వారా జరపాలి. ఖాతాల వివరాలు దిగువ విధంగా ఉన్నవి. ఎ) ఖాతా పేరు: హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, బి) బ్యాంక్ పేరు: హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ లిమిటెడ్, సి) ఖాతా నెం. HHFLTDAPHDBDMGDA60, డి) IFSC Code: HDFC0004989. | | | | |

అన్‌లైన్ ఇ-వేలం అమ్మకానికి నిబంధనలు & షరతులు: **1.** ఆస్తిని "ఎక్కడ ఉందో అలాగే, అక్కడ ఏమైనా & రికోర్స్ లేని ప్రాతిపదికన" అమ్ముతున్నారు. కాబట్టి అమ్మకం ఎలాంటి వారంటీలు & పరిహారాలు లేకుండా జరుగుతుంది. **2.** ఆస్తి/ఆస్తుల వివరాలు ఉదాహరణకు ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న పరిధి & కొలతలు సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ఉత్తమ సమాచారం మేరకు పేర్కొనబడ్డాయి మరియు సెక్యూర్డ్ క్రెడిటార్ ఏదైనా లోపం, తప్పు ప్రకటన లేదా వదిలివేయుటకు బాధ్యత వహించరు. వాస్తవంగా ఉన్నవి & కొలతలు భిన్నంగా ఉండవచ్చు. **3.** సెక్యూర్డ్ క్రెడిటార్ జారీ చేసిన ఇ-వేలం అమ్మకపు నోటీసు అనేది సాధారణ ప్రజలకు వారి బిడ్‌లను సమర్పించడానికి ఆహ్వానం మరియు ఇది సెక్యూర్డ్ క్రెడిటార్ తరపున ఎటువంటి నిబద్ధత లేదా ప్రాతినిధ్యాన్ని కలిగి ఉండదు మరియు పరిగణించబడదు. ఆసక్తిగల బిడ్డర్లు సెక్యూర్డ్ క్రెడిటార్‌తో టైటిల్ డీడ్‌ల కాపీలను పరిశీలించాలని మరియు బిడ్/లు సమర్పించే ముందు ఆస్తి/ఆస్తుల శీర్షిక & ప్రస్తుత స్థితి మరియు క్లెయిమ్‌లు/బకాయిల గురించి స్వంతంగా స్వతంత్ర విచారణలు/తగిన శ్రద్ధ వహించాలని సూచించారు. **4.** వేలం/బిడ్డింగ్ https://www.bankeauctions.com వెబ్‌సైట్ ద్వారా లేదా సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్** అందించిన వేలం ద్వారా "అన్‌లైన్ ఎలక్ట్రానిక్ పద్ధతి" ద్వారా మాత్రమే జరుగుతుంది, వారు ఇ-వేలం వేదిక ద్వారా వేలం ప్రక్రియ మొత్తాన్ని ఏర్పాటు చేసి సమన్వయం చేసుకోండి. **5.** బిడ్డర్లు తమకు నచ్చిన ప్రదేశం నుండి బిడ్డింగ్ కోసం ఇ-వేలంలో పాల్గొనవచ్చు. ఇంటర్నెట్ కనెక్టివిటీని బిడ్డర్ స్వయంగా నిర్ధారించుకోవాలి. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ వైఫల్యం మొదలైన వాటికి సెక్యూర్డ్ క్రెడిటార్/సర్వీస్ ప్రొవైడర్ బాధ్యత వహించరు. **6.** వివరాలు, సహాయం, విధానం మరియు ఇ-వేలంపై అన్‌లైన్ బిడ్డింగ్ కోసం కాబోయే బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ప్లాట్ నెం. 68, 3వ అంతస్తు, సెక్టార్ 44, గురుగావ్, హర్యానా-122003 (సంప్రదింపు నెం. 7291981124,25,26)**ను సంప్రదించవచ్చు. మద్దతు ఇమెయిల్ **Support@bankeauctions.com**, కుమారి ధరణి, మొబైల్: 9948182222. ఇమెయిల్: andhra@c1india.com, **7.** ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి ఉద్దేశించిన బిడ్డర్లు **https://www.bankeauctions.com**లో ముందుగానే తమ పేరును నమోదు చేసుకోవాలి మరియు యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. సర్వీస్ ప్రొవైడర్ నుండి పాస్‌వర్డ్ అందుకున్న వెంటనే ఉద్దేశించిన బిడ్డర్లు పాస్‌వర్డ్‌ను మాత్రమే మార్చుకోవాలని సూచించారు. **8.** ఇ-వేలంలో పాల్గొనడానికి, ఉద్దేశించిన బిడ్డర్లు రిజర్వ్ ధరలో 10% (పైన పేర్కొన్న విధంగా) తిరిగి చెల్లించదగిన బయానాని ఆసక్తి గల బిడ్డర్లు డిమాండ్ డ్రాఫ్ట్/NEFT/RTGS ద్వారా **"హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్"** పేరుతో 18-సెప్టెంబర్-2025 లేదా అంతకు ముందు చెల్లించాలి. **9.** ఉద్దేశించిన బిడ్డర్లు బిడ్ ఫారమ్ (https://www.bankeauctions.comలో అందుబాటులో ఉన్న ఫార్మాట్) ను సక్రమంగా నింపి బయానా కొరకు డిమాండ్ డ్రాఫ్ట్ చెల్లింపుతో పాటు, **అధీకృత అధికారి, హెచ్‌హెచ్ఎఫ్ఎల్, ప్రాంతీయ కార్యాలయం: "హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500003** అనే చిరునామాకు సీలు వేసిన కవర్‌లో 18-సెప్టెంబర్-2025న మ. 03.00 గం॥లోగా సమర్పించాలి. సీల్డ్ కవర్ పై "ఇ-వేలం అమ్మకంలో పాల్గొనడానికి బిడ్ -లోన్ ఖాతా నెం. (పైన పేర్కొన్న విధంగా) కోసం" అని వ్రాయాలి. **10.** బయానాతో బిడ్లను సమర్పించడానికి చివరి తేదీ ముగిసిన తర్వాత, అధీకృత అధికారి తాను అందుకున్న బిడ్లను పరిశీలించి, అర్హత కలిగిన బిడ్డర్ల వివరాలను (రిజర్వ్ ధర కంటే ఎక్కువ బిడ్లను కోట్ చేసి, సెక్యూర్డ్ క్రెడిటార్‌తో పేర్కొన్న ఇఎండిని చెల్లించిన) సర్వీస్ ప్రొవైడర్ **మెస్సర్స్ సి1 ఇండి ప్రైవేట్ లిమిటెడ్**కు నిర్ధారించాలి, తద్వారా ఇ-వేలం అమ్మకపు నోటీసులో పేర్కొన్న తేదీ మరియు సమయంలో ఆ బిడ్డర్లు మాత్రమే అన్‌లైన్ ఇంటర్-సే బిడ్డింగ్/వేలం ప్రక్రియలలో పాల్గొనడానికి వీలు కల్పిస్తారు. **11.** అర్హత కలిగిన బిడ్డర్లలో ఇంటర్-సే బిడ్డింగ్ అర్హత కలిగిన బిడ్డర్లు కోట్ చేసిన అత్యధిక బిడ్ నుండి ప్రారంభమవుతుంది. ఇంటర్-సే బిడ్డింగ్ ప్రక్రియలో, ప్రతి ఒక్కరికి "10" నిమిషాల అపరిమిత పొడిగింపు ఉంటుంది, అంటే చివరి పొడిగింపు నుండి 10 నిమిషాలలోపు బిడ్ చేయబడితే ఇ-వేలం ముగింపు సమయం ఆటోమేటిక్‌గా ప్రతిసారి 10 నిమిషాలు పొడిగించబడుతుంది. **12.** ఒకసారి వేసిన బిడ్లను రద్దు చేయలేరు లేదా ఉపసంహరించుకోలేరు. బిడ్డర్‌కు ఇచ్చిన యూజర్ ఐడి నుండి చేసిన అన్ని బిడ్‌లు అతనే చేసినట్లుగా పరిగణించబడుతుంది. **13.** ఇ-వేలం ప్రక్రియ ముగిసిన వెంటనే, ఇ-వేలం విక్రయ ప్రక్రియలో విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడటానికి అత్యధిక బిడ్డర్ తాను కోట్ చేసిన బిడ్ మొత్తాన్ని అధీకృత అధికారి, శ్రీ రాఘవ రెడ్డి (ఆర్ఎల్ఎం), **ప్రాంతీయ కార్యాలయం: హిందూజ హౌసింగ్ లిమిటెడ్, అశోక్ భూపాల్ చాంబర్స్, యూనిట్ నెం. 101, మున్సిపల్ నెం. 1-8-271 నుండి 273 & 1-8-301 నుండి 302, 1వ అంతస్తు, సర్దార్ పటేల్ రోడ్డు, సికింద్రాబాద్-500003** మరియు సర్వీసు ప్రొవైడర్ ఇద్దరికీ ఇమెయిల్ ద్వారా ధృవీకరించాలి. **14.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకం జరిగిన రోజునే బిడ్ మొత్తంలో 25% (బయానాతో సహా) డిపాజిట్ చేయాలి, అతని పేరున కొట్టివేయబడుతుంది మరియు బిడ్ మొత్తంలో మిగిలిన 75% అమ్మకం తేదీ నుండి 15 రోజులలోపు డిడి/పే ఆర్డర్/NEFT/ RTGS/చెక్ ద్వారా హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ పేరున చెల్లించాలి. **15.** విజయవంతమైన బిడ్డర్/వేలం కొనుగోలుదారు నిర్ణీత సమయంలోపు పైన పేర్కొన్న మొత్తాలను చెల్లించడంలో విఫలమైతే, అమ్మకం రద్దు చేయబడుతుంది మరియు ఇప్పటికే చెల్లించిన మొత్తం (బయానాతో సహా) జప్తు చేయబడుతుంది మరియు ఆస్తిని మళ్ళీ అమ్మకానికి ఉంచబడుతుంది. **16.** విజయవంతమైన బిడ్డర్ అభ్యర్థన మేరకు, అధీకృత అధికారి తన పూర్తి అభీష్టానుసారం బిడ్ మొత్తంలో మిగిలిన మొత్తాన్ని డిపాజిట్ చేయడానికి వ్రాతపూర్వకంగా మరింత సమయం ఇవ్వవచ్చు. **17.** విజయవంతమైన బిడ్డర్ అమ్మకపు ధరలో 1% (అమ్మకపు ఆదాయం నుంచి) టిడిఎస్ కింద చెల్లించాలి మరియు టిడిఎస్ సర్టిఫికేట్‌ను అధీకృత అధికారికి సమర్పించాలి మరియు అమ్మకపు ధర మొత్తాన్ని (టిడిఎస్ నిమిత్తం 1% తగ్గించిన తర్వాత) డిపాజిట్ చేయాలి, అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన 15 వ దినాలలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేదా అధీకృత అధికారి తగినదిగా భావించే పొడిగించిన సమయంలోపు బయానాను సర్దుబాటు చేయాలి లేనిచో బయానా డిపాజిట్ జప్తు చేయబడుతుంది. **18.** అమ్మకపు ధృవీకరణ పత్రం జారీ చేయడానికి ముందు విజయవంతమైన బిడ్డర్ మున్సిపల్/ పంచాయతీ పన్నులు, విద్యుత్ బకాయిలు (ఏదైనా ఉంటే) మరియు ఏవైనా ఇతర అధికారుల బకాయిలు (ఏదైనా ఉంటే) చెల్లించాలి. ఆస్తికి సంబంధించిన అన్ని చట్టబద్ధమైన బకాయిలను పరిగణనలోకి తీసుకుని బిడ్‌లు చేయాలి. **19.** మొత్తం కొనుగోలు ధర/బిడ్ మొత్తాన్ని డిపాజిట్ చేసి, అన్ని పన్నుల/చార్జీల చెల్లింపుకు సంబంధించి అవసరమైన రుజువును అందించిన తర్వాత మాత్రమే విజయవంతమైన బిడ్డర్‌కు అనుకూలంగా అధీకృత అధికారి అమ్మకపు సర్టిఫికేట్ జారీ చేస్తారు. **20.** రవాణా, స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ చార్జీలు కోసం వర్తించే చట్టపరమైన ఛార్జీలు, ఛార్జీలు మరియు ఇతర యాదృచ్ఛిక ఛార్జీలను వేలం కొనుగోలుదారు భరించాలి. **21.** అధీకృత అధికారి ఎటువంటి కారణం చెప్పకుండానే ఇ-వేలం అమ్మకపు చర్యలను వాయిదా వేయవచ్చు/రద్దు చేయవచ్చు. షెడ్యూల్ చేయబడిన ఇ-వేలం అమ్మకం షెడ్యూల్ చేయబడిన అమ్మకపు తేదీ నుండి 30 రోజుల ముందు తదుపరి తేదీకి వాయిదా వేయబడితే, అది సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్‌లలో ప్రదర్శించబడుతుంది. **22.** అధీకృత అధికారి నిర్ణయం తుదిగా ఉంటుంది, దానికి కట్టుబడి ఉండాలి మరియు ప్రశ్నించు వీలులేనిది. **23.** బిడ్‌లను సమర్పించిన బిడ్డర్లు అందరు, ఇ-వేలం అమ్మకం యొక్క నిబంధనలు మరియు షరతులను చదివి అర్థం చేసుకున్నట్లుగా మరియు వాటికి కట్టుబడి ఉంటారని భావించబడుతుంది. **24. మరిన్ని వివరాలు మరియు సందేహాల కోసం, హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్‌లోని అధీకృత అధికారి, రాఘవ రెడ్డి (ఆర్ఎల్ఎం), మొబైల్ నెం. 9701926791ను సంప్రదించవలెను.** **25.** ఈ ప్రకటన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6) ప్రకారం, పైన పేర్కొన్న తేదీ/స్థలంలో వేలం అమ్మకం నిర్వహించడం గురించి పైన పేర్కొన్న రుణ ఖాతా యొక్క రుణగ్రహీత/తనఖాదారు/హామీదారులకు 30 (ముప్పై) రోజుల నోటీసుగా కూడా ఉంటుంది.

ప్రదేశం: హైదరాబాద్, తేది: 15.08.2025 — సం/- (అధీకృత అధికారి) -హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

ప్రత్యేక సూచనలు/హెచ్చరిక: చివరి నిమిషాలు/సెకన్లలో బిడ్డింగ్‌ను బిడ్డర్లు వారి స్వంత ఆసక్తితో నివారించాలి. హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ లేదా సర్వీస్ ప్రొవైడర్ అటువంటి సందర్భాలలో బిడ్డర్ నుండి ఏదైన లోపాలు/వైఫల్యానికి (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం మొదలైనవి) వాటికి బాధ్యత వహించదు. అటువంటి ఆకస్మిక పరిస్థితిని నివారించబడానికి, బిడ్డర్‌లు అవసరమైన అన్ని ఏర్పాట్లు/ బ్యాకప్ విద్యుత్ సరఫరా వంటి ప్రత్యామ్నాయాలు మరియు అవసరమైన వాటిని చేయాలని కోరబడుతున్నారు. తద్వారా వారు అటువంటి విపత్కర పరిస్థితిని తప్పించుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలరు.

## విజయవాడ కనకదుర్గ దేవిని దర్శించుకున్న కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం):** విజయవాడ కనకదుర్గ దేవి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ వేద పండితుల ఆశీర్వచనాల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. శ్రీ కనకదుర్గ దేవి దేవస్థానం ఈవో మాజీ ఎమ్మెల్యే కు దుర్గాదేవి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, టిపిసిసి సభ్యులు సీతారాం, ప్రవీణ్, మల్లేశ్ గౌడ్, బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

## భారీ వర్షాల వలన ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలి



**నాచారం, ఆగస్టు 14 (నినాదం) :** చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ వార్డ్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ మాట్లాడుతూ 14, 15 తేదీల్లో వర్షాల సమయంలో 74 కాలనీల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. వాటర్ లాగింగ్ పాయింట్లు, డ్రైనేజ్ మాన్హోల్స్, చెరువుల పరిసరాల నాళాలు వెంటనే శుభ్రపరచాలని, ఎక్కడా ఆలస్యం చేయరాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాన్సూన్ టీమ్‌కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ముగ్గురు సూపర్వైజర్లు మరియు నలుగురు సిబ్బందితో నాలుగు రోజుల పాటు ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా కట్టుదిట్టంగా పని చేయాలి. విద్యుత్ విభాగం, ఇంజనీరింగ్, శానిటేషన్, వాటర్ వర్క్స్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. ఏ సమస్య తలెత్తినా వెంటనే తెలియజేయాలని సూచించారు. ప్రజల ప్రాణ నష్టం జరగకుండా అప్రమత్తంగా చర్యలు చేపట్టడం అందరి బాధ్యత అని కార్పొరేటర్ శ్రీదేవి యాదవ్ స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే ఆదేశాలతో ముంపు ప్రాంతాల్లో అధికారులు పరిశీలన



**అల్వాల్, ఆగస్టు14 (నినాదం):** భారీ వర్షాల కారణంగాజనప్రియ ఆర్కాడియా మరియు విల్లా ఆర్చిడ్స్ కాలనీలలో వర్షపు వర్ద నీటి ముంపు సమస్యపై జిహెచ్ఎంసి అధికారుల పరిశీలించారు. ప్రతి సంవత్సరం భారీ వర్షాల సమయంలో ఆర్మీ 4వ బెటాలియన్ కోటేశ్వర్ దేవాలయం, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ హకీంపేట్ నుండి భరత్‌నగర్ మీదుగా వచ్చే వర్షపు నీటి కారణంగా విల్లా ఆర్చిడ్స్ జనప్రియ ఆర్కాడియా సెల్లార్‌లు పూర్తిగా మునిగిపోతున్నాయి. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసము మైనంపల్లి హనుమంతరావు నాయకత్వంలో జిహెచ్ఎంసి డి.ఈ రఘు వర్క్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, కాలనీ వాసులతో కలిసి ప్రదేశాన్ని పూర్తిగా పరిశీలించారు. ఈ కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, కు మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ శ్రీ జితేంద్రనాథ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు భారీగా తరలిరండి

### జేఎంసీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ



**జవహర్ నగర్ ఆగస్టు 14 (నినాదం) :** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగు 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు కార్పొరేషన్ పరిధిలోని సీఎంఆర్ కార్యాలయం దగ్గర ఉదయం 9 గంటలకు జరుగు భారతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను కార్పొరేషన్ పరిధిలో కనివిని ఎరగని రీతిలో మువ్వన్నెల జెండా ఎగరాలని భారత సమైక్యత స్ఫూర్తి కి దేశభక్తికి ఇది నిదర్శనం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మేయర్ మేకల కావ్య, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, జిల్లా నాయకులు, మెయిన్ కమిటీ సభ్యు లు, అనుబంధ కమిటీ సభ్యులు, మహిళా కమిటీ, యూత్ కమిటీ బి ఆర్ఎస్వీ డివిజన్ అధ్యక్షు లు, జనరల్ సెక్రటరీలు, డివిజన్ కమిటీలోని సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయ కులు ఉద్యమకారులు , బి ఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, జవహర్ నగర్ పుర ప్రముఖులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## వివాహ వేడుకల్లో హాజరైన మాజీ వీసీ రవీందర్



**మహేశ్వరం, ఆగస్టు 14 (నినాదం న్యూస్) :** రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలోని ప్రధాన రహదారి సామ సరస్వతి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ రాష్ట్ర యూనివర్సిటీ దాచేపల్లి రవీందర్, పార్టీ సీనియర్ నాయకులు తేడ్ల లతా వెంకట్ కుమార్తె మేఘన సాయి తేడ్ల-మణి దీప్ శ్రీపతి వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రాష్ట్ర వైస్ ఛాన్సర్ దాచేపల్లి రవీందర్, తేడ్ల రాజేష్, బికుమండ్ల పావని వెంకట్, సిహెచ్ రామారావు, సిహెచ్ కిరణ్, సరళ నాగేశ్వరరావు లైన్స్ క్లబ్ ఆమనగల్ కుటుంబ సభ్యులు అభిమానులు బంధువులు మిత్రులు స్నేహితులు పెద్దలు తదితరులు పాల్గొని వధూవరులకు ఆశీర్వదించారు. స్థానిక నాయకులు పెద్దలు స్నేహితులు బంధువులు మిత్రులు అధికారులు అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడిని కలిసిన శంకర్‌పల్లి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్



**చేవెళ్ల ఆగస్టు 14 (నినాదం):** చేవెళ్ల నియో జక వర్గం శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని 15వ వార్డు అయ్యప్ప రెడ్డి గూడ కాలనీకి చెందిన బిజెపి మున్సిపల్ జనరల్ సెక్రెటరీ ప్రవీణ్ కుమార్ గురువారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ ను ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిశారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిని ప్రవీణ్ కుమార్ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మునిసిపల్ పరిధిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని జిల్లా అధ్యక్షుడు తెలిపినట్టు చెప్పారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బసగల్ల రాములు గౌడ్, మండల అధ్యక్షురాలు లీలావతి భయానంద్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు వాసుదేవ్ కన్నా, నాయకులు రాజేష్ గౌడ్, శ్రీకాంత్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ప్రజా సంక్షేమమే మా లక్ష్యం : ఎమ్మెల్యే జీఎంఆర్

**41 మంది లబ్ధిదారులకు 16 లక్షల 50 వేల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**



**జిన్నారం /పటాన్ చెరు ఆగస్టు 14 (నినాదం) :** నియోజకవర్గ ప్రజల సంక్షేమం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నామని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. గురువారం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాలు, పట్టణాలు, డివిజన్లకు సంబంధించిన సంబంధించిన 41 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి పథకం ద్వారా మంజూరైన 16,57,500 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జిఎంఆర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ వైద్య చికిత్సల నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందిన వారికి ఆర్థిక భరోసా కల్పిస్తూ ప్రభుత్వం సీఎం సహాయనిధి ద్వారా అండగా నిలుస్తుందని తెలిపారు. దీని ద్వారా ప్రతి నెల లక్షలాది రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్ఓసిలు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు

### నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**చేవెళ్ల ఆగస్టు 14( నినాదం):** రంగారెడ్డి జిల్లా నార్సింగ్ లోని ది అడ్రస్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు గౌరవ దామోదర రాజనర్సింహ, సోదరుని కుమార్తె శ్రీజ వెడ్స్ సత్యజిత్ వివాహ వేడుకకు చేవెళ్ల శాసనసభ్యులు కాలే యాదయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## ప్రీ ప్రైమరీ, పీఎంశ్రీ విద్యను ఐసీడీఎస్ అంగన్‌వాడీ కేంద్రాల్లోనే నిర్వహించాలి

**బోధనా బాధ్యతను అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్ ఇవ్వాలి**
**ఆగస్టు 18న తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ కలెక్టరేట్ ముందు ధర్నా**



**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి,ఆగస్టు14,(నినాదం):** విద్యా వాలంటీర్లకు నిర్ణయించిన వేతనాన్ని అదనంగా అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్కు చెల్లించాలి. 6 సంవత్సరాల లోపు పిల్లలకు ప్రైవేట్ స్కూల్స్ నడపడానికి ప్రభుత్వం అనుమతి ఇవ్వకూడదు. ఐసిడిఎకు సంబంధం లేని బిఎల్ఓ తదితర అదనపు పనులు రద్దు చేయాలి, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ ఖాళీ పోస్టులు వెంటనే భర్తీ చేయాలనిడిమాండ్లతో ఈ నెల 18 న తెలంగాణ అంగన్ వాడీ టీచర్స్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిరవహించనున్నారు. ఈ మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి సునీత ఈ శోభారాణి గురువారం డి.డబ్ల్యు ఓ.లెటర్ ఇచ్చారు. అనంతరం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. సునీత, బి .శోభారాణి మాట్లాడుతూ ఐసిడిఎస్ ని ప్రైవేటీకరణ చేయాలని ప్రభుత్వం చేస్తున్న మార్పులను వెంటనే ఉపసంహరించుకోవాలి పేద ప్రజలకి అన్యాయం చేయొద్దని డిమాండ్ చేశారు. ఇప్పటికే అంగనవాడి టీచర్లకు ఆయమ్మలకు జీతాలు టైంకు రావట్లేదు. అంగనవాడి స్కూల్ కిరాయి ఆరు నెలలు, కూరగాయ బిల్లులు బక్కాయి ఉన్నది. ఆన్లైన్ పేరు మీద పనికిరాని ఫోన్ ఇచ్చి 2 నెట్వర్క్ లో చేయమని చెప్తున్నారు ఇందులో ఆన్లైన్ రాదు ఫేస్ క్యాప్చర్ రాదు కానీ ప్రభుత్వం 2 లోనే ఫేస్ క్యాప్చర్ ఆన్లైన్ వర్క్ చేయమని చెప్తున్నారు చెయ్యకపోతే ఉద్యోగాల నుంచి తొలగిస్తామని బెదిరిస్తున్నారు అంగన్వాడి టీచర్లు ఫోన్ ఇచ్చి పైజినెట్ సర్వీసిస్తూ పని చేయమంటే పద్ధతిగా ఉంటుందని చెప్పారు ఇవి ఇవ్వకుండా చేయమని ఒత్తిడి తీసుకురావడం టీచర్లు ఆవేదన పడుతున్నారు వెంటనే ప్రభుత్వం టీచర్లకు 5 కూడిన టబ్ ఇవ్వాలని యూనియన్ డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం గ్యాసు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు ఈ సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా 18న కలెక్టర్ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని అందులో బాగంగా డి డబ్ల్యు ఓ మెమోరండం ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

## పెండ్లి ఇష్టం లేక ఇంటి నుండి వెళ్లిపోయిన యువకుడు

**పీఎస్‌లో ఫిర్యాదు చేసిన బావ**



**జవహర్ నగర్ ఆగస్టు 14 (నినాదం) :** ఇంట్లో వాళ్ళు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని యువకుడుఅలిగి ఇంటి నుం డి వెళ్లిపోయిన సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్హెచ్ఓ సైదయ్య తెలిపిన వివ రాల ప్రకారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాజీ నగర్ లక్ష్మీ నగర్ కు చెందిన బుడ్డోజు విజయ్ (23) తన బావ వెంకటేష్ ఇంట్లో నివాస ముంటున్నాడు. విజయ్ కి ఈ మధ్యనే పెళ్లి సంబంధం కుదిరింది. అయితే ఈనెల 13వ తేదీన సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తనకు ఇష్టం లేని పెళ్లి చేస్తున్నారని ఆవేదన చెంది ఇంట్లోంచి వెళ్ళిపోతున్నానని ఒక నోట్ బుక్ లో రాసి వెళ్లిపోయాడు. తన ఆచూకీ గురించి ఎవరు కొత్త వద్దని తెలిపారు. సాయంత్రం 8 గంటలకు వెంకటేష్ ఇంటికి రాగా విజయ కనిపించలేదు. ఈ మేరకు చుట్టుప క్కల వెతికినా బంధువుల వద్ద వెతికినా తెలిసిన వారి వద్ద వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు బావ వెంకటేష్ జవహర్ నగర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అస్సాంలో భూమి, వనరులపై కుల ప్రభావం

**గీతం ఆతిథ్య ఉపన్యాసంలో పేర్కొన్న ఐఐటీ గువహతి అధ్యాపకురాలు డాక్టర్ వసుంధర జైరత్**



**జిన్నారం/ పటాన్ చెరు ఆగస్టు 14 (నినాదం) :** అస్సాం రాష్ట్రంలో కులం ఒక గుర్తింపుగా బహిరంగంగా సమీకరించబడనప్పటికీ, చారిత్ర కంగా స్థిరపడిన కుల శక్తి సూక్ష్మంగా భూమి, వనరులు, అవకాశాలను ప్రభావితం చేస్తోందని ఐఐటీ గువహతిలోని హ్యూమానిటీస్, సోషల్ సైన్సెస్ విభాగం అధ్యాపకురాలు డాక్టర్ వసుంధర జైరత్ అన్నారు. హైదరాబాదులోని గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ (జీఎస్ హెచ్ఎస్)లోని సోషియాలజీ విభాగంలో 'అస్సాంలో కులం, భూమి: సౌర విద్యుత్ ప్లాంట్ యొక్క అధ్యయనం' అనే అంశం పై గురువారం ఆమె ఆతిథ్య ఉపన్యాసం చేశారు. అజూర్ పవర్ ఫోర్టీ ప్రైవేట్ లిమిటెడ్ సౌర విద్యుత్ ప్రాజెక్టు కోసం పెద్ద ఎత్తున భూమి బదిలీ జరిగిన ప్రదేశం అయిన మికిర్ బాముని గ్రాంట్ గ్రామంపై డాక్టర్ వసుంధర చేసిన అధ్యయనాంశాలను వెల్లడించారు. అస్సాం లోని మొత్తం భూస్వాములలో 86 శాతం మంది ప్రజలు రెండు హెక్టార్ల లోపు (ఐదెకరాలు) వ్యవసాయ భూమిని కలిగి ఉన్నారని, వీరిలో ఎక్కు వగా చిన్న, సన్నకారు రైతులని ఆమె చెప్పారు. ఈ ప్రాంతంలోని విభిన్న, సంక్లిష్టమైన భూస్వామ్య వ్యవస్థల గురించి ఆమె చెబుతూ, ఇవి సరళమైన నిర్మాణాత్మక వర్గీకరణలను ధిక్కరిస్తాయన్నారు. అస్సాంలో కులానికి ప్రాధాన్యం లేనప్పటికీ, ఆ ప్రభావం తరచుగా స్థానిక పద్ధ తులు, సంబంధాలు, వ్యూహాత్మక యుక్తులలో దాగి ఉంటుందని, మరీ ముఖ్యంగా అభివృద్ధి ప్రాజెక్టుల కోసం భూసేకరణ వంటి సందర్భాలలో అని డాక్టర్ జైరత్ చెప్పారు. భూ రాజకీయాలలో కుల గతిశీలత యొక్క నిలకడ, ఔచిత్యాన్ని ఆమె ప్రధానంగా ప్రస్తావిస్తూ, ఇందులో తరచుగా అట్టడుగు వర్గాలకు ప్రతికూలత కలిగించే సందర్భాలే ఎక్కువన్నారు. ఈ సందర్భంగా పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు ఆమె ఆకర్షణీయమైన జవాబులిచ్చారు. ఈ కార్యక్రమాన్ని జీఎస్ హెచ్ఎస్ లోని సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ సమన్వయం చేశారు.

## నవతరం విజ్ఞాన వేత్తలను రూపుదిద్దుతున్న టీవీఆర్ విద్యాసంస్థలు

**అంతర్జాతీయ విద్యా ప్రమాణాలు పాటిస్తూ, అత్యుత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే కోటిరెడ్డి లక్ష్యం**
**ప్రతి సంవత్సరం పోటీగా ఉత్తమ ఫలితాలతో ప్రభంజనం సృష్టించిన టివిఆర్ విద్యాసంస్థలు**





**కుత్బుల్లాపూర్, ఆగస్టు 14 (నినాదం) :** నేటి పోటీ ప్రపంచంలో శాస్త్ర సాంకేతిక విజ్ఞానం అందిపుచ్చుకుంటూ టి వి ఆర్ విద్యాసంస్థలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు అందిస్తూ అత్యుత్తమ ఫలితాలను అందిపుచ్చుకుంటూ నేటి తరం, నవతరం విజ్ఞానవేత్తలను రూపుదిద్దుతూ దేశాభివృద్ధిలో పాలుపంచు కునేలా అభివృద్ధి చేస్తున్న టివిఆర్ విద్యాసంస్థలు చేస్తున్న సేవలను పలువురు ప్రశంసిస్తున్నారు. ప్రాథమిక స్థాయి నుండి విద్యార్థులకు మానసిక ఒత్తిడి లేకుండా తల్లుల ఆలనా పాలనల మధ్య ఆటపాటలతో చదువుపై ఆసక్తిని పెంపొందించడం వీరి ప్రత్యేకతగా పేరుపొందారు. విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహించి తీర్చిదిద్దడమే టివిఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి లక్ష్యసాధనలో విజయవంతంగా ముందుకు సాగుతున్నారు. 1989లో ఒక చిన్న పాఠశాలను ప్రారంభించి మొదటి సంవత్సరము 70 మంది విద్యార్థులను చేర్చుకున్నారు. అప్పటి నుండి టీవీ ఆర్ మోడల్ హై స్కూల్ చైర్మన్ టి కోటిరెడ్డి విద్యాప్రదాతగా ప్రయాణం ప్రారం భించి అకుంఠిత దీక్షతో ముందుకు సాగారు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా ఇసుమంత కూడా మొక్కవోని ధైర్యంతో కార్పోరేట్ విద్యా సంస్థలకు దీటుగా తమ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దుతూ ప్రత్యేకతను చాటుకున్నారు. టి వి ఆర్ విద్యాసంస్థలలో ప్రధాన విద్యాలయం అపు రూప కాలనీలోని టివిఅర్ మోడల్ హైస్కూల్లో నేడు 1500 మంది విద్యార్థులకు అత్యున్నత, అంతర్జాతీయ స్థాయి విద్యా ప్రమాణాలు, బోధనా విధానాలు అమలు చేస్తూ పదవ తరగతి ఫలితాల ప్రభంజనం సృష్టించి విద్యాభిమానులచే మన్ననలు పొందడం ఆనవాయితీగా కొనసాగుతుంది. ప్రతి సంవత్సరం పోటా పోటీగా ఫలితాలలో ప్రతిభను చాటుతూ ముందుకు సాగడమే లక్ష్యంగా టీ కోటిరెడ్డి స్థాపించి నిర్వహిస్తున్న విద్యాసంస్థల ప్రత్యేకతగా ప్రశంసలు సొంతం చేసుకుంటున్నారు. అన్ని వర్గాల ప్రజలకు అనువైన ఫీజులతో అత్యుత్తమ ప్రమాణాలు పాటిస్తూ ఆహ్లాదకరమైన పాఠశాల ప్రాంగణంలో సువిశాలమైన తరగతుల మధ్య పాఠశాల నిర్వహణతో పాటు సుశిక్షితులైన, ఆధునిక నైపుణ్యాలు కలిగిన అధ్యాపకులచే విద్యా బోధన వీరి ప్రత్యేకత. విద్యార్థులకు కేవలం పాఠ్యాంశాలు బోధించడమే కాకుండా వారి అభిరుచులను తెలుసుకొని ఆయా రంగాలలో రాణించేలా ప్రత్యేక శిక్షణ అందిస్తూ అన్ని రకాల పోటీ పరీక్షలలో ఉత్సాహంగా పాల్గొని విజేతలుగా నిలిచేలా తీర్చిదిద్దడమే టివిఆర్ విద్యాసంస్థలు ప్రత్యేకతను చాటుకున్నాయి. ప్రాథమిక స్థాయి నుండే ఆధునిక పరిజ్ఞానం అందించాలనే దృఢ సంకల్పముతో అబాకాస్ తోపాటు కంప్యూటర్ విజ్ఞానమును పొందుటకు ప్రత్యేక శిక్షణ అందిస్తూ ప్రతి విద్యార్థికి పరిపూర్ణ పరిజ్ఞానమును అందించి సంపూర్ణ విజ్ఞానవంతులను తయారుచేసి దేశాభివృద్ధిలో తమ వంతు పాలుపంచుకునేలా సామాజిక దృక్పథాన్ని ఇనుమడింప చేయడం టి వి ఆర్ విద్యాసంస్థల చైర్మన్ కోటిరెడ్డి జీవిత లక్ష్యంగా ఎంచుకొని ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధతో తీర్చిదిద్దుతున్నారు, ప్రశంసలు పొందుతున్నారు.




## అధికారుల నిర్లక్ష్యం.. జోరుగా సాగుతున్న షెడ్డు నిర్మాణాలు

**మున్సిపల్ అధికారులపై ప్రజలు మండిపడుతున్న..**
**ఎందుకు నిర్లక్ష్యం వైఖరి..?**



**కీసర, ఆగస్టు 14, (నినాదం) :** కీసర మండలం, దమ్మాయి గూడ మున్సిపాలిటీ పరిధిలోని చిర్యాలలో అనుమతులు లేకుండా జరుగుతున్న ఓ అక్రమ షెడ్డు నిర్మాణం స్థానిక ప్రజల ఆగ్రహానికి కారణమవుతోంది. ఈసీఐఎల్ నుండి కీసర వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకుని భారీ స్థాయిలో షెడ్డు నిర్మాణం జరుగుతున్నప్పటికీ, మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు మండి పడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణంపై దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారికి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎటువంటి చర్యలూ తీసుకోలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. "ప్రధాన రహదారి పక్కనే ఇంత పెద్ద నిర్మాణం జరుగుతున్నా అధికారులకు కనిపించలేదా? లేక చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారా?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, వారిని ప్రోత్సహిస్తున్నారని ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ఇలాంటి అక్రమాలకు సహకరిస్తున్న స్థానిక అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు త్వరగా స్పందించి, ఈ అక్రమ షెడ్డు నిర్మాణాన్ని నిలిపివేయాలని కోరుతున్నారు.

### నవ చైతన్య స్కూల్లో ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**చేవెళ్ళ,ఆగస్టు 14 (నినాదం):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని నవ చైతన్య స్కూల్‌లో గురువారం ముందస్తుగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. కృష్ణ, గోపిక వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. స్కూల్ ప్రాంగణం పూలతో, కృష్ణ చిత్రాలతో అలంకరించారు. శ్రీకృష్ణుడి చిత్రపటా నికి పూజలు నిర్వహించారు. ఉట్టిగొట్టే ఆటలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.కృష్ణ రాధ నృత్యాలు ప్రేక్షకులను మంత్రముగ్ధులనుచేశాయి. తల్లిదండ్రులు, స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరై ఆస్వాదించారు.

# నిత్య 'జన గణ మన'

'పింగిళిని' మరువని జమ్మికుంట జనం
ఫలించిన ఏసిపి ప్రశాంత్ రెడ్డి ఆలోచన
ప్రపంచ స్థాయి కీర్తిగా జాతీయ గీతాలాపన
నేడు ఎనిమిదో వసంతంలోకి కార్యక్రమం





**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం) :** ప్రతి రోజూ జాతీయ గీతాన్ని ఆలపించాలనే ఉద్దేశంతో జమ్మికుంట పట్టణంలో నిత్య 'జన గణ మన' కార్యక్రమానికి అప్పటి సీఐ పింగిళి ప్రశాంత్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఆయన కాజీపేట ఏసీపీగా విధులు నిర్వర్తిస్తున్నారు. పింగిళి చేసిన వినూత్న ప్రయత్నం విజయవంతంగా కొనసాగుతోంది. ప్రతి ఒక్కరిలో దేశభక్తి భావన పెంపొందేలా చేయడం ఈ కార్యక్రమం ఉద్దేశం. జమ్మికుంట ప్రోగ్రామ్‌ను ఆదర్శంగా తీసుకునే రాష్ట్రం లోనే కాదు ఇతర రాష్ట్రాల్లో దేశ వ్యాప్తంగానూ పలు చోట్ల నిత్య 'జన గణ మన' కార్యక్రమాలు చేపట్టి.. ఇప్పటికీ కొనసాగిస్తుండటం విశేషం.

**విధిగా జాతీయ గీతాలాపన..**

జమ్మికుంట పట్టణంలో నిత్య 'జనగణమన' కార్యక్రమాన్ని 2017 ఆగస్టు 15న అప్పటి జమ్మికుంట పట్టణ సీఐ పింగళి ప్రశాంత్‌రెడ్డి ప్రారంభించారు. జమ్మికుంట పేరును జిల్లాలు రాష్ట్రాలు దాటి ప్రపంచస్థాయిలో గుర్తింపు తెచ్చారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటలకు పట్టణంలో జాతీయ గీతాన్ని ఆలపించడం విధిగా నిర్వర్తించారు. జమ్మికుంట పట్టణంలో జాతీయ గీతాలాపన మొదలైన వెంటనే 59 సెకండ్ల పాటు పట్టణంలోని ప్రజలు ఎక్కడికక్కడే నిలబడి జాతీయ గీతాలాపన చేయడం నిజంగా ఒక మహా యజ్ఞం అని చెప్పొచ్చు. ప్రశాంత్‌రెడ్డి జమ్మికుంట నుండి బదిలీపై వెళ్లినప్పటికీ ఇక్కడికి వస్తున్న పోలీసులు ఆ కార్యక్రమాన్ని నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. ప్రస్తుత సీఐ రామకృష్ణ, జమ్మికుంట పోలీసులు ఈ ప్రోగ్రామ్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు.

**'మున్సిపల్'కు అప్పజెప్పాలని రిక్వెస్టు**

కరీంనగర్ జిల్లాలోనే అతిపెద్ద వాణిజ్య కేంద్రంగా వర్ధిల్లుతున్న జమ్మికుంట పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణక కీలకం. జమ్మికుంట పోలీసులు తమ విధులు నిర్వహణలో ఇప్పటికే సవాలక్ష సమస్యలతో సతమతమవుతున్నారు. బందోబస్తు, ఇతర డ్యూటీలతో పాటు పై అధికారుల ఆదేశాల అమలు వంటివి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో 'జన గణ మన' ప్రోగ్రామ్ నిర్వహణ జమ్మికుంట మున్సిపాలిటీ వారికి అప్పజెప్పాలని పలువురు కోరుతున్నారు. తద్వారా ఏర్పాట్లు, ఇతర విషయాలకు సంబంధించి మున్సిపల్ సిబ్బంది ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటారని, కార్యక్రమం మరింత సజావుగా ముందుకెళ్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జమ్మికుంట నిత్య జాతీయ గీతాలాపనను ఆదర్శంగా తీసుకుని..ఆ తర్వాత జగిత్యాల, గోదావరి ఖని, మెట్‌పల్లి, హర్యానాలోని బనక్‌పూర్, షోలాపూర్, జమ్మూ కశ్మీర్, కేరళ, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి చోట్లలో నిత్య 'జన గణ మన' కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం విశేషం. కాగా, జమ్మికుంట పట్టణంలో మరింత చక్కగా ఈ ప్రోగ్రామ్ ముందుకు సాగాలంటే పోలీసు శాఖ వారికి ప్రస్తుతమున్న ఈ నిర్వహణ బాధ్యతలు మున్సిపాలిటీ వారికి అప్పజెప్పితే బాగుంటుందని పలువురు పేర్కొంటున్నారు.




# పెరుగుతున్న ధర్మపురి గోదావరిని పరిశీలించిన ఎస్పీ

**భారీ వర్షాలతో ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలి**



**జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 14( నినాదం) :** ధర్మపురిలో గోదావరి నదిలో పెరుగుతున్న నీటి ప్రవాహం నేపథ్యంలో జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్ గురువారం పరిశీలించి సంభంధిత పోలీసులకు, అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నది వద్ద ప్రస్తుత నీటి మట్టం, ప్రవాహం వేగం, సేఫ్టీ బారికేడ్లు, రక్షణ చర్యలను పరిశీలించారు. భారీ వర్షాల వల్ల ఎస్సారెస్పీ, కడెం ప్రాజెక్టుల నుండి నీటి ప్రవాహం కొనసాగుతున్న దృష్ట గోదావరి నీటి ప్రవాహం ఉదృతంగా ఉంటుందని, గోదావరి నది ప్రవాహాన్ని చూడడానికి, నదిలో దిగే ప్రయత్నాలతో, నది వద్ద సెల్ఫీలు, ఫోటోలు తీసుకోవడం చేస్తే ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు. నది వద్దకు ఎవరు వెళ్ళరాదని ఎస్పీ ప్రజలకు సూచించారు. ప్రజలు నీటి ఉధృతిని అంచనా వేయకుండా స్నానాలు చేయడానికి నది లోపలికి వెళ్లే ప్రయత్నం చేయవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, ఆలయ అధికారులు సిబ్బంది ఎల్లప్పు డూ అలర్ట్ గా ఉండాలని, వరద పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిం చాలని, ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా అప్రమత్తం చేయాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ వెంట ధర్మపురి సి.ఐ రామ్ నరసింహారెడ్డి, ఎస్.ఐ ఉదయ్ కుమార్, ఆలయ చైర్మన్ రవీందర్, ఈవో శ్రీనివాస్, తహసీల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## జిల్లా ప్రాథమిక సహకార సంఘాల
# పదవీకాలం పొడిగింపు




**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం) :** కరీంనగర్ జిల్లా కేంద్ర సహకార (డిసిసిబి) బ్యాంక్ ప్రాథ మిక సహకార (పిఏసి ఎస్) సంఘాల పదవి కాలాన్ని పొడిగి స్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సహకార సంఘాల పాలకవర్గం పదవి కాలం ఈనెల 14 వ తేదీ తో ముగుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. తెలంగాణ సహకార సంఘాల చట్టం 1964 ప్రకారం సెక్షన్ 32 (7) ఏ కింద మరో ఆరు నెలల పాటు పాలకవర్గాల పదవీ కాలాన్ని ప్రభుత్వం పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో జిల్లాలోని అన్ని సహకార సంఘాల పదవీకాలం మరో ఆరు నెలల పాటు ఉంటుంది.

# పదేళ్ల తర్వాత సొంతింటి కల నెరవేరినవేళ

పండగలా గృహ ప్రవేశ వేడుకలు
కాంగ్రెస్ ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
ఇందిరమ్మ ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న ప్రణవ్



**జమ్మికుంట, ఆగస్టు 14 (నినాదం) :** పదేళ్ల నిరీక్షణ తర్వాత సొంతింటి కల నెరవేరడంతో లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం వెల్లివిరుస్తుందని,కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు నిజమైన లబ్ధి చేకూరుతుందని దానికి నిదర్శనం ఇందిరమ్మ ఇళ్లు అని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం నాడు నియోజకవర్గంలోనే మొట్ట మొదటి సారిగా వీణవంక మండలం శ్రీరాములపేట గ్రామంలో పైలెట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదా రుడు దేవునూరి రాజేందర్ గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా లబ్ధిదా రులు ఒకింత ఉద్వేగానికి లోనయ్యారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే సొంతిల్లు నిర్మించుకో వడానికి కృషి చేసిందని,దీనికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి,మంత్రులు,నియోజకవర్గ ఇంచార్జీ ప్రణవ్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ప్రణవ్ మాట్లాడుతూ నియోజకవర్గంలోనే మొట్ట మొదటి గృహ ప్రవేశ కార్యక్రమానికి హాజరవ్వడం సంతోషంగా ఉందని,మంజూరు అయిన ఇళ్లు దాదాపు పూర్తి కావస్తున్నాయని,పదేళ్లలో ఒక్కటంటే ఒక్క ఇల్లు కూడా బిఆర్ఎస్ ప్రభుత్వం ఇయ్యలేదని,ప్రజా ప్రభుత్వం వచ్చిన వెంటనే ముగ్గు పోసి నేడు గృహ ప్రవేశ కార్యక్రమం జరుగుతుందని ఇది పనిచేసే ప్రజాప్రభుత్వమని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ళతో పాటు రానున్న రోజుల్లో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వాటి ఎంపిక ప్రక్రియ కొనసాగుతుందని నియోజకవర్గానికి ఇచ్చిన 3500 ఇళ్లతో పాటు,అదనంగా మరో వెయ్యి ఇళ్లు కూడా గుంట భూమి లేని నిరుపేదలకు మంజూరు చేస్తామని అన్నారు.రేషన్ కార్డులు, సన్న బియ్యం,మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం,రైతు భరోసా,బోనస్,రుణమాఫీ చేసి చూపించామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో ఘనంగా
# ముందస్తు శ్రీకృష్ణాష్టమి ఉత్సవాలు



**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** శ్రీకృష్ణుని లీలలు చాలా మహిమాన్విత మైనవని, ఆనందాన్ని కలిగిస్తాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి కరీంనగర్ లోని కొత్తపల్లిలో ని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల, వావిలాల పల్లిలో అల్ఫోర్స్ ట్రైనీ టాట్స్ , అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్ట్, కిసాన్ నగర్ లో అల్ఫోర్స్ హై స్కూల్, భగత్ నగర్ లో అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్, మంకమ్మతోటలో గల అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ లో వేడుకగా నిర్వహించినటువంటి ముందస్తు శ్రీ కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు..ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో అందంగా అలంకరిం చినటువంటి శ్రీకృష్ణుని విగ్రహానికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వివిధ పూలమాలలను సమర్పించి కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, మనదేశంలోనే కాకుండా ప్రపంచంలో ఈ పండుగను వేడుకగా జరుపుకుంటారని చెప్పారు. శ్రీకృష్ణుని చరిత్ర చాలా విశిష్టమైనదని, ధర్మము గురించి తెలిపినటువంటి విషయాలు ఆలోచింప చేస్తాయని వారు చెప్పారు.శ్రీకృష్ణాష్టమిని గోకులాష్టమి జన్మాష్టమని కూడా పిలుస్తారని, శ్రావణ మాసం కృష్ణపక్షంలోని 8వ రోజున వేడుకలను చాలా వైభవంగా నిర్వహించు కోవడం జరుగుతుందని చెప్పారు. కృష్ణాష్టమి పరిష్కరించుకుని పలు ఆలయాల్లో శ్రీకృష్ణుని విగ్రహాలకు వివిధ రకాల ద్రవ్యాలతో అభిషేక కార్యక్రమాన్ని చాలా వైభవపేతంగా నిర్వహిస్తారని మరియు స్వామివారిని ఉయ్యాలలో వేసి ఊపుతానని ఈ ఘట్టం అపూర్వమైనదని అనందాన్ని ఇస్తుందని వారు చెప్పారు.చిన్నారులందరు శ్రీకృష్ణ వేషధారణలో సమూహంగా ఏర్పడి ఉట్టి వేడుకలలో పాల్గొంటారని ముఖ్యంగా శ్రీ కృష్ణ జన్మస్థలమైన మధుర లో వారం రోజులపాటు సందడిగా ఈ కార్యక్రమాలను వేడుకగా నిర్వహించడమే కాకుండా పలు భజనలు కీర్తనలను, శ్రీకృష్ణ వైభవాన్ని తెలిపినటువంటి చరిత్రను చదువుతారని పూర్తి చేశార, స్త్రీలు దాండియా ఆడుతూ పురుషులందరూ వివిధ రకాల నృత్యాలతో స్వామివారిని పూజిస్తారని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏసీపీ, సీఐలను మర్యాదపూర్వకంగా
# కలిసిన టీఎన్జీవోలు



**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** టీఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో, కరీంనగర్ రూరల్ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్, వన్‌టౌన్ సీఐగా పదవి బాధ్యతలు చేపట్టిన ఎల్. రామచంద్రరావు ను టీఎన్జీవోల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నూతన బాధ్యతలు స్వీకరించిన ఇద్దరు అధికారులకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ప్రజాసేవలో మరింత ప్రతిష్టాత్మకంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంఘం లక్ష్మణరావు కేంద్ర సంఘం నాయకులు గూడ ప్రభాకర్ రెడ్డి నాగుల నరసింహస్వామి సర్దార్ హర్మేందర్ సింగ్ సందీప్ రావు జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి రమేష్ గౌడ్ కరీంనగర్ పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్ 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి కార్యదర్శి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల శుద్ధి.. తిరంగా ర్యాలీ

ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు
బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర




**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా తిమ్మాపూర్ మండల బిజెపి శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున రామకృష్ణ కాలనీలోని మహాత్మ జ్యోతిరావు పూలే, అంబేద్కర్ విగ్రహాల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం తిరంగా ర్యాలీ చేపట్టారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులుమాట్లాడుతూ, ఆపరేషన్ సింధూర్ విజయానికి ప్రతీకగా పంద్రాగస్టు వేడుకలు నిర్వహించుకొని , ప్రతి ఒక్కరు తమ ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. పార్టీ సూచన మేరకు ప్రజలతో కలిసి తిరంగా కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు.ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ విజయం దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే సింధూర్ ఆపరేషన్ , భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వెరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే ఆపరేషన్ సింధూర్ పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, ఆగస్టు 15న ఆ దిశగా కార్యక్రమాలను చేపడుతుందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. పార్టీ ఆధ్వర్యంలో తిరంగా ప్రోగ్రాములు చేపట్టాలని సూచించిన నేపథ్యంలో ఆగస్టు 15 న నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. ముఖ్యంగా పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు మైపాల్ రెడ్డి మాజీ జెడ్పిటిసి ఎడ్ల జోగిరెడ్డి బీజేవైఎం జిల్లా ఈసీ మెంబర్ బండి సాగర్, మండల ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వేల్పుల ఓదెలు కిషన్ మోర్చా జనరల్ సెక్రెటరీ బుర్ర శ్రీనివాస్ చింతం లక్ష్మణ్ కామెర వెంకటేష్ భూత్ అధ్యక్షుడు కోతి రాజు పల్లె శ్రీనివాస్ రెడ్డి బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.. ప్రోగ్రాం అనంతరం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో పర్లపల్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల తిరంగా ర్యాలీ ప్రోగ్రాం జరిగింది. ఇంటిపై, వాణిజ్య సముదాయ భవనంపై జాతీయ జెండా ఎగరవేసిన బొంతల కళ్యాణ్ చంద్ర హర్ ఘర్ తిరంగా అభియాన్ ప్రోగ్రాం లో భాగంగా గురువారం రోజున అలుగునూరు లోని శ్రీ వెంకటేశ్వర కాలనీ గల నివాస గృహంపై, రామకృష్ణ కాలనీ , సుభాష్ నగర్ లో గల వాణిజ్య సముదాయ భవనంపై బొంతల కళ్యాణ్ చంద్ర జాతీయ జెండా ఎగరవేశారు.

# ముమ్మరంగా వాహన తనిఖీలు



**వెల్గటూర్,ఆగస్ట్14(నినాదం):** మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గురువారం సాయంత్రం ఎస్ఐ ఉమాసాగర్ తన సిబ్బంది తో కలిసి విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు.రాష్ట్ర రహదారి పై వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు నిర్వహించారు. తనిఖీలలో భాగంగా సరైన వాహన ధ్రువ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ లేనివారికి జరిమానా విధించారు. అలాగే వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.మద్యం తాగి వాహనాలు నడపకూడదని,వాహన ధ్రువపత్రాలు ఎప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలని, హెల్మెట్ విధిగా ధరించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానా విధించడమే కాకుండా జైలుకు కూడా వెళ్లాల్సి వస్తుందని,మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ ఉమా సాగర్ హెచ్చరించారు.తనిఖీలలో పోలీస్ సిబ్బంది కుమార్,నరేష్, వెంకటేష్,మల్లేష్, హెూంగార్డు కమలాకర్, పాల్గొన్నారు.

## సరస్వతీ శిశు మందిర్ స్కూల్‌లో
# విష్ణు సహస్రనామ పారాయణం



**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** స్థానిక కరీనగరంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో విష్ణు సహస్రనామ పారాయణం నిర్వహించడం జరిగింది. విశ్వాస్ విశ్వ విష్ణు సహస్ర నామ సంస్థాన్ మాధురి, వనజ, రజిత రెడ్డి, కవిత, భాగ్యలక్ష్మి, నీరజ, రజిత, శాలిని, లావణ్య, సంధ్యారాణి, శ్రీజ వీరు సహస్రనామాలు పారాయణం చేస్తూ విద్యార్థులతో చేయించడం జరిగింది. ఇలాంటి కార్యక్రమాలని నిర్వహించడం పై డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, ఇంజనీర్ కోల అన్నారెడ్డి,ఎలగందుల సత్యానారాయణ, మేచినేని దేవేందర్ రావు, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, గోలి పూర్ణచందర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, పులాల శ్యామ్, కొత్తూరి ముకుందం, గట్టు రాం ప్రసాద్, నడిపెల్లి దీన్ దయాల్ రావు, అప్పిడి వకులాదేవి, తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## పోలీస్ కమిషనరేట్‌లో
# నూతన లోగో ఆవిష్కరణ

**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌కు కొత్త లోగోను ప్రతిపాదిస్తూ, ఈ లోగో మార్పునకు రాష్ట్ర డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన లోగో రూపకల్పనను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రతిపాదించారు.కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ భద్రత, శాంతిభద్రతల సంరక్షణలో నిబద్ధతను సూచించేలా ఈ లోగోను రూపొందించారు. ఈ లోగోలో డేర్స్, వైన్స్ అనే పదం ఉంటుంది, ఇది ధైర్యం చేసేవాడు గెలుస్తాడు అని తెలుపుతుంది. లోగోలో కనిపించే అశోక చక్రం, నాలుగు సింహాల చిహ్నం దేశభక్తిని, శక్తిని, ప్రజల పట్ల నిబద్ధతను ప్రతిబింబిస్తాయి.నూతన లోగో గురించి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం గారు మాట్లాడుతూ, "కొత్త లోగో కమిషనరేట్ పోలీసులలో ఒక కొత్త స్ఫూర్తిని, ప్రజల పట్ల మరింత జవాబుదారీతనాన్ని తీసుకు వస్తుంది. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణకు మేము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటాం అని పేర్కొన్నారు. రాష్ట్ర డీజీపీ జితేందర్ ఈ నూతన లోగో ప్రతిపాదనకు ఆమోదం తెలిపి, ఉత్తర్వులు జారీ చేయడంతో ఇది అధికారికంగా అమల్లోకి వచ్చింది.ఈ కొత్త లోగో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్లోని అన్ని యూనిఫాంలు, వాహనాలు, అధికారిక పత్రాలపై ఉపయో గించబడుతుందని పోలీస్ కమీషనర్ తెలిపారు.

## పారమిత విద్యాసంస్థలలో
# ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**కరీంనగర్, ఆగస్టు 14(నినాదం) :** స్థానిక నగరం లోని పారమిత విద్యాసంస్థలల్లో శ్రీ కృష్ణుడి జన్మదినాన్ని పురస్కరించుకుని ఘనంగా శ్రీకృష్ణ జన్మా ష్టమి వేడుకలు ఘనం గా జరిపారు. ఈ సందర్భంగా చిట్టిపొట్టి చిన్నారులు శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో రాగా పాఠశాల ప్రాం గణమంతా పండగ వాతావరణం నెలకొంది.ఈ అందమైన చిన్నారులు వాసుదేవుని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేసి వేడుకలకు సాంప్రదాయ హంగులు అద్దారు. జన్మాష్టమి సందర్భంగా జరిగిన ఉట్టి పోటీల్లో చిన్నారి కృష్ణులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉట్టి కొడుతుంటే మిగతా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల చైర్మన్ డాక్టర్ ఈ. ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఈ జన్మాష్టమి నుండి మీ ఒత్తిళ్లు, చింతలన్ని తొలగి మీకు ప్రేమ, శాంతి ఆనందాన్ని ప్రసాదించాలని,గీతను అనుసరించి ఫలితాన్ని ఆశించకుండా ఏకాగ్రతతో ఇష్టపడి పని చేయాలని నేటి యువత దీనిని దైనందిన జీవితంలో అన్వయించుకొని ముందుకు సాగాలని శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల డైరెక్టర్స్ అనూకర్ రావు, ప్రసూన, రశ్మిత,రాకేశ్, వి.యు.ఎం.ప్రసాద్, టి.యస్. వి. రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్,బాలాజీ, కవితా ప్రసాద్, గోపీకృష్ణ,ఎం. శ్రీకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
BALANAGAR - JADCHERLA ROAD
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
14.11.2025 నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

Muthoot Finance Ltd
Elevated Ground Floor, H No: 9-37-T3,
Balanagar Village, Balanagar Mandal,
Mahabubnagar District, Telangana State,
Pin - 509202.
Phone No - 9188902865, 07994513544, 9288016660.
Email id - mgjad5017@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise

IN THE COURT OF THE HON'BLE
III-ADDL. JUNIOR CIVIL JUDGE,
MEDCHAL-MALKAJGIRI DISTRICT,
AT :: KUSHAIGUDA
O. S. No. 539 of 2021

Between:-
N. Prabhakar Reddy .....Plaintiff
AND
Bathini Narsimhulu. .....Defendant

To,
Sri. Bathini Narsimhulu,
S/o. B. Abbaiah, aged about 52 years, Occ: Business, R/o. H.No.30-225/4/8, Old Safilguda, Neredmet, Malkajgiri, Hyderabad-500 056 ......Defendant

Whereas the plaintiff has filed the above suit for Specific Performance against defendant, in which the Hon'ble Court was passed orders to serve substitute service of summons to the defendant in the above suit. Hence you are here by directed to be present before the Court on **04.09.2025, at 10.30 A.M.**, either in person or through Advocate, failing which the matter will be decided exparte against you.

(BY ORDER OF THE COURT)
M/s. KOMATI REDDY ANJI REDDY
ADVOCATE
H.No.4-111/3, First Floor, Lalitha Complex, Rampally X Road, Nagaram (V), Keesara (M), Medchal-Malkajgiri Dist.- 500 083
Phone No : 9542 875 129.

IN THE COURT OF THE HON'BLE MACT CUM VIII ADDITIONAL DISTRICT AND SESSIONS JUDGE, RANGA REDDY DISTRICT:
AT: L.B. NAGAR
O.P.NO. 257 of 2024

Between:
Pothuraju Jangamma and others ...Petitioner
AND
Mallesham @Mallesh and others ... Respondents

To
1.Mallesham @ Mallesh, S/o. Laxmaiah,Age: 27 years, Occ: DriverR/o. Press Colony, Karmanghot,Saroornagar, R.R. District.Owner cum rider of motor cycle no. TS07HQ0788. (Respondent no.1)

Whereas the above named Petitioner filed the above O.P. for Compensation U/s. 166 MV ACT against You and another and the matter is posted for appearance and counter, if any. Hence you are hereby Required to appear before this Hon'ble Court on 04-09-2025 at 10.30 A.M. either in person or through an Advocate, duly instructed by you, failing which the matter will be decided on merits, by setting you exparte.

/By order of the Court //
M/S. S. RAVINDER REDDY
Advocate
9-13/1C, Reddy Colony, Champapet, Hyderabad.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE:
CITY CIVIL COURT AT HYDERABAD
O.S. No. 2775OF2025

BETWEEN:
Loushi Agarwal& 3 others, . . . Plaintiffs
AND
The TahsildarNampally Mandal and All Concerned . . . Defendants

To
ALL CONCERNED

The abov named Plaintiffs filed a Suit for Declaration of Legal Heirs on the file of the Hon'ble II Addl. Junior Civil Judge. City civil Court Hyderabad vide O.S.No. 2775 OF 2025 and the Hon'ble Court issued a Notice to All Concerned in the above Suit for information purpose.

Take Notice that the above said Case posted on 19-08-2025 at 10:30 A.M. for your appearances. Anyone who related to thew above case are hereby called upon to appear in the Court on the above said date in person or through Advocate, otherwise the case will be heard and decided Ex-Parte.

( BY ORDER OF THE COURT)
Sd/-

GARLAPATI PRASHANTH (TS/514/2021),
KAVITHA VOJJALA (TS/1049/2020)
ADVOCATES

H.No. #33/B, 1ST Floor, Banjara hills, Road No.2, Hyderabad-500 034, Telangana,
Mobile: +919885080855, 9030444453
email: prashanthadv211@gmail.com

## స్వాతంత్ర్య వేడుకలకు ఎమ్మెల్సీ పట్నం రాక



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 14 (నినాదం) :** ఆగస్టు 15వ తేదీన వనపర్తి జిల్లాలో జరి గే స్వాతంత్ర్య దినోత్స వ వేడుకలకు ముఖ్య అతిది గా ఎమ్మెల్సీ, చీఫ్ విప్ పట్నం మ హేందర్ రెడ్డి హాజరు కానున్నారు. వనపర్తి జిల్లా ఐడిఓసీ ఆవరణ లో ఆగస్టు 15న నిర్వహించనున్న 79వ స్వాతం త్ర్య దినోత్సవ వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించ నున్నారు. ఉదయం 9:30 గంట లకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ప్రజలను ద్దేశించి ప్రసంగించను న్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరించ నున్నారు.


# టోల్ పాస్.. ఆఫర్ అదుర్స్

**రూ 3 వేలతో 200 ల ఫ్రీ టోల్స్**

**వాహనదారులకు తీపి కబురు.**

**79 ఇండిపెండెన్స్ డే సందర్భంగా' ఎన్‌హెచ్‌ఎఐ 'ప్రకటన**

**వాహనదారులు వినియోగించుకోవాలి: ప్రాజెక్ట్ డైరెక్టర్ అజయ్ మాణికుమార్**



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు14 (నినాదం) :** వాహనాదారులు ఎప్పుడెప్పుడా అని వేచి చూస్తున్న సువర్ణ అవకాశం జాతీయ రహదారుల సంస్థ ఆచరణలోకి తీసుకొచ్చింది. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వాహనాదరులకు నూతన టోల్ విధానాన్ని రూపొందించింది. కేవలం రూ3 వేల వార్షిక రుసుము తో 200 టోల్ ప్రవేశాలకి అనుమతిని జారీ చేసింది. దేశంలోని జాతీయ రహదారుల, ఎక్స్‌ప్రెస్ హైవే లపై వర్తింపు అయ్యేలా ఆగస్టు 15 ఉదయం 00 గంటల నుంచి అమల్లోకి రానున్న నూతన సదుపాయం తో సొంత వాహనాలు, కార్, జీప్, వ్యాన్ లకు ఎంతగానో మేలు జరుగుతుందని మంచిర్యాల ప్రాజెక్ట్ డైరెక్టర్ అజయ్ మణికుమార్ తెలిపారు.

**ఇవీ వార్షిక పాస్ విధానాలు .....**

ఫాస్ టాగ్ లో ఆక్టివేట్ చేయబడ్డ వార్షిక పాస్ కేటాయించబడ్డ జాతీయ రహదారి, జాతీయ ఎక్స్‌ప్రెస్ వే ప్లాజాలలో ఒక సంవత్సరం లేదా 200 ట్రిప్పులకు ఉచితంగా ప్రయాణించడానికి అనుమతినిస్తుంది. ప్రతి ట్రిప్పుకు ఎంట్రీ, ఎగ్జిట్ ఒకే ట్రిప్పు లాగ లెక్కింపబడుతుంది. వినియోగదారులు రుసుము లేని విధమైన వార్షిక పాస్ ఆగస్టు 15 నుంచి అమలులోకి రాబోతున్నట్లు ఎన్ హెచ్ ఎ ఐ ప్రకటించింది .

ఈ వార్షిక పాసుని రాజ్ మార్గ్ యాత్ర మొబైల్ అప్లికేషన్, ఎన్ హెచ్ ఎ ఐ వెబ్సైట్లో మాత్రమే ఆక్టివేట్ చేయబడుతుంది. వాహన సంబంధిత పాస్ టాగ్ అర్హత ధ్రువీ ధృవీకరించబడ్డ తర్వాత వార్షిక పాస్ ఆక్టివేట్ చేయబడుతుంది. రుసుము చెల్లించిన రెండు గంటల లోపే సంబంధిత రిజిస్టర్ పాస్ టాగ్ అమల్లోకి వస్తుంది. ఏ ఒక్క వాహనదారుడు కొత్త పాస్ టాగ్ తీసుకోవాల్సిన అవసరం లేదు. వార్షిక రుసుము చెల్లించిన వెంటనే పాత పాస్ టాగ్ సాధారణ పాస్ లానే పనిచేస్తుంది. వార్షిక పాస్ యాక్టివేషన్ తేదీ నుండి ఒక ఏడాది లేదా 200 ట్రిప్పులు లావాదేవీలకి చెల్లుబాటు అవుతుంది. ఒక సంవత్స రం తర్వాత లేదా 200 వందల ట్రిప్పులు వినియోగించబడ్డ తర్వాత సాధా రణ ఫాస్ట్ ట్యాగ్ లాగానే పని చేస్తుంది. వాణిజ్య పరమైన వాహనాలకు ఇది వర్తింపజేయదు. ఏ వాహనా నికైతే వాహన నంబర్తో లింక్ చేయబడుతుందో ఆవాహనా నికి మాత్రమే ఇది వర్తింప జేస్తుంది. వినియోగించబడ్డ లావాదేవీలు రాజ్ మార్గ్ యాత్ర యాప్ ద్వారా పరిశీలన చేసుకోవచ్చు. ఈ వార్షిక రుసుము విధానం తప్పనిసరి కాదు ఇప్పటికే ఉన్న పాస్ టాగ్ వ్యవస్థ యధాతధంగా పనిచేస్తూనే ఉంటుంది. మొదటి దశలో యాప్, వెబ్సైట్ ద్వారా రూ 3 వేల రూపాయలు చెల్లింపు చేయడం ద్వారా మాత్రమే వార్షిక పాస్ ను ఆక్టివేట్ చేయవచ్చు పాస్ట్ టాగ్ లో ఉన్న పాత బాలన్స్ ఈ నూతన విధానాలకు వర్తింప జేయదని సొంత వాహన దారులకు ఈ నూతన టోల్ విధానం ఎంతగానో ఉపయోగప డుతుందని అజయ్ మని కుమార్ తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేత



**కమలాపూర్ ఆగస్టు 14 (నినాదం) :** మండలంలోని గూడూరు గ్రా మానికి చెందిన కొండపాక మ హేష్ ఈ మధ్య లో గుండెపో టుకు గుర్తై మృ తి చెందారు. ఆయన నిరుపేద కుటుంబానికి చెందిన మహేష్‌కు భార్య, 3 సంవత్సరాల కుమారుడు, 5 నెలల కుమార్తె ఉన్నారు. అదే గ్రామంలో మహేష్ ప్రజ్వల యూత్ అసోసియేషన్లో సభ్యులుగా ఉన్నారు. యూత్ సభ్యులు గురువారం మహేష్ చిత్రపటానికి నివాళులర్పించారు. అసోసియేషన్ లో మహేష్ వాటాతో కలిపి 65 వేల రూపాయలు సేకరించారు. అందు లో 50 వేల రూపాయలను మహేష్ కు మార్తె పేరున పోస్టాఫీసులో ఫిక్స్ డిపా జిట్ చేశారు. 15 వేల రూపాయలు కు టుంబ సభ్యులకు అందజేశారు. సభ్యులందరూ మహేష్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు పట్టణ ప్రముఖుల సహకారం ఎనలేనిది

**నేరాల నియంత్రణకే అధునాతన సీసీ కెమెరాలు**

**ఎస్పీ కిరణ్ ఖరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ**




**భూపాలపల్లి, ఆగస్టు 14 (నినాదం):** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో నిఘా నేత్రాల ఏర్పాటు కోసం పట్టణ పుర ప్రముఖులు ప్రజాప్రతి నిధులు అందించిన సహకారం ఎనలేనిదని, నేరాల నియంత్రణకే సీసీ కెమెరాలు ఎంతగానో దోహ దం చేస్తాయని జయశంకర్ భూపా లపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాల యంలో జిల్లా కేంద్రంలోని వ్యాపార సముదాయాలు, చాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులు, వివిధ వ్యాపార సంస్థలు, జెన్కో సహకా రంతో ఏర్పాటు చేసిన 160 సీసీ కెమెరాలను ఎస్పీ కిరణ్ ఖరే ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడు తూ ఎమ్మెల్యే సత్యనారాయణ రావు, జెన్కో, జిల్లా కేంద్రంలోని వివిధ వ్యాపార వాణిద్య, దాతల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. నేరాలను తక్షణమే పరిష్కారించడానికి సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయో గపడుతాయ న్నారు. భూపా లపల్లి జిల్లాలో గతంలో ఉన్న సీసీటీవీ కెమెరాల కన్నా అత్యంత ఆధునిక టెక్నాల జీతో కూడిన కెమెరాస్ ఇన్స్టాలే షన్ చేశామని, రేగొండ నుంచి కాలేశ్వరం వరకు నిఘా నేత్రం ద్వారా నిఘా ఉంటుందని పేర్కొ న్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రతి ఒక్కరు ముం దుకు రావా లనీ ఎస్పీ కోరారు. అనంతరం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ నేరాల అదుపు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్ల డించారు. మిస్టరీ కేసులను చేధిం చటంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తు న్నాయని అన్నారు. పట్టణంలోనే కాదు గ్రామాల్లో సైతం నేరాల కట్టడికి సీసీ కెమెరా లు వినియోగించాలన్నారు. జిల్లా కేంద్రంలో దొంగతనాలు జరుగుతున్నాయని, నేరాలను అరికట్టడా నికి సిసి కెమెరాలు చాలా ముఖ్యమని, ప్రతి చోట సీసీ కెమెరాలు ఉంటే దొంగతనాలు అరికట్టడం తొందరగా జరుగుతుం దని అన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో పోలీస్ శాఖకు తమ సంపూర్ణ సహకారం ఉంటుందని అన్నారు. నా యకులు వ్యాపారవేత్తలు దాతలు సీసీ కెమెరాల ఏర్పాటుకు ముం దుకు రావాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ నరేష్ కుమార్, సింగరేణి జిఎం రాజేశ్వర్ రెడ్డి, పట్టణ ఛాంబర్ అఫ్ కామర్స్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ రాంచంద్ర రావు, డా.కిరణ్, డిఎస్పి సంపత్ రావు, సీఐ నరేష్ కుమార్, జిల్లా పరిధిలోని సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.































## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కరెంట్ షాక్

**తృటిలో తప్పిన భారీ ప్రమాదం**

**హుటా హుటిన ఆసుపత్రికి తరలింపు**



**మహాదేవపూర్ ఆగ స్టు 14, ( నినాదం):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముందస్తు ఏర్పాట్లు చేస్తుండగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల విద్యార్థులు కరెంట్ షాక్ కు గురయ్యారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు పాఠశాల భవనం పై ఉన్న జెండాను తీసుకురావడానికి ఎనిమిదవ తరగతి చదువుతున్న నవనీత్, శ్రీరామ్, ఆరవ తరగతి చదువుతున్న రామ్ చరణ్ తోపాటు పాఠశాల స్కావెంజర్ భవనంపైకి ఎక్కారు. కాగా పాఠశాల భవనం పై వున్న జెండాను తీసుకువచ్చే క్రమంలో భవనం పై ఉన్న విద్యుత్ తీగలకు తగలడంతో ఒకేసారి విద్యార్థులతో పాటు స్కావెంజర్ విద్యుత్ షాక్ కు గురై భవనం పై కుప్పకూలారు. వెంటనే అది గమనించిన పాఠశాల ఉపాధ్యాయులు వారిని హుటాహుటిన స్థానిక సామాజిక ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన చికిత్స కోసం భూపాలపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించారు.

## రోడ్డు పై అడ్డగోలుగా పార్కింగ్



**మిర్యాలగూడ ఆగస్టు 14 (నినాదం):** నిత్యం రద్దీగా ఉండే రోడ్డు...ఈ రోడ్డు గుండా ప్రతిరోజు స్కూల్ కి వెళ్లే బస్సు లు, ప్రభుత్వ హాస్పటల్ కి వెళ్లే అంబులె న్సులు ఏదో ఒక పని నిమిత్తం వాహనదా రులు ప్రజలు వెళ్తూ ఉంటారు. పెరుగు తున్న ప్రజల దృశ్య వాహన దారుల రద్దీ ఎక్కువగా ఉంటుందని గత ప్రభుత్వంలో మున్సిపల్ అధికారులు చిన్నగా ఉన్నటు వంటి ఈ రోడ్డును, ఇరువైపులా షాపులు, డబ్బాలను ఖాళీ చేయించి లక్షల రూపా యలు ఖర్చు చేసి రోడ్డు వెడల్పు చేసి రోడ్డు వేశారు. ఇటు రోడ్డుపై నివసించే వారి జీవనాధారాన్ని తీసివేసి,ఈ రోడ్డు వెడల్పు ను వైష్ణవి హొటల్ వారి పార్కింగ్ కోసమే చేసినట్టుగా వాహనాల ను, కార్లను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేస్తూ వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నారు. వాహనదారులు ప్రజలు ఏమైపోతేనే వారికి పట్టనట్టు వ్యవహరించడం పలు మార్లు పోలీసులు అధి కారులు తెలియజేసినప్పటికీ వా రు తీరు మార్చుకోవటం లేదు.

నినాదం
నిఖార్సైన ఉద్యమ జర్నలిజం



## స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు14(నినాదం):** స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెద్దపల్లి జిల్లాలో ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో చేస్తున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఏర్పాట్లను అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,ఆగస్టు 15 న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ వేడుకలకు తెలంగాణ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ మహమ్మద్ ఒబేదుల్లా కోత్వాల్ సాహెబ్ ముఖ్య అతిథిగా హాజరు అవుతారని,ఉదయం 9.25 గంటలకు ముఖ్య అతిథి కలెక్టరేట్ కు చేరుకుంటారని,ఉదయం 9.30 గంటలకు జాతీయ పతాకావిష్కరణ, జాతీయ గీతాలపన కార్యక్రమాలు ఉంటాయని అన్నారు. ఉదయం 9.33 నుంచి 9.45 వరకు గౌరవ వందల స్వీకారం,పరేడ్ ఉంటుందని,అనంతరం ముఖ్య అతిథి తన సందేశం అందిస్తారని కలెక్టర్ తెలిపారు. అనంతరం ఉద్యోగస్తులకు ప్రశంసా పత్రాల పంపిణీ కార్యక్రమం ఉంటుందని అన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు పకడ్బందిగా పూర్తి చేయాలని,సౌండ్ సిస్టం, విద్యుత్ సరఫరా,డయాస్,టెంట్, బ్యారికేడ్లు వంటి ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**-ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణం మంజూరు చేయాలి**



**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం):** నిర్దేశిత లక్ష్యం ప్రకారం మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజ్ రుణాలు 100% మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణాభివృద్ధి శాఖ పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,సెర్ఫ్ కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు స్త్రీ నిధి,బ్యాంకు లింకేజీ రుణ లక్ష్యాలను 100% పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. స్వశక్తి మహిళా సంఘాలు తీసుకున్న రుణాలు ఎన్.పి.ఏ కాకుండా 100 శాతం రుణ చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకానికి ఎంపిక చేసిన లబ్దిదారుల్లో మహిళా సంఘాల సభ్యులు ఉంటే ఇంటి నిర్మాణానికి లక్ష రూపాయల రుణం అందించాలని,ఈ ప్రక్రియ ఆగస్టు నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆగస్టు 26న విదేశాలలో ఉపాధి అవకాశాల పై కలెక్టరేట్ లో టామ్ కామ్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని, దీనిని జిల్లాలోనే నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకునేలా మహిళా సంఘాల ద్వారా గ్రామాలలో విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. న్యాక్ ద్వారా సినిమా రంగంలో సినిమా ఫోటోగ్రఫీ,డబ్బింగ్ వాయిస్ ఓవర్, సౌండ్ రికార్డింగ్,నిర్మాణ రంగంలో ఫిట్టర్, ప్లంబర్,ఎలక్ట్రిషియన్ వంటి కోర్సులు అందుబాటులో ఉన్నాయని, వీటికి ఆసక్తిగల యువతను గుర్తించి వారికి శిక్షణ అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని,అదనపు డి.ఆర్.డి.ఒ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేద బిడ్డల చదువంటే మంత్రికి చులకన

**కక్షతోనే డిగ్రీ కళాశాలను దూరంగా కట్టించిండ్లు**

**ఎవరూ ప్రయోజకులు కాకూడదన్నదే వాళ్ల ఆలోచన**

**కుట్రలు కుతంత్రాలు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబం**

**కేసుల్లో ఇరికించే ప్రయత్నాలకు భయపడేది లేదు : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని ఆగస్టు 14 (నినాదం):** బడుగు బలహీనవర్గాల బిడ్డలు చదువు కునే డిగ్రీ, జూనియర్, ప్రైమరీ, అంగన్‌వాడి కేంద్రాలంటే మంత్రికి చులకనేనని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ అన్నారు. గురువారం మంథని మండలం మల్లెపల్లి శివారులోని ప్రభుత్వ డిగ్రికళాశాలను ఆయన సందర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆనాడు డిగ్రి కళాశాల మంజూరీ చేయాలని మంథని కి చెందిన కొండెల మారుతి ఆమరణ నిరాహార దీక్ష చేపట్టితే ప్రభుత్వం మంజూరీ చేసిందన్నారు. బీదబిడ్డలు చదువుకుని ప్రయోజకులు అవుతారని, అలాంటిది జరుగకూడదనే ఆలోచనతోనే ఊరికి దూరంగా ఏర్పాటు చేయించిన చరిత్ర మంత్రిదేనని ఆయన ఆరోపించారు. ఎక్కడ ప్రసంగించినా మంథనికి జేఎన్‌టీయూ, పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలను తీసుకువచ్చానని మంత్రి గొప్పలు చెప్తుంటారని, జేఎన్‌టీయూ కళాశాలలో 1118మంది విద్యార్థులు ఇతర ప్రాంతాల వారు చదువుకుంటే మంథనికి చెందిన వాళ్లే కేవలం 72మంది మాత్రమే ఉన్నారన్నారు. అలాగే పాలిటెక్నిక్ కళాశాలలో వంద మందిలో కేవలం 16మంది మాత్రమే మంథని వాళ్లు చదువుకోవడం విడ్డూరమన్నారు. మంత్రి తీసుకువచ్చిన కళాశాలలు ఎవరికి ఉపయోగపడుతున్నాయో ఆలోచన చేయాలన్నారు. మంత్రిగా అయిన తర్వాత ఒక్కసారి కూడా కళాశాలను సందర్శించి సమస్యలు, సౌకర్యాలు కల్పించాలనే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమన్నారు. పాలిటెక్నిక్, ఐటీఐ కళాశాలలు తీసుకువచ్చినా పర్మినెంట్ బిల్డింగ్ , హస్టల్ వసతి లేదని, అంతేకాకుండా ఈ కళాశాలకు అనుబంధంగా ఉద్యోగ అవకాశాలు కల్పించే విధంగా ఫ్యాక్టరీలు, ఇండస్ట్రీలో తీసుకురావాలని ఎందుకు ఆలోచన చేయడం లేదన్నారు. ఎవరైనా ఎదురుతిరిగితే గంజాయి పెట్టించి ఇరింకించడమో, ఏదైనా కేసులు పెట్టడం తప్ప ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలలను బలోపేతం చేసే ఆలోచన లేదన్నారు. కుట్రలు, కుతంత్రాలకు నిలువెత్తు నిదర్శనం దుద్దిళ్ల కుటుంబమని, గంజాయి కుట్రలో రెడ్ హ్యాండెడ్‌గా దొరికిన చరిత్ర మంత్రిదేనన్నారు. చదువులను ప్రోత్సహిస్తామని గొప్పలు చెప్పే మంత్రి చదువుకునే బిడ్డలకు ఎక్కడ ప్రోత్సహం అందిన్నస్తున్నాడో చెప్పాలన్నారు. ఎదురుతిరిగి ప్రశ్నిస్తే కేసులు పెట్టించడం తప్ప చేసిందేమి లేదని, కేసుల్లో ఇరికించే ప్రయత్నాలు చేసినా తాను భయపడనని, తన కంఠంలో శ్వాస ఉన్నంత వరకు ప్రజల కోసం పోరాటం చేస్తానని, దుద్దిళ్ల కుటుంబం నీతి నిజాయితిని ప్రజలు ముందు ఉంచుతానని అన్నారు. సమాజాన్ని వాడుకుని మోసం చేయడం కాదని, చిత్తశుద్ధి ఉంటే డిగ్రి కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో మంజూరీ చేసిన బిల్డింగ్‌ను పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. అలాగే పేద విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పిస్తే డిగ్రీ కళాశాలకు విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని, అలాంటి ఆలోచన చేయాలని ఆయన హితవుపలికారు.

## ప్రకృతి వైపరీత్యాల నుంచి ప్రజలకు రక్షణ

**కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 14, (నినాదం):** వాతావరణ శాఖ సూచనల మేరకు రాబోవు 2 రోజులలో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని మంచిర్యాల పట్టణం తిలక్ నగర్ ప్రాంతంలో గల చెరువును డి.సి.పి. ఎ.భాస్కర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో వరద పరిస్థితులను ఎదుర్కొనేందుకు, ప్రజల రక్షణ కొరకు అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని తెలిపారు. జిల్లాలోని కాజ్ వే లు, వాగులు, నదుల వద్దకు ప్రజలు ఎవరు వెళ్లకుండా పోలీస్, రెవెన్యూ, పంచాయతీ శాఖల అధికారుల సమన్వయంతో బందోబస్తు ఏర్పాటు నిర్వహిస్తున్నామని, లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను వరద పరిస్థితుల దృష్ట్యా సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో వరదలకు సంబంధించి ఎలాంటి సమస్య వచ్చిన ఎదుర్కునేందుకు 90 మంది సభ్యులతో 3 ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలు, జిల్లా అధికారులతో సిద్ధంగా ఉన్నామని, ప్రజల రక్షణకు కావలసిన పరికరాలు అందుబాటులో పెంచడం జరిగిందని, పోలీసు అధికారులకు శిక్షణ అందించడం జరిగిందని, గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచామని తెలిపారు. ప్రభుత్వ సూచన మేరకు మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళవద్దని, జిల్లాలోని పాఠశాలలకు గురువారం సెలవు ప్రకటించడం జరిగిందని తెలిపారు.

## స్వాతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం):** ఈనెల 15వ తేదీన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరగనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరుగుతున్న వేడుకల ఏర్పాట్లను ఎస్పి కాంతిలాల్ పాటిల్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు సమన్వయంతో కృషిచేసి విజయవంతం చేయాలని తెలిపారు. వేదిక, సౌండ్ సిస్టం, ప్రెస్, ప్రముఖుల గ్యాలరీ, అధికారులు, ప్రజలు కూర్చునేందుకు కుర్చీలు, షామియానా, కార్యక్రమానికి వచ్చే వారికి స్నాక్స్, త్రాగునీరు, ప్రభుత్వ ప్రతినిధికి స్వాగతం, పోలీస్ గౌరవ వందనం, స్టాళ్ల ఏర్పాటు వంటి ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు, నిరంతర విద్యుత్ సరఫరా ఇతర ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి ఏర్పాట్లతో వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి కిరణ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక కృష్ణాష్టమి పండుగ

**-ఆల్‌ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**



**సుల్తానాబాద్, ఆగస్టు 14 (నినాదం):** తెలంగాణ సంస్కృతికి సాంప్రదాయాలకు ప్రతీక కృష్ణాష్టమి పండగ అని,అందులో భాగంగానే ముం దస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించామని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నా రు. సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని ఆల్ఫో ర్స్ పాఠశాలలో గురువారం ముందస్తుగా కృష్ణాష్ట మి వేడుకలను ఘనంగానిర్వహించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ,కృష్ణుడు గోపికల వేష ధారణలతో విద్యార్థులు ఆకర్షించారని,ప్రత్యేక పూ జలు అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నిర్వహించారు. పం డుగ విశిష్టతను తెలుపుతూ విద్యార్థులచే వేడు కల ను నిర్వహించి. విద్యార్థులకు పురాతన సంస్కృతి సంప్రదాయాలను వివరిస్తున్నామని తెలి పారు. మన పండుగలకు ప్రాధాన్యతను తీసుకు రావడంలో అల్ఫోర్స్ విద్యాసంస్థలు ఎల్లప్పుడూ ముందుంటాయన్నారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సి పాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థిని వి ద్యార్థులు పాల్గొన్నారు.

## లారీ బైక్ ఢీ...

**-ఒకరు మృతి.. మరొకరికి గాయాలు**




**మంథని ఆగస్టు 14 (నినాదం):** లారీ బైక్ ఢీకొన్న ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన పెద్ద పల్లి జిల్లా మంథని మున్సిపల్ పరిధిలోని గురువారం చోటుచేసుకుంది. పోలిసులు కథనం ప్రకారం పెద్దపల్లి మండలం కనగర్తి గ్రామానికి చెందిన చేట్లం వెంకటేష్ (30) మంథని మండలం గద్ద లపల్లి గ్రామానికి చెందిన తిప్పని అభిలాష్ లు ఓ వివాహనికి హాజరయ్యారు. మంథని నుండి పెద్దపల్లి వైపు వెళుతున్న ధాన్యం లారీ గంగాపూరి నుండి మంథని వైపు వెళుతున్న వీరి బైక్ ను గంగాపూరి క్రాస్ రోడ్డు వద్ద ఢీకొనగా వెంకటేష్ అక్కక్కడిక్కడే మృతి చెందగా అబిలాష్ కు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటన స్థలానికి మంథని ఎస్సై డేగ రమేష్ చేరుకొని క్షతగాత్రులను అంబులెన్స్ లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

## క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్న గృహిణి

**ధర్మారం అగెస్టు 14 (నినాదం ):** మండలంలోని కటికనపల్లి గ్రామానికి చెందిన మహిళ క్షణికావేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో చోటుచేసుకుంది. ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం, సంపంగి సంధ్య ,రమేష్ దంపతుల కూతురు వర్షిత అల్లరి చేస్తుందని రమేష్ భార్యనుకొట్టడంతో ఆమె తల్లి మామిడి సత్తెమ్మ అల్లుడిని అడ్డగించగా సంధ్య కి ఆవేశంలో వారి పత్తి చేనులో ఉన్న మందును, గత మంగళవారం రోజున తాగి ఆత్మహత్య పాల్పడగా వెంటనే కుటుంబీకు లు గమనించి ఆమెను కరీంనగర్ సురభి దావకానలో చికిత్స అందించగా, మరునాడు (బుధవారం) రోజు ఆమె మరణించిందని ఆమె తల్లి మామిడి సత్యమ్మ దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపాడు.,

## మృతుని కుటుంబానికి చేయూతనందించిన పడాల అజయ్ గౌడ్




**సుల్తానాబాద్, ఆగస్టు 14 (నినాదం):** సుల్తానాబాద్ మండలం రేగడి మద్దికుంట గ్రామా నికి చెందిన బొల్లం గోపి ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబానికి పడాల అజయ్ గౌడ్ చేయూ త నందించారు. గురువారం మృతుని కుటుంబాన్ని సందర్శించి మృతికి గల వివరాలను అడిగి తె లుసుకున్నారు అనంతరం వారి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆపద సమ యంలో తోడుగా నిలిచి రూ. 3వేల నగదు సహా యాన్ని తమ టీం సభ్యుల ద్వారా అందజేశారు.

## ఐపీఎస్‌లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



**సుల్తానాబాద్, ఆగస్టు 14 (నినాదం):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని ఇండియన్ ప బ్లిక్ పాఠశాలలో గురువారం ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా చిన్నారులు వేసిన గోపికలు, శ్రీకృష్ణుడి వేషధా రణలతో పలువురిని ఆకట్టుకున్నాయి. ఉట్టికొట్టే కార్యక్రమంలో చిన్నారులు, విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్ర దర్శనలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీ వ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు, విద్యార్థులు పా ల్గొన్నారు.

## సింగరేణి సంస్థ పరిరక్షణ ఐఎన్టీయూసీతోనే సాధ్యం



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం):** సింగరేణి సంస్థ పరిరక్షణ ఐఎన్టి యుసి తోనే సాధ్యం అని కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు పేర్కొన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయం వద్ద మహాధర్నా నిర్వహించి జిఎం కు మెమోరా ండం అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి కార్మికుల హక్కులు, ఉద్యోగ భద్రత మరియు సంక్షేమం కోసం పోరాడుతున్నామని యాజమాన్యం మొండివైఖరి, నిర్లక్ష్య ధోరణిని విడనాడాలని డిమాండ్ చేశారు. జులై 31 న మెడికల్ బోర్డు నిర్ణయాలను రద్దుచేసి పునఃనిర్వహించాలనీ పేర్కొన్నారు. హౌసింగ్ పథకం ద్వారా ప్రతి కార్మికుడి సొంతింటి కల నెరవేర్చాలన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న యూరియా బస్తాలు పట్టివేత

**అక్రమంగా మహారాష్ట్రకు ఎవరైనా ఎరువులు తరలిస్తే కఠిన చర్యలు తప్పవు కోటపల్లి పోలీసులు**



**చెన్నూరు, ఆగస్టు 14(నినాదం):** సరైన ఆధారాలు లేకుండా అక్ర మంగా తరలిస్తున్న యూరియా బస్తాలను కోటపల్లి పోలీసులు పట్టుకున్నారు. సీఐ బన్సీలాల్, ఎస్సై రాజేందర్ తెలిపిన వివరాల ప్రకా రం..కోటపల్లి మండలంలోని రాపన పల్లి అంతరాష్ట్ర సరిహద్దు చెక్పోస్టులో గురువారం తెల్లవారుజామున 4 గంటల సమయంలో కోటపల్లి ఎస్ ఐ గారికి వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బంది తో కలసి రాపనపల్లి చెక్ పోస్ట్ వద్దకు వెళ్లి వాహనాలు తనిఖీ చేయుచుండగా బొలెరో వాహన లో గోగు రాజమల్లు, రాయపేట, చెన్నూర్ మండ లం అను వ్యక్తి 20-20 యూరియా బస్తాలు 30 మరియు డి. ఏ. పి బస్తాలు 32 మొత్తం 62 బస్తాలను ఎలాంటి సరైన ఆధారాలు లేకుండా తరలిస్తున్నట్లు గుర్తించామాని తెలి పారు. వెంటనే కోటపల్లి ఏ వో రత్న సాయికృష్ణ రెడ్డి గారికి సమాచారం ఇవ్వగ అతను అక్కడికి వచ్చి తనిఖీ చేయగా ఈ యొక్క 62 బస్తాల యూరియా చెన్నూర్ లోని బాల్నే బాపురెడ్డి వెంకంపేట బాపురెడ్డి యొక్క లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ దుకాణం నుండి అనాధారిత బిల్ పేరిట మహారాష్ట్ర వైపుకు వెళు తున్నట్లు గుర్తించినచారని పేర్కొన్నారు. తదుపరి చర్యలు నిమిత్తం జె డి అగ్రికల్చర్, డీసీపీ మంచిర్యాల ఏసీపీ జైపూర్ గారి సూచనల మేరకు ఏ వో అగ్రికల్చర్ గారికి అప్పగించగా ఏ వో అట్టి 62 యూరియా బస్తాలను అక్రమంగా తరలిస్తున్న బొలెరో వాహనం డ్రైవర్ మరియు ఫర్టిలైజర్ షాప్ యజమాని బాపు రెడ్డి పై ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్1983 ప్రకారం కేసు నమోదు చేయనైనదని తెలిపారు. బొలెరో వాహనం ను 62 బస్తాలను సీజ్ చేశామని పేర్కొన్నారు ఎవరైనా అక్రమంగా యూరియా బస్తాలను వేరే ప్రాంతాలకు తరలించి అక్రమార్జనకు పాల్పడిన ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా స్థానిక రైతులకు యూరియా బస్తాలు అందకుండా వేరే ప్రాంతాలకు తరలించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకొనబడటమే గాక, ఎవరైనా ఫర్టిలైజర్ షాప్ యజమానులు ఇలాంటి అక్రమాలకు పాల్పడితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే గాక వారి షాప్ లైసెన్స్ కూడా ఫర్టిలైజర్ కంట్రోల్ ఆర్డర్ 1983 ప్రకారం రద్దు చేయబడునని తెలిపారు. యూరియా అక్రమ రవాణాకు సంబంధించి ఎవరి దృష్టికి వచ్చిన యెడల పోలీస్ వారికి సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము. అదేవిధంగా ఈ తనిఖీ కొనసాగుతూనే ఉంటుందన్నారు.

## మరో ఆరు నెలల పాటు సహకార సంఘాల పదవీ కాలం పెంపు

**మంథనిలో సిఎం ,శ్రీధర్ బాబు, తుమ్మల చిత్ర పటాలకు పాలాభిషేకం**

**రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని ఆగస్టు 14( నినాదం):** ప్రజా ప్రభుత్వంలో సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగించి మాపై ఎంతో బాధ్యతను పెట్టిందని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. సహకార సంఘాల పదవి కాలం మరో ఆరు నెలలు పొడగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉత్తర్వులు జారి చేసిన సందర్భంగా గురువారం సాయంత్రం మంథని సహకార సంఘం పాలవర్గ సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుల చిత్ర పటాలకు సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ పాలకవర్గ సభ్యులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మాట్లడుతూ ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని సంఘ వ్యాపారాన్ని ద్విగ్విజయంగా సాగిస్తూ సభ్యులు, రైతుల అవసరాలను తీర్చడం జరిగిందని అన్నారు. గ్రామగ్రా మంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులను దళారుల భారి నుంచి కాపాడటం తో పాటు ధాన్యం లో ఎలాంటి కోతలు లేకుండా ప్రభుత్వ మద్దతు ధరను అందిచడం తో పాటు సన్న వడ్ల కు క్వింటాల్ కు రూ.500 బోనస్ అందిచామని తెలిపారు. అంతే కాకుండా రైతుల కు రూ.2లక్షల రుణ మాఫీ చేశామన్నారు. రైతుల కు ఎరువులు, విత్తనాలను ఎమ్మార్పీ ధరలకే విక్రయిస్తున్నామని తెలిపారు. అంతేగాకుండా సంఘ సభ్యుల వ్యవసాయ పెట్టుబడుల అవసరాలను తీర్చేందుకు సకాలంలో సభ్యులకు స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందజేసి వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నామని తెలిపారు. సంఘ పరిధిలోని నాగారం గ్రామ శివారు, నేషనల్ గ్రీన్ ఫీల్డ్ హైవేకు ప్రక్కనే 3ఎకరాల 20గుంటల భూమిని కొనుగోలు చేసి రైస్ మిల్లు నిర్మాణానికి తగు కసరత్తు చేస్తున్నామని తెలిపారు. అలాగే గుంజపడుగు గ్రామా శివారులోని 4 ఎకరాల ప్రభుత్వ స్థలంలో పిఎం కుసుమ్ ద్వారా రూ.3.50 కోట్లతో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు టెండర్లు పూర్తి చేసుకొని ముందుకు సాగుతున్నామని అన్నారు. ఈ సోలార్ ప్లాంట్ ద్వారా సంవత్స రానికి రూ.50 లక్షల ఆదాయం సంఘానికి సమకూరుతుందని అన్నారు. మరో ఆరు నెలల పదవీ కాలాన్ని పెంచి మాపై ఎంతో బాధ్య తను పెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వ్యవసాయ, సహకార శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, టిజిక్యాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావులకు ఈ సందర్భంగా మా సంఘ పాలకవర్గం, రైతుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలి పారు. అలాగే ఇన్ని రోజులు సంఘం అభివృద్ధికి సహకరించిన సభ్యులు, రైతులు, అధికారులకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు పెద్దిరాజు ప్రభాకర్, సిరిమూర్తి ఓదెలు, గడ్డం పోచం, లెక్కల కిషన్ రెడ్డి, కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మీ-మొండయ్య, ఉడుత మాధవి- పర్వతాలు యాదవ్, దేవల్ల విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు రూ.18 వేలు వేతనం ఇవ్వాలి



**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం):** కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల మేనిఫెస్టో లో అంగన్వాడి టీచర్లకు ఇచ్చిన హామీ ప్రకారం రూ.18 వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకలదాసు డిమాండ్ చేశారు. గురువారం అంగన్వాడీ టీచర్లు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించే అదనపు కలెక్టర్ చంద్రయ్య గారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫేస్ క్యాప్చర్ విధానంతో అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని పేర్కొన్నారు. మౌలిక సదుపాయాలు సదుపాయాలు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అంగన్వాడి సెంటర్ లలో రిజిస్టర్లు కూడా ప్రభుత్వం అందించడం లేదని విమర్శించారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి సమాన పనికి సమాన వేతనాలు అదేవిధంగా ఫేస్ క్యాప్చర్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కలిందర్ అలీ ఖాన్, తోకల సరస్వతి, రమా,సురేఖ,అరుణ,తిరుమల, పద్మ,శారద, శంకరమ్మ లు పాల్గొన్నారు.

## సింగరేణి అధికారులకు పీఆర్పీ చెల్లించాలి




**మంచిర్యాల ప్రతినిధి, ఆగస్టు 14(నినాదం):** సింగరేణి సంస్థలో పనిచేస్తున్న అధికారులకు పిఆర్పి వెంటనే చెల్లించాలని శ్రీరాంపూర్ ఏరియా సిఎంఓఏఐ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియా అన్ని గనుల అలాగే డిపార్ట్మెంట్ల అధికారులు అందరూ కలిసి జిఎం ఆఫీస్ కి వెళ్లి నల్ల బ్యాడ్జీలు ధరించి తమ అసంతృప్తిని నిరసనగా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేతన భాగమైన అధికారుల పీఆర్పీ ఇవ్వడం లో తీవ్రమైన జాప్యం జరిగినందున, అనేక పర్యాయాలు తమ డిమాండ్ ను సింగరేణి యాజమాన్య దృష్టి కి తీసుకువచ్చినా ఇంకా పీఆర్పీ చెల్లింపు తేదీని ప్రకటించలేదని పేర్కొన్నారు. కోల్ ఇండియా సంస్థ లో రెండు సంవత్సరాలు (2022-23, 2023-24) చెల్లించినా, ఇంకా సింగరేణి సంస్థ లో పీఆర్పీ చెల్లించనందుకు, తమ ఆందోళనను నిరసన రూపం లో వ్యక్త పరిచినామని పేర్కొన్నారు. అధికారుల కృషి ఫలితంగానే కంపెనీ లాభాల బాటలో పయనిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమములో శ్రీరాంపూర్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ మహేష్, ఎపెక్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎవి రెడ్డి గారు అన్ని గనుల మరియు విభాగాల అధిపతులు మరియు అధికారులు పాల్గొనడం జరిగింది.

# ప్రగతి పథంలో ఇందిరమ్మ ఇళ్లు

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలంలోని నాగేపల్లి గ్రామ పంచాయతీ పైలట్ గ్రామపంచాయతీగా అధికారులు ఎంపిక చేశారు. గ్రామపంచా యతీలో 191 ఇందిరమ్మ ఇండ్లు మంజూర య్యాయి. 112 పునాదుల్లో ఉన్నాయి. 69 బేస్మెంట్ లెవెల్, 07 దర్వాజల వరకు, 03 స్లాబ్ ల వరకు పూర్తి అయ్యాయనీ హౌసింగ్ ఏఈ సజీఉద్దీన్ తెలిపారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పనుల్లో మరింత వేగం పెంచుతామని ఆయన పేర్కొన్నారు.

–కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి,
ఆగస్టు 14(నినాదం)

















Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 83330 68787